వారాంతపు సాహిత్య ప్రత్యేకం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 56 పేజీలు: 10+4 వెల: 6.50

నౌక ఢీకొని కుప్పకూలిన బ్రిడ్జి, నదిలో పడిన కార్లు 3లో

ఇడి కస్టడీ నుంచి కేజ్రీవాల్ రెండోసారి ఆదేశాలు 5లో

# 'ట్యాపింగ్' కేసులో ఆస్తులు జప్తు!



సంచలన 'గోల్‌మాల్' కొత్తమలుపు

ఫోన్ ట్యాపింగ్ అధికారులపై వల

రంగంలోకి దిగనున్న ఎసిబి

నిందితులపై టెలికాం చట్టం అమలు?

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ గోల్‌మాల్ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగుచూడసాగాయి. ఈ కేసులో అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ యూనిట్ అధికారులుగా వున్న ఎస్ఐబి అధికారులు భారీగా అక్రమాస్తులు కూడబెట్టారని, ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పో లీసులు గుర్తించినట్లు సమాచారం. దీనిపై ఎసిబి రంగంలో దిగనుందని తెలిసింది. అక్రమంగా ఆస్తులు కూడబెట్టిన వారి ఆస్తులను జప్తు చేసేందుకు ఎసిబి రంగం సిద్ధం చేస్తుందని సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వున్న పోలీసు అధికారులపై ఐపిసి సెక్షన్లతో పాటు టెలికాం చట్టం కింద కేసులు నమోదు చే యాలని పోలీసు శాఖ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ చట్టం అమలయితే నిందితులకు బెయిల్ లభించడం కూడా కష్టమవుతుందని, కఠిన శిక్షలు పడే అవకాశం వుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. పోలీసు శాఖలో పెనుదుమారం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులుగా వున్న పోలీసు అధికారులు వందల కోట్ల రూపాయల అక్రమాస్తులను సంపాదించినట్లు పశ్చిమమండల పోలీసులకు ఆధారాలు లభించినట్లు >>2

## పోలీసుల అదుపులో రవిపాల్

### ట్యాపింగ్‌కు వాడిన డివైజ్‌లు స్వాధీనం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మంగళవారం మరింత కీలకమలుపు తిరిగింది. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో కీలక నిందితుడుగా, సూత్రధారిగా భావిస్తున్న సాఫ్ట్‌వేర్ నిపుణుడు రవిపాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇతని వద్ద నుంచి ఫోన్ ట్యాపింగ్‌కు వాడిన డివైజ్‌లను, ఇతర ఉపకరణాలను పెద్ద సంఖ్యలో జప్తు చేసినట్లు తెలిసింది. ఇతన్ని పశ్చిమ మండల పోలీసులు >>2

## తుక్కుగూడ నుంచే జాతీయ గ్యారంటీల ప్రకటన

### రానున్న మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ

### రాష్ట్రంలో 14 ఎంపి సీట్ల సాధనకు నాంది

### చేవెళ్ల నేతల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్



మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్యనేతల సమావేశంలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి26:** రంగారెడ్డిజిల్లా తుక్కుగూడనుంచే దేశ రాజకీయాలకు, పార్లమెంట్ ఎన్నికల జైత్రయాత్రకు శంఖారావం పూరించబోతున్నామని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం జూబ్లిహిల్స్ కార్యాలయంలో >>7

## ఆర్టీసీ ఉద్యోగులకు 43.2% డిఎ

### మొత్తం బకాయిలు త్వరలో చెల్లింపు



**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ఊరటనిచ్చే కబురు చెప్పింది. వేతన సవరణలో భాగంగా 43,2శాతం కరువు భత్యం (డీఏ) ఖరారు చేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. వేతన సవరణ అనంతరం ఉండే మూల వేతనంపై అంత మేర కరువు భత్యాన్ని లెక్కించి జీతంలో భాగంగా చెల్లించనున్నారు. తాజా వేతన సవరణతో ప్రభుత్వం సవరించిన ఇంటి అద్దె భత్యం ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తించనున్న విషయం తెలిసిందే. హెచ్ఆర్ఏ భారీగా తగ్గిపోవడంతో ఉద్యోగుల వేతనంపై పెద్ద ప్రభావమే చూపనుంది. హెచ్ఆర్ఏలో కోతల వల్ల కొత్త జీతం ఆశించిన స్థాయిలో పెరగలేదని ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు >>2

## 'ఉగ్ర' సూర్యుడు..

### $45^{0}$ చేరనున్న ఉష్ణోగ్రతలు

### తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్ జారీ



**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి భారత వాతారణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. వచ్చే నాలుగైదు రోజులు రాష్ట్రంలో పలు చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకూ నమోదవుతాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 27వ తేదీ నుండి 29 తేదీ వరకూ ఎండ తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 27 వ తేదీన రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్లా, కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. అలాగే హైదరాబాద్ లో 40 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని తెలిపింది. కాగా రాష్ట్రంలో ఈ నెల 28వ తేదీన వడగాలులు వీస్తాయని, వాటివల్ల తూర్పు, దక్షిణ తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, >>2



లిక్కర్ స్కాం కేసు:

మంగళవారం న్యూఢిల్లీలో కవితను కోర్టునుంచి జైలుకు తరలిస్తున్న దృశ్యం

## తీహార్ జైలుకు కవిత

### రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు

### మధ్యంతర బెయిల్‌పై ఏప్రిల్ ఒకటిన విచారణ

### ఢిల్లీ లిక్కర్‌స్కాంలో ముగిసిన ఇడి కస్టడీ

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు రెండు వారాల రిమాండు విధించింది. ఈ నెల 15వ తేదీన కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి మొదటి దఫాగా వారంరోజులు, రెండవ దఫాగా మూడు రోజుల పాటు ఈడీ కస్టడీలో కవిత వుండడం తెలిసిందే. ఈడీ కస్టడీ మంగళవారం ముగియడంతో ఈడీ అధికారులు నేరుగా రౌస్ అవె న్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా లిక్కర్ స్కాంలో కవిత పాత్ర గురించి ఈడీ అధికారులు కోర్టుకు నివేదిక రూపంలో వివరించారు. ఈ కేసులో కవిత కుట్రదారు అని, లబ్ధిదారు కూడా అని, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో కలిసి ఈ స్కాంను నడిపారని ఈడీ అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కేసులో >>2

## నేటి నుంచి టెట్ దరఖాస్తులు

### ఏప్రిల్ 10 దాకా ఆన్‌లైన్‌లో అవకాశం

### మే 20 నుంచి పరీక్షలు 7లో

# ఆ 'కుట్ర' బాధ్యుడు కెసిఆరే

### కోట్ల రూపాయలు వసూలు చేశారు

### చెంగిచర్ల ఘటనపై కేసు నమోదు చేయాలి

### జాతీయ హ్యూమన్‌రైట్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేశాం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బాధ్యత వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం సృష్టిస్తుందన్నారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ హయాంలో అన్ని రకాల దోపిడిలు జరిగాయన్నారు. అబద్దాలతోనే కెసిఆర్ రాజకీయాలు నడిపించారని, ప్రజలను మభ్యపెట్టి పదేళ్లు పాలన సాగించారంటూ దుయబట్టారు. ఈ క్రమంలో గతంలో బిజెపి నాయకుల ఫోన్లు, ట్యాపింగ్ చేశారని, ఈ కేసును ఉన్నత స్థాయి దర్యాప్తు, న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయ పరమైన వ్యక్తులపై అధికారులపై, వ్యాపారస్తులపై, వ్యక్తుల వ్యక్తిగత జీవితాల కార్యకలాపాలపై పోలీసు అధికారులు ఒక మాఫియాగా ఏర్పడి ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో బిఆర్ఎస్ పాలనతో ఒక వెలుగువెలిగిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు, నాయకులు, ఆఫీసు సిబ్బంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆధారాలు బయటపడుతున్నాయన్నారు. దీనిపై ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా కఠినంగా >>2

## ట్యాపింగ్‌లో ఎ-1 కెసిఆర్ -రఘునందన్‌రావు 2లో

# ఎర్రబెల్లిపై కబ్జా కేసు!

### గతేడాది మంత్రిగా ఉండగా బెదిరించి తమ ఇంటిని రాయించుకున్నారని ఎన్ఆర్ఐ శరణ్ చౌదరి ఆరోపణ

### ఫిర్యాదుపై పూర్తిగా విచారణ జరుపుతున్న పోలీసులు

### ఆ శరణ్ ఎవరో తెలియదన్న ఎర్రబెల్లి



మంగళవారం మీడియాతో మాజీ మంత్రి ఎర్రబెల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి26:** బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రరావుపై వచ్చిన ఇంటి ఆక్రమణ ఫిర్యాదులపై పూర్తిగా విచారించి కేసు నమోదు చేయాలని పోలీసుశాఖ నిర్ణయించినట్లు సమాచారం. దయాకర్‌రావుపై ఎన్ఆర్‌పై శరణ్ చౌదరి తీవ్ర ఆరోపణలు చేయడం తెలిసిందే. ఏడాది క్రితం అప్పట్లో మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు తనను బెదిరింపులకు గురిచేసి తనఇంటిని ఆయనబంధువు పేరిట రాయించుకున్నారని, ఇందుకు అప్పటి పోలీసు ఉన్నతాధికారులు ఎర్రబెల్లికి సహకరించారని ఆరోపించడం విదితమే. రూ.50లక్షల విలువ చేసే ఓ ప్లాటు ఎర్రబెల్లి, తన బంధువు విజయ్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు తనను సీపీఎస్‌లో ఉంచి బలంతంగా రూ.50లక్షలు >>7



## రేవంత్ బిల్డర్లను బెదిరించి ఢిల్లీకి 2500 కోట్లు కప్పం కట్టిండు

### లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా రావు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి26:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన ఆరోపణలు చేశారు. బిల్డర్లను బెదిరించి పార్లమెంట్ ఎన్నికల కోసం రేవంత్ రెడ్డి రూ.2500 కోట్లు ఢిల్లీకి కప్పం కట్టాడని ఆరోపించారు. ఇవి బయటకు రాకుండా ఫోన్ ట్యాపింగ్, గొర్ల స్కామ్ అని టాపిక్ డైవర్ట్ చేస్తున్నారని కెటిఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డీ.. నీకు ఎవ్వడు భయపడడు..నువ్వు వెంట్రుక కూడా పీకలేవు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చెయ్యి... తప్పు చేసిన వాళ్లపై చర్య తీసుకోభయపడేది లేదన్నారు. మంగళవారంనాడు తెలంగాణ భవన్ లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ముఖ్యనేతలతో కెటిఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న బిజెపి పగపట్టి కవితను అరెస్ట్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి బిజెపి పాట పాడుతున్నాడని... పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిజెపిలోకి వెళ్లే మొట్టమొదటి వ్యక్తి రేవంత్‌రెడ్డేనని విమర్శించారు. కవితను అరెస్ట్ చేయకుంటే >>2

# ఇంకా సాగుతున్న అభ్యర్థుల కసరత్తు



### నేడు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ

### హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్

### మిగిలిన 8 స్థానాలపై తుది నిర్ణయం!

### 29న గాంధీ భవన్‌లో పిసిసి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణ నుంచి ఎన్నికల బరిలో నిలిపే లోక్ సభ అభ్యర్థుల ఎంపిక కాంగ్రెస్‌కు కత్తి మీద సాముగా మారింది. నలుగురితో కూడిన తొలి జాబితా విడుదల సజావుగా సాగిన ఐదుగురితో కూడిన రెండో జాబితా నుంచి అసంతృప్తితో అలకలు, అసమ్మతి స్వరాలు పెరిగి పెరిగి పెద్దవైనాయి. ఫలితంగా బలమైన అభ్యర్థుల పేర్లు ప్రకటించే ముందు అనేక జాగ్రత్తలు తీసుకుంటూ అందరి ఆమోదం పొందే దిశగా అధిష్టానం చర్యలు తీసుకొంది. ఆదిలాబాద్ (ఎస్టీ), వరంగల్ (ఎస్సీ) స్థానాలకు బలమైన అభ్యర్థులు ఇతర పార్టీలకు చెందిన వారిని గుర్తించి దిగుమతి చేసుకొన్నా అక్కడ పదేళ్లుగా జెండాలు మోసిన నాయకుల అసమ్మతితో పార్టీకి గడ్డు కాలం ఎదురైంది. రాష్ట్రంలో తొమ్మిది లోక్ సభ నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఈ క్రమంలో బుధవారం ఢిల్లీలో జరిగే కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో లోక్ సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మిగతా ఎనిమిది మంది పేర్లు ఖరారు కానున్నాయి. ఇదిలా ఉండగా, సిఎం రేవంత్‌రెడ్డి బుధవారంనాడు ఢిల్లీకి వెళ్లనున్నారు. బుధవారం పేర్లు విడుదల కావొచ్చు లేదా గురువారం అధికారిక ప్రకటన వెలువడ నుంది. ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్, బిజెపి మొత్తం 17 మంది అభ్యర్థులు ప్రకటించడంతో, కాంగ్రెస్ కూడా మిగిలిన ఎనిమిది నియోజక వర్గాలకు పేర్లు ఖరారు చేసేందుకు సన్నద్ధమైంది. ఖమ్మం, భువనగిరి, నిజామాబాద్, హైదరాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్ ఎస్సీ, ఆదిలాబాద్ ఎస్టీ స్థానాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించలేదు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన నలుగురు సహా తొమ్మిది నియోజక వర్గాల అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించింది. బుధవారం జరిగే సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరు కానున్నారు. ఆదిలాబాద్, వరంగల్‌లకు సరైన అభ్యర్థుల ఎంపిక సమస్యగా ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తొలుత ఆదివాసీ వైద్యురాలు సుమలతను రంగంలోకి దింపాలనే >>7



కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న బిజెపి కార్యకర్తలపై మంగళవారం న్యూఢిల్లీలో వాటర్ క్యానన్లు ప్రయోగిస్తున్న ఢిల్లీ పోలీసులు

# ఆ 'కుట్ర' బాధ్యుడు కెసిఆరే

>> వ్యవహరించారన్నారు. రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగేలా వ్యవహరించారన్నారు. దేశ భద్రత, ఉగ్రవాదుల నివారణలో మాత్రమే ఉన్నతాధికారుల అనుమతులు తీసుకుని ఫోన్ ట్యాపింగ్ చేసే అవకాశం ఉంటుందన్నారు. అవినీతి కుంభకోణాలకు పాల్పడటం, వ్యక్తులను బ్లాక్ మెయిల్ చేసి కోట్లాది రూపాయలు వసూలు చేయడం కోసం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడటం దుర్మార్గం అన్నారు.
బిఆర్ఎస్ పాలనలో 2019లో పార్లమెంటు ఎన్నికల్లో అధికారికంగా బిజెపికి చెందిన వైట్ మనీ బ్యాంకు నుంచి డ్రా చేసుకుని వస్తుండగా ఫోన్ ట్యాపింగ్ ద్వారా వివరాలు సేకరించుకుని మార్గమధ్యంలో బెదిరిస్తూ మాదిరిగా, ప్రజలకు సంబంధించిన డబ్బును పట్టుకుని మాఫియా మాదిరిగా వ్యవహరించారన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి, బ్లాక్‌మెయిలింగ్ చేసి కోట్లాది రూపాయలు వసూలు చేయడం దుర్మార్గం అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి బాధ్యత వహించాల్సింది ముఖ్యమంత్రే అని, దీనిపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ కవిత బిజెపి కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అక్రమ కేసులతో అరెస్టు చేశారంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడారన్నారు. ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలో కవిత జోక్యం చేసుకున్నారా? లేదా? అంటూ ప్రశ్నించారు. కొంత మంది వ్యక్తులతో వ్యాపార సంస్థను ఏర్పాటు చేసి అందులో తన బినామీ మనుషులను పెట్టారా? లేదా? తన కనుసైగల్లో వ్యాపార సంస్థను నడిపిస్తూ ఢిల్లీలో ఆప్ ప్రభుత్వంలో మంతనాలు జరిపారా? లేదా? కోట్లాది రూపాయలు చేతులు మారాయా? లేదా? ఈ విషయంపై కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు. ఇవన్నీ ఢిల్లీలో జరిగిన ఆప్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిలో భాగమే అన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాలకు, తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు తెలంగాణ సెంటిమెంట్‌కు కవిత అరెస్టుకు ఏ మాత్రం సంబంధం లేదన్నారు. లిక్కర్ స్కాంలో కవిత జోక్యం లేనట్లయితే ఇది అక్రమ కేసు అయితే, రాజకీయపరమైన కక్ష సాధింపు కేసు అయితే కెసిఆర్ బహిరంగ చర్చకు సిద్ధం కావాలన్నారు. హోలీ పండగ సందర్భంగా చెంగిచెర్ల స్టార్ హోమ్ వద్ద నివాసం ఉంటున్న గిరిజన మహిళలు వేడుకలు జరుపుకుంటుంటే స్థానిక మసీదు నుంచి కొంత మంది మతోన్మాదులు వచ్చి విచక్షణారహితంగా రాళ్లతో దాడి చేసి గాయపరిచారన్నారు. గర్భిణీలు, చిన్నపిల్లలపై దాడికి పాల్పడ్డారన్నారు. ఈ ఘటనలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారే తప్ప దోషులపై చర్యలు తీసుకోలేదన్నారు. హిందువులపై, పేద మహిళలపై, గిరిజన ఆడబిడ్డలపై దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బాధిత మహిళలను కనీసం ఆసుపత్రికి తీసుకెళ్లకుండా దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. 30 సంవత్సరాలుగా మజ్లీస్ పార్టీ గుండాలకు కొమ్ముకాస్తున్నారన్నారు. అక్రమంగా ప్రతిరోజు ఆవుదూడలు, గోవులను వధిస్తున్నారని, కబేలా నుంచి వస్తున్న రక్తంతో అక్కడ గ్రౌండ్ వాటర్ కలుషితమైందన్నారు. అయోధ్య రామమందిరంలో ప్రాణప్రతిష్ట జరిగిన రోజున కూడా హిందువులపై దాడులకు పాల్పడ్డారన్నారు. హత్య నేరం కింద కేసులు నమోదు చేయాలని, ఈ విషయంపై నేషనల్ ట్రైబల్ కమిషన్‌కు, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ప్రకటనలు కాకుండా దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు 43.2% డిఎ

>> మెరుగైన కరువు భత్యం అందనుండటంతో ఆ వెలితి కొంత మేర తీరినట్లేనని ఆర్టీసీ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ప్రస్తుతం ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 82.6 శాతంగా ఉంది. ఇప్పుడు 2017 ఏప్రిల్ నాటి వేతన సవరణను అమలులోకి తెస్తున్నందున అప్పటికి ఉన్న 31.1 శాతం డీఏ ఉద్యోగుల మూల వేతనంలో కలసి పోతుంది. అది పోయిన తరువాత 51.5 శాతం డీఏ ఉంటుంది. దాన్ని ఉన్నది ఉన్నట్టుగా మూలవేతనంపై లెక్కించరని తెలుస్తోంది. వేతన సవరణ పద్ధతిలో భాగంగా దాన్ని న్యూట్రలైజ్ చేసి కొత్త డీఏను ఖరారు చేస్తారు. ఆ లెక్క ప్రకారం తాజా డీఏ 43.2 శాతంగా తేలింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ నాలుగు విడతల డీఏ బకాయిలు పేరుకుపోయాయి. కానీ, ఆర్టీసీ ఉద్యోగులకు మాత్రం అన్ని విడతల డీఏలు చెల్లించడం విశేషం. 2024 జనవరి విడతకు సంబంధించి 3.9 శాతాన్ని తాజా వేతన వసరణలో భాగంగా చెల్లించనుండటం విశేషం. అయితే, కార్మిక సంఘాల ఒత్తిడి, ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ కృషి ఫలితంగా తక్కువ సమయంలోనే తక్కువ సమయంలోనే ప్రభుత్వం డీఏ బకాయిలను చెల్లించింది. కొన్ని విడదలు మిగలి ఉండగా, గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం వాటిని కూడా ప్రకటించింది. దీంతో మొత్తం బకాయిలు క్లియర్అయి ఇప్పుడు ఆర్టీసీ ఉద్యోగులకు తాజా విడత కరువు భత్యం కూడా అందనుంది.

## మహబూబ్‌నగర్‌లో కూడా ఫోన్ ట్యాపింగ్

### డిజిపికి ఫిర్యాదు చేసిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి26:** ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్‌రావు చెబుతున్న విషయాలు సెన్సే షన్ సృష్టిస్తున్నాయి. బిఆర్ఎస్ నాయకులు అగ్రనాయకత్వం తీరుతెన్నుల్ని ఒంటబట్టించుకొని వివిధ జిల్లా స్థాయిలో కూడా ఇదే వ్యవహారం నడిపారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఇంకా లోతైన విచారణ జరపాలని కోరుతూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం సాయంత్రం డిజిపి రవి గుప్తాను కలిశారు. మహబూబ్‌నగర్ పరిధికి సంబంధించి తమకు దొరికిన ఆధారాలతో డిజిపికి ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పరిధి, విస్తృతిని పెంచాలని డిజిపిని కోరారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:26/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 641663
2nd Prize Rs.7000/- 70821
3rd Prize Rs.3500/-
14054 21731 23457 29692 35075
41622 57932 68201 78117 84274
4th Prize Rs.200/-
0114 0225 1411 1818 4184 4311 5122
6463 7397 8616
5th Prize Rs.100/-
0060 1995 3270 4758 7074 8043 8086
8635 8820 9618
6th Prize Rs.50/-
0011 1373 3380 4509 6220 7711 9312
0121 1570 3422 4730 6239 7961 9500
0389 1749 3493 4851 6421 8093 9506
0585 1785 3578 5226 6444 8097 9545
0640 1880 3716 5304 6476 8235 9611
0703 1898 3769 5488 6484 8323 9662
0798 2105 3975 5549 6503 8363 9684
0830 2111 4066 5553 6693 8434 9698
0915 2172 4221 5597 6800 8499 9810
1105 2381 4265 5696 6968 8711 9966
1142 2598 4343 5739 6976 8713
1159 2723 4375 5740 7204 8817
1263 2879 4400 5748 7222 8827
1340 3118 4404 5962 7476 9027
1357 3363 4497 6131 7531 9034

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 396967
2nd Prize Rs.7000/- 61139
3rd Prize Rs.3500/-
08809 28723 39239 52635 59887
60971 62579 69437 81140 93791
4th Prize Rs.200/-
2536 3635 4391 6425 7843 7917 8055
8692 9371 9818
5th Prize Rs.100/-
0165 1019 1277 3268 3563 5923 6049
6624 8053 9173
6th Prize Rs.50/-
0225 1749 3028 4753 6065 7015 8805
0545 1825 3659 4757 6340 7052 9022
0643 2041 3667 4790 6468 7113 9055
0673 2354 3676 5277 6553 7270 9091
0735 2420 3865 5347 6611 7482 9121
0912 2500 3979 5386 6717 7538 9321
0983 2560 3999 5460 6730 7671 9658
0991 2634 4081 5462 6735 7818 9823
1024 2659 4135 5650 6780 8010 9863
1047 2740 4215 5690 6844 8013 9965
1063 2742 4301 5703 6907 8111
1073 2814 4324 5722 6919 8220
1095 2816 4558 5762 6956 8288
1377 2840 4595 5769 6985 8423
1594 2931 4655 5896 6987 8677

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:26/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 842450
2nd Prize Rs.7000/- 77877
3rd Prize Rs.3500/-
14646 22431 34485 40382 43984
55729 80033 84339 94339 99443
4th Prize Rs.200/-
1073 1667 1744 2101 5464 5634 7823
9538 9667 9793
5th Prize Rs.100/-
0413 2067 2810 4298 4494 4901 6732
8023 9058 9124
6th Prize Rs.50/-
0118 1237 2165 3591 5295 6811 8602
0164 1269 2228 3678 5306 7096 8899
0176 1439 2257 3682 5498 7105 8974
0250 1573 2287 3700 5515 7124 9013
0372 1645 2424 3981 5676 7184 9259
0379 1687 2482 4122 5725 7409 9679
0545 1833 2484 4258 5801 7544 9705
0571 1881 2707 4353 5887 7586 9724
0602 1888 2710 4641 6137 7637 9779
0707 1922 2953 4742 6155 7801 9827
0855 1975 2997 4820 6303 8004
0879 2008 3179 4908 6351 8430
0916 2037 3317 4925 6428 8503
1099 2066 3435 5131 6503 8540
1213 2144 3484 5184 6517 8583

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 754571
2nd Prize Rs.7000/- 35134
3rd Prize Rs.3500/-
01819 13099 23818 47931 51158
54190 64441 65471 70721 90428
4th Prize Rs.200/-
0478 0517 0739 1703 2379 3417 4863
5827 7910 8137
5th Prize Rs.100/-
1122 1682 2273 2783 5212 5354 6063
6465 7127 9278
6th Prize Rs.50/-
0065 1170 3075 4526 5507 7246 9015
0070 1231 3169 4618 5541 7332 9102
0230 1311 3254 4694 5600 7600 9213
0265 1339 3400 4755 5628 7785 9308
0397 1365 3584 4781 5718 7968 9594
0529 1504 3602 4813 5773 8014 9728
0563 1711 3826 4832 6049 8120 9793
0568 2020 4128 4973 6476 8307 9819
0652 2035 4217 5012 6512 8386 9820
0657 2263 4228 5062 6589 8550 9883
0700 2459 4300 5066 6601 8558
0715 2490 4341 5103 6629 8567
0851 2589 4418 5119 6760 8608
0876 2593 4484 5366 6779 8836
0889 2617 4514 5426 6857 8964

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:26/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 513876
2nd Prize Rs.7000/- 38360
3rd Prize Rs.3500/-
10636 23867 25803 27702 29077
29859 43411 74972 84664 90029
4th Prize Rs.200/-
0469 2188 2364 3016 3449 3627 4146
5208 5380 7731
5th Prize Rs.100/-
0209 1943 4165 4721 5706 6618 8653
9189 9746 9786
6th Prize Rs.50/-
0020 1545 2922 4458 5906 7780 8848
0042 1718 2950 4549 5996 7863 8891
0351 1859 3054 4723 6039 7963 8956
0364 2145 3202 4911 6079 8076 9079
0531 2321 3221 4955 6085 8084 9090
0623 2339 3478 5106 6102 8168 9185
0708 2480 3704 5288 6332 8204 9246
0813 2656 3814 5669 6334 8271 9666
0965 2685 4255 5693 6634 8358 9832
1051 2732 4292 5754 6752 8396 9861
1116 2759 4301 5791 7153 8486
1212 2784 4321 5801 7155 8572
1233 2835 4379 5824 7203 8654
1265 2862 4431 5846 7304 8658
1416 2913 4446 5856 7675 8660

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 564402
2nd Prize Rs.7000/- 34323
3rd Prize Rs.3500/-
00433 14681 24759 26771 29153
49533 53570 75871 83635 97874
4th Prize Rs.200/-
0183 1926 3293 3523 5259 5332 6749
7052 7352 7722
5th Prize Rs.100/-
0891 1614 2279 2905 3550 6975 7751
8891 8930 9995
6th Prize Rs.50/-
0007 1764 2924 4692 6240 7612 9037
0056 1795 2947 4746 6325 7656 9202
0117 2002 3002 4922 6332 7821 9298
0148 2021 3274 5167 6365 7897 9369
0206 2111 3434 5186 6387 7971 9383
0283 2126 3742 5233 6489 7974 9477
0404 2198 3745 5267 6607 8223 9574
0431 2238 3941 5320 6764 8621 9792
0587 2307 4086 5373 7028 8803 9796
0595 2603 4143 5478 7107 8835 9937
0631 2694 4310 5837 7238 8879
1052 2719 4421 5966 7293 8898
1409 2731 4477 6013 7295 8933
1516 2847 4487 6095 7469 8935
1641 2876 4495 6172 7565 8984

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:26/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 877645
2nd Prize Rs.7000/- 35402
3rd Prize Rs.3500/-
07499 10987 14717 20995 28776
61391 64773 74215 81319 96754
4th Prize Rs.200/-
0440 1839 2357 2736 2792 4259 6324
7030 7333 8261
5th Prize Rs.100/-
1037 2083 2713 2823 3049 3175 4143
6300 7704 7780
6th Prize Rs.50/-
0126 0967 2572 4467 6175 7975 9378
0132 1065 2699 4581 6241 8039 9438
0167 1069 2764 4677 6322 8131 9490
0209 1106 2765 4912 6443 8219 9558
0322 1217 2774 4915 6481 8236 9572
0385 1470 2862 4981 6485 8377 9619
0399 1514 2966 5269 6698 8396 9646
0417 1536 3125 5373 6744 8439 9886
0608 1554 3568 5409 6848 8464 9913
0667 1602 3640 5653 6907 8599 9997
0683 1731 3650 5753 7121 8648
0753 2206 3790 5785 7453 8920
0767 2249 3911 6042 7471 8975
0782 2353 4041 6060 7523 9038
0948 2456 4265 6097 7867 9349

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 218724
2nd Prize Rs.7000/- 26069
3rd Prize Rs.3500/-
03784 07526 13614 22422 24646
31908 49013 63128 77452 93275
4th Prize Rs.200/-
0332 2327 2359 3434 3647 5761 5863
7420 7695 9018
5th Prize Rs.100/-
2932 3164 3219 3262 4299 4676 4730
5142 8731 9101
6th Prize Rs.50/-
0013 1336 2293 3773 5722 7670 9088
0059 1388 2507 3854 5885 7860 9102
0082 1592 2551 3858 5892 7884 9197
0157 1645 2638 3897 6223 7899 9394
0314 1680 2664 4016 6235 8081 9413
0354 1687 2750 4236 6311 8145 9442
0416 1795 2835 4277 6318 8278 9480
0439 1924 2860 4343 6424 8391 9737
0587 1962 2947 4436 6435 8462 9847
0660 1986 2949 5109 6828 8539 9971
0724 2067 3105 5389 7005 8777
0771 2098 3197 5467 7167 8809
0948 2142 3266 5565 7240 8839
1143 2170 3349 5576 7423 8921
1161 2247 3477 5694 7531 9011

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:26/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 939337
2nd Prize Rs.7000/- 27188
3rd Prize Rs.3500/-
02961 16427 19691 23388 35184
46260 46276 60820 65485 91055
4th Prize Rs.200/-
0822 4967 5155 6366 6741 7077 7228
7889 8166 9500
5th Prize Rs.100/-
1934 2503 3281 3450 7349 7739 8119
8452 8764 9940
6th Prize Rs.50/-
0006 1493 3771 4960 6561 7918 9408
0297 1930 3865 4979 6608 8088 9444
0316 1940 3905 4986 6623 8128 9558
0346 2104 3963 5103 6858 8200 9635
0375 2280 4097 5171 6980 8390 9649
0391 2337 4278 5343 7048 8533 9749
0404 2480 4324 5345 7087 8647 9772
0547 2545 4488 5366 7186 8750 9787
0733 2644 4498 5508 7211 8935 9816
0976 2972 4578 5619 7259 9151 9878
1096 3230 4692 5749 7372 9197
1211 3330 4705 6131 7443 9224
1235 3482 4763 6308 7473 9275
1317 3551 4863 6446 7558 9328
1333 3692 4891 6472 7884 9340

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 742433
2nd Prize Rs.7000/- 63876
3rd Prize Rs.3500/-
09377 16741 23617 25034 26302
26528 27410 36234 42945 67916
4th Prize Rs.200/-
2271 3433 5285 5330 5996 6107 6307
6882 6952 7902
5th Prize Rs.100/-
1665 2034 2699 4671 5726 6814 8014
8691 8724 9437
6th Prize Rs.50/-
0120 1737 3124 4123 5400 6257 8653
0242 1760 3169 4127 5444 6672 8743
0279 1821 3201 4210 5449 6775 8788
0329 1827 3206 4374 5497 7056 9004
0609 1865 3260 4589 5522 7430 9309
0829 1968 3292 4607 5577 7438 9504
0897 1976 3322 4822 5583 7458 9687
1041 2047 3331 4914 5595 7554 9822
1104 2197 3537 4927 5660 7689 9856
1209 2320 3643 5043 5747 7783 9862
1245 2668 3724 5049 5754 7922
1301 2670 3812 5133 5864 8217
1313 2767 3832 5153 5954 8417
1355 2833 3852 5223 6088 8487
1688 3072 4077 5350 6201 8613

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:26/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 454189
2nd Prize Rs.7000/- 87215
3rd Prize Rs.3500/-
19641 21671 32611 43524 54667
65522 76268 87730 98228 98637
4th Prize Rs.200/-
0700 1635 1818 1838 1976 2331 7678
8028 8376 9987
5th Prize Rs.100/-
0518 1736 3692 5518 5848 6342 8326
8847 9232 9245
6th Prize Rs.50/-
0045 1451 3424 4927 6700 7541 9290
0318 1597 3585 5052 6751 7558 9461
0341 1604 3798 5227 6796 7606 9578
0833 1707 3810 5388 6880 7972 9716
0836 2002 3836 5454 6932 8020 9746
0863 2151 3890 5455 6981 8061 9758
0864 2366 4188 5697 7052 8165 9786
0865 2459 4230 6042 7054 8204 9809
0883 2670 4476 6180 7060 8367 9938
0892 2697 4546 6192 7061 8552 9969
1096 2873 4579 6231 7089 8900
1228 2958 4692 6467 7262 8909
1248 3114 4761 6649 7368 8946
1267 3208 4768 6656 7450 9209
1272 3310 4893 6658 7465 9222

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 929198
2nd Prize Rs.7000/- 97203
3rd Prize Rs.3500/-
18249 18636 29783 31908 42878
53835 64612 75372 86365 97711
4th Prize Rs.200/-
0012 1268 3037 4906 5208 6967 7466
8169 8956 9980
5th Prize Rs.100/-
0901 1402 1993 2433 4499 5357 8194
9079 9356 9464
6th Prize Rs.50/-
0119 1624 3459 5211 6952 8118 9134
0122 1626 3528 5436 7110 8316 9170
0149 1867 3568 5489 7155 8380 9233
0203 1994 3737 5675 7185 8401 9417
0423 2048 3761 5780 7201 8406 9422
0460 2107 3804 5820 7235 8517 9437
0499 2300 3862 5895 7493 8536 9730
0594 2343 3911 6035 7608 8590 9769
0595 2472 4045 6266 7712 8618 9859
0598 2484 4458 6337 7761 8640 9955
0600 2687 4495 6356 7776 8671
0621 2705 4535 6545 7821 8786
0642 2795 4767 6680 7931 8890
0681 2855 5010 6894 7987 9094
1121 3129 5080 6912 8113 9120

# 'ట్యాపింగ్' కేసులో ఆస్తులు జప్తు!

>> తెలిసింది. బిఆర్ఎస్ హయాంలో జరిగిన ఈ ఫోన్ ట్యాపింగ్ అంశం ఇప్పుడు రాజకీయంగా కూ డా కలకలం రేపుతుండగా దీనిని తీవ్రంగా పరిగణించిన సర్కారు విచారణకు ఆదేశించడం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీ సులు అప్పట్లో ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ విభాగం యూనిట్ హెడ్‌గా వున్న డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్‌కుమార్‌ను అరెస్టు చేయగా అతన్ని విచారించి న తరువాత వెలుగుచూసిన సమాచారం ఆధారంగా అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను కూడా అరెస్టు చేయడం విదితమే. ఇందులో ప్రణీత్‌రావును ఇప్పటి కే వారం రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించగా మిగతా ఇద్దరిని కస్టడీకి తీసుకునేందుకు పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా ఈ కేసులో పోలీ సులకు కీలక సమాచారం లభించినట్లు తెలిసింది. అప్పట్లో ఎస్ఐబి చీఫ్‌గా వున్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేవలం ప్రతిపక్ష నేతల ఫోన్ లే కాకుండా సెలబ్రిటీలు, వ్యాపారుల ఫోన్‌లను కూడా జరిగినట్లు పోలీసులకు ఆధారాలు లభించినట్లు తెలిసింది. రాజకీయ నేతల ఫోన్ ట్యాపింగ్ వల్ల లభించిన సమా చారాన్ని సర్కారులో నాడు కీలక హోదాలో వున్న ఓ మంత్రి, మరో ఎంపికి చేరవేయగా సెలబ్రిటీలు, వ్యాపారవేత్తల ఫోన్‌ల ట్యాపింగ్ వివరాలను ఎస్ఐబి అధికారులు సొంత లాభానికి వాడుకున్నట్లు తేలింది. దీంతో పాటు హవాలా వ్యాపారం చేసే వారిని కూడా ఎస్ఐబి అధికారులు టార్గెట్ చేసి కోట్లాది రూపాయలు వసూలు చేసిన ట్లు పోలీసుల విచారణలో తేలిందని తెలిసింది. ఇలా గత అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచి అప్పటి ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ యూనిట్ అధికారులు ఇష్టానుసా రం వ్యవహరించి వందల కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించినట్లుగా పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఇలా సంపాదించిన డబ్బులతో ఖరీదైన ప్రాంతాలలో విల్లాలతో పాటు భారీగా భూములు, షేర్ మార్కెట్లో పెట్టుబడులు, నివాస స్థలాలను, బంగారు నగలను కొన్నట్లు పోలీసుల విచారణలో తేలిందని సమాచారం. ఈ క్ర మంలో అప్పటి ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ యూనిట్ అధికారుల్లో కొందరి వద్ద భారీగా అక్రమాస్తులను పోలీసులు గుర్తించారని సమాచారం. ఈ ఆస్తులు భారీగా వుండడం తో దీనిపై ఎసిబికి సమాచారం ఇచ్చారని తెలిసింది. అక్రమాస్తులకు సంబంధించిన కేసులను ఎసిబి విచారించే వీలుండడంతో వీరికి సంబంధించిన సమాచారాన్ని ఆ వి భాగం అధికారులకు పశ్చిమ మండల అధికారులు చేరవేసినట్లు తెలిసింది. కాగా దీనిపై ఎసిబి అధికారులు కూడా రంగంలో దిగేందుకు రెడీ అయినట్లు తెలిసింది. ఎస్ ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎసిబి పరిధిలోనికి రానప్పటికీ ఇందులో వందల కోట్ల రూపాయల అక్రమాస్తులు వుండడంతో వీటి గురించి వివరాలు రాబట్టేందుకు ఎ సిబి అధికారులు సమాయత్తమవుతున్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో నిందితులుగా వున్న వారిని పశ్చిమ మండల పోలీసులు విచారించే సమయంలోనే ఎసిబి అధికారులు కూ డా రంగంలో దిగి వారిని ప్రశ్నించే అవకాశాలున్నాయి.

**ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ నిందితులపై టెలికాం చట్టం అమలు...?**

ఇదిలావుండగా ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులపై టెలికాం చట్టం అమలు చేయాలని సర్కారు నిర్ణయించినట్లుగా సమాచారం. ఇప్పటి వరకు వీ రిపై ఐపిసి సెక్షన్ల మాత్రమే నమోదు చేయగా తాజాగా వెలుగుచూసిన ఆధారాల ప్రకారం టెలికాం చట్టం వర్తింప చేసేందుకు సర్కారు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ చట్టం అమలయితే నిందితులకు బెయిల్ కూడా లభించదు. ఒకవేళ నేరం రుజువయితే పదేళ్ల అంతకు ఎక్కువ సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాల్సి వుంటుంది..

**ముగ్గురు అధికారులను ఐదు రోజుల కస్టడీ కోరిన పోలీసులు**

రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన ఇద్దరు అదనపు ఎస్పీలు, మరో డిఎస్‌పిని ఐ దు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు మంగళవారం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్ కుమార్ ఈ గోల్‌మాల్ వ్యవహారంలో మొదట అరెస్టు కాగా అదనపు ఎస్పీలుగా వున్న భుజంగరావు, తిరుపతన్నలు త రువాత అరెస్టవడం తెలిసిందే. ఈ కేసులో మొదటగా ప్రణీత్‌రావు అరెస్టయ్యాక అతనిచ్చిన సమాచారం ఆధారంగా అదనపు ఎస్పీలుగా వున్న భుజంగరావు, తిరుపతన్నలు అరెస్టవడం విదితమే. వీరిలో ప్రణీత్‌రావును ఇప్పటికే వారం రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించగా అదనపు ఎస్పీలుగా వున్న భుజంగరావు, తిరుపతన్నలను తొలిసారిగా కస్టడీకి కోరుతున్నారు. ఈ కేసులో మరింత సమాచారం కోసం అదనపు ఎస్పీలుగా వున్న భుజంగరావు, తిరుపతన్నలతో పాటు ప్రణీత్‌రావులను కలిపి విచారించాలని భావిస్తున్న పోలీసులు ముగ్గురిని ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ముగ్గురు పోలీసు అధికారుల తరపున హాజరైన న్యాయవాదిని కోర్టు ఆదేశించి దీనిపై తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

# పోలీసుల అదుపులో రవిపాల్

>> రహస్య ప్రాంతంలో విచారిస్తు నట్లు తెలిసింది. ఈ కేసులో ఇప్పటికే ఎస్ఐబిలో అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ యూనిట్ డిఎస్‌పిగా పనిచేసిన డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌రావుతో పాటు అతనికి సహకరించిన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను అరెస్టు చేయడం తెలిసిందే. వీరు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్‌కు వా డిన సాఫ్ట్‌వేర్ డివైజ్‌లు, ఇతర ఉపకరణాలను ఎస్ఐబికి సమకూర్చిన వ్యక్తి వరంగల్‌కు చెందిన రవిపాల్ అని ఆలస్యంగా వెలుగు చూసింది. ఇజ్రాయిల్ దేశం నుంచి ర విపాల్ వీటిని కోట్ల రూపాయలు చెల్లించి కేంద్రం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండానే కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలడం విదితమే. దేశంలో ఎ క్కడ ఫోన్ ట్యాపింగ్ జరగాలన్నా కేంద్రం అనుమతి తప్పనిసరి. కేవలం మావోయిస్టులు, సంఘ విద్రోహకులు, ఉగ్రవాదులు, అనుమానిత వ్యక్తుల ఫోన్‌లను అదికూడా దీనికి సంబంధించి అనుమతులు ఇచ్చే కమిటీ అనుమతితోనే ట్యాపింగ్ చేయాల్సి వుంది. అయితే అప్పటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు దీనికి విరుద్ధంగా నాటి సర్కారు నుంచి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించుకుని వాటిని రవిపాల్‌కు ఇచ్చి ఇజ్రాయిల్ దేశం నుంచి ట్యాపింగ్ డివైజ్‌లను తెప్పించి, కేంద్రం అనుమతి లేకుం డానే వాటిని వాడినట్లు పోలీసులు తేల్చారు. అప్పట్లో ప్రభుత్వంలో చక్రం తిప్పిన ఓ మంత్రి, మరో ఎంపి ఆదేశాల మేరకు నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి, ఆయన అనుచరులు, బిజెపి నేతలు, ప్రభుత్వంతో విబేధించిన నాటి అధికార పార్టీ నాయకులు, ఇంకొందరు బ్యూరోక్రాట్ల ఫోన్‌లను వేల సంఖ్యలో ట్యాపింగ్ చేసి నట్లు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు తేల్చారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలో ఏకంగా ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని ఆయ నను టార్గెట్ చేశారని పోలీసుల విచారణలో తేలింది. రేవంత్ రెడ్డి కదలికలను ప్రతీ నిమిషం పసిగట్టి, ఆయన చర్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఫోన్ ట్యాపి ంగ్ యూనిట్ అధికారులు కుటిల యత్నాలు చేసినట్లు తేలిందని సమాచారం.



మంగళవారం గోరఖ్‌పూర్‌లో నిర్వహించిన హోలీ ఉత్సవాల్లో పాల్గొన్న యుపి సిఎం యోగీ ఆదిత్యనాథ్

## ట్యాపింగ్‌లో ఎ-1 కెసిఆర్: రఘునందన్‌రావు

**కంది, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటి నిందితుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని భారతీయ జనతా పార్టీ ఎంపి అభ్యర్థి రాఘునందర్‌రావు సంచలన వ్యాఖలు చేశారు. మంగళవారం మండల కేంద్రమైన కందిలో బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రఘునందన్‌రావు మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ మొదటి బాధితుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అధికారంలోకి వచ్చిన వెంటనే ఉన్నతాధికారుల ద్వార ఫోన్ ట్యాపింగ్ చేయించారని రఘునందన్‌రావు ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో అప్పడే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఫోన్ ట్యాపింగ్ చేయించి జైలుకు పంపించారని గుర్తు చేశారు. సొంత కూతురు పెళ్లికి రేవంత్‌రెడ్డి పెరోల్‌పై రావాల్సి న పరిస్థితి తీసుకురావడం బాధకరమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు సూత్రదారి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ని ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ 1గా చేర్చాలన్నారు. దుబ్బాకాలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు సైతం తన ఫోన్‌తో పాటు తన కుటుంబ సభ్యులందరి ఫోన్లు ట్యాపింగ్ చేశారని రఘునందర్‌రావు మండిపడ్డారు.

## బిల్డర్లను బెదరించి ఢిల్లీకి 2500 కోట్లు కప్పం కట్టిండు

>> బిఆర్ఎస్,బిజెపి ఒకటే అని కాంగ్రెస్ వాళ్లు అసెంబ్లీ ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేశారని, ఈ రోజు బిజెపి వాళ్లు అక్రమంగా ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేస్తున్నారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఏమంటుందో చూడాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు దిక్కు లేదని,వీటిని కవర్ చేసుకునేందుకు ఫోన్ ట్యాపింగ్‌లు అంటూ తెరమీదికి తెస్తున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోతుంటే రైతులను పట్టించుకోవడం లేదని కానీ, ఇతర పార్టీల నేతలను బెదిరించి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నాడని కెటిఆర్... సిఎం రేవంత్‌పై నిప్పులు చెరిగారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీకి 40 సీట్లు కూడా రావని, బిజెపిని కట్టడి చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని కెటిఆర్ అన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 27-03-2024,బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
విదియ ఉ 5:07 , చిత్త సా 4:15
వ,రా 10:24 -12:10,
దు:ఉ 11:57 - 12:46,
శుభ సమయం ఉ.9:15-10:05,
రాహుకాలం - మ . 12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆదాయం ప్రోత్సాహకరంగా ఉంటుంది. కుటుంబంలో కలహాలు సంభవిస్తాయి.

**వృషభ:** తాత్కాలిక వ్యాపారాలు ప్రారంభిస్తారు . ఫుడ్ వ్యాపారాలు కలిసి వస్తాయి.

**మిథునం:** కొత్త స్నేహాలు కొంచెం చేదు అనుభవాలకు కారణం. ఆరోగ్యం జాగ్రత్త.

**కర్కాటకం:** కారణాలు లేకుండా గొడవలు పడేవారు ఎక్కువ అవుతారు.

**సింహం:** కొత్త వ్యాపారాలపై దృష్టి సాధిస్తారు . కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**కన్య:** పాత వ్యాపారాలు కలుసు బాటు కావడం లేదని అవి పక్కన పెట్టాలని ఆలోచిస్తారు.

**తుల :** కొత్త స్నేహాలు, ఇంట్లో కలహాలకి కారణం . ఆరోగ్యం జాగ్రత్త.

**వృశ్చికం:** అనారోగ్య సమస్యలులో చిక్కుకుంటారు. విద్య ఉద్యోగ అవకాశాలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సాంకేతిక విద్య పై ఆసక్తి చూపుతారు.

**మకరం :** మిత్రులతో ఏర్పడిన కలహాలు తొలగుతాయి. పాత బాకీలు తీరుస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**మీనం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. అపోహల బారిన పడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తీహార్ జైలుకు కవిత

>> కవితకు 15 రోజుల పాటు రిమాండు విధించాలని, ఆమెకు ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ ఇవ్వరాదని వారు కోరారు. కవిత పలుకుబడి కలిగిన వ్యక్తి అని, ఆమె తండ్రి మాజీ ముఖ్యమంత్రి అని, ఈ తరుణంలో ఆమెకు బెయిల్ ఇస్తే కేసు విచారణపై ప్రభావం పడుతుందని, సాక్షులను ప్రభావితం చేసే వీలుందని వారు వివరించారు. ఈ కేసులో ఇంకా కొందరు నిందితులను ప్రశ్నిస్తున్నామని, అవసరం అయితే వారితో కలిసి కవితను విచారించాల్సి వుంటుందని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. మరోవైపు కవిత తరపు న్యాయవాది ఆమెకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. తనకు మైనర్ కుమారులు ఉన్నారని, వారికి పరీక్షల షెడ్యూల్ వెలువడినందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి కవితకు రెండు వారాల రిమాండు విధించారు. కాగా కవిత దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ ఒక టవ తేదీన విచారణ చేస్తామని ఆయన ప్రకటించారు. దీని తరువాత కవితను ఈడీ అధికారులు తీహార్ జైలుకు తరలించారు.
కాగా తనకు రిమాండు విధించిన తరువాత కవిత రౌస్ అవెన్యూ కోర్టు నుంచి బయటకు వస్తూ అక్కడున్న మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తనపై మనీలాండరింగ్ కింద కేసు నమో దైనట్లుగా చెబుతున్నా వాస్తవానికి ఇది పొలిటికల్ లాండరింగ్ కింద నమోదయ్యిందని ఆమె తెలిపారు. తనపై నమోదైన అక్రమ కేసులను తాను కోర్టులో తేల్చుకుంటాన ని, ఎట్టిపరిస్థితుల్లోనూ అప్రూవర్‌గా మారబోనని ఆమె స్పష్టం చేశారు. లిక్కర్ స్కాంలో ఒక నిందితుడు బిజెపిలో చేరగా మరో నిందితుడికి ఆ పార్టీ ఎంపి టికెట్ ఇచ్చిందని, మరో వ్యక్తి ఏకంగా 50 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లను ఆ పార్టీకి ఇచ్చాడని కవిత ఆరోపించారు. జై కెసిఆర్,జై తెలంగాణ నినాదాలు చేశారు.

## 'ఉగ్ర' సూర్యుడు..

>> వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట్, నల్లగొండ, మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్ జిల్లాల్లో వేడి తీవ్రత పెరుగుతుందని పేర్కొంది. రానున్న ఐదు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేసింది. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 41.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాలో గరిష్టంగా 40.8 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 40.7 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.6 డిగ్రీలు, నిర్మల్‌లో 40.5 డిగ్రీలు, సూర్యాపేట్‌లో 40.1 డిగ్రీలు, మహబూబ్‌నగర్, ఖమ్మంలో 40 డిగ్రీలు, మంచిర్యాల, జగిత్యాల, గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లకు సిద్ధమైన ఉప్పల్ స్టేడియం

# నేటి నుంచి ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్‌లు

## ఐపిఎల్ మ్యాచ్‌కు భారీ బందోబస్తు : సిపి తరుణ్‌జోషి

**హైదరాబాద్ (ఉప్పల్), మార్చి 26 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో బుధవారం జరిగే ముంబై ఇండియన్స్, హైదరాబాద్ సన్ రైజర్స్ మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిపి తరుణ్‌జోషి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపి తరుణ్‌జోషి, డిసిపి పద్మజారెడ్డి తదితరులతో కలిసి మ్యాచ్ బందోబస్తు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపి తరుణ్‌జోషి మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో ఈనెల 27వ తేది నుంచి ఐపిఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయని, స్టేడియంలో సుమారు 39వేల కెపాసిటి ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా 2800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మ్యాచ్ సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రేక్షకుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

స్థానిక పోలీసులతోపాటు, ట్రాఫిక్, టిఎస్ఎస్‌పి, ఎఆర్ ఫోర్స్, ఎస్ఓటి, సిసిఎస్, షీటీమ్, మౌంటెండ్ పోలీసులు బందోబస్తులో ఉంటారని తెలిపారు. వీరితో పాటు ఫైర్‌సేఫ్టీ, ఇతర అధికారులు కూడా ఉంటారని తెలిపారు. స్టేడియం చుట్టూ ప్రక్కల వాహన తనిఖీ కేంద్రాలు ఉంటాయని, పార్కింగ్ స్థలాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కమాండ్ కంట్రోల్ నుంచి 360 సిసి కెమెరాల ద్వారా నిఘా ఉంటుందని, స్టేడియంలో ప్రతి ఒక్కరిని గమనిస్తామని తెలిపారు. బిడి టీమ్‌ల సహాయంతో గస్తీ ఉంటుందని, తణక్షమే స్పందించేందుకు కమ్యూనికేషన్ సదుపాయం ఉందన్నారు. స్టేడియం ఎంట్రీ పాయింట్‌ల వద్ద ప్రత్యేకంగా తనిఖీలు చేస్తామని, అసాంఘిక శక్తుల కదలికలు గమనిస్తామని తెలిపారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై నిఘా ఉంచుతామని, మ్యాచ్‌కు మూడు గంటల ముందు నుంచే ప్రేక్షకులకు స్టేడియంలోకి అనుమతిస్తామని తెలిపారు.



ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో బందోబస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిపి తరుణ్‌జోషి, డిసిపి పద్మజారెడ్డి తదితరులు

**స్టేడియంలోకి వీటికి అనుమతి లేదు**

క్రికెట్ స్టేడియంలోకి ల్యాంటాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిల్స్, కెమెరాలు, సిగరేట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, అగ్గిపెట్టెలు, లైటర్లు, పదునైన వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్లు, నాణేలు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు పరిమళ ద్రవ్యాలు, తినుబండరాలు అనుమతి లేదని తెలిపారు. సెల్‌ఫోన్‌లు మాత్రమే అనుమతి ఇస్తామని, ప్రేక్షకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. స్టేడియంలో ఉచితంగా మంచినీరు అందిస్తారని, తినుబండరాలు అధిక రేట్లకు విక్రయించకుండా నిఘా పెట్టినట్లు తెలిపారు. విక్రయదారులు కూడా ఎక్కడపడితే అక్కడ తిరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**భారీ వాహనాలు దారిమళ్లింపు**

ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ జరిగే రోజుల్లో భారీ వాహనాలను దారి వాహనాలను దారి మళ్లిస్తామని సిపి తరుణ్‌జోషి తెలిపారు. మ్యాచ్ జరిగే రోజుల్లో సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి వరకు భారీ వాహనాలను దారి మళ్లిస్తామని తెలిపారు. ఉప్పల్‌కు వచ్చే అన్ని రహదారుల ప్రయాణికులు ఈనెల 27 నుంచి పోలీసులు సూచనలు పాటించాలని కోరారు. వికలాంగులు, విఐపిలకు ప్రత్యేక ఎంట్రీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# రూ.1,718 కోట్ల అప్పు తీసుకున్న సర్కార్

## 2023-24లో రూ.44,570 కోట్లకు చేరిన రుణాలు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** మరో ఐదు రోజుల్లో ముగియనున్న ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మరో 1,718 కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ద్వారా బహిరంగ మార్కెట్‌లో ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్ల వేలంలో సమకూర్చు కుంది. ఈ అప్పు కోసం 26 ఏళ్ల కాలపరిమితితో సెక్యూరిటీ బాండ్లను విడుదల చేసింది. దీంతో కలిపి ఈ నెలలో బాండ్ల వేలం ద్వారా సమీకరించిన రుణాలు 7,718 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. మరోపక్క తెలంగాణతో కలిపి 18 రాష్ట్రాలు మొత్తం 60,032 కోట్ల రూపాయల మేర అప్పుల కోసం ఇండెంట్ పెట్టాయి. కాగా ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్ఎంబి)కు లోబడి 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో 38,234.94 కోట్ల రూపాయల మేర రుణాలను సేకరించాలని ప్రతిపాదించింది. అయితే గత నెలాఖరుకే అంతకన్నా ఎక్కువగా 42,852 కోట్ల రూపాయలు చొప్పున అప్పులు చేసింది. తాజాగా ఈ నెలా ఖరుతో ఈ అప్పులు రూ. 44,570 కోట్లకు చేరుకోనున్నాయి.

# నౌక ఢీకొనడంతో కుప్పకూలిన బ్రిడ్జి

## నదిలో పడిన కార్లు!

**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికాలో అనూహ్య ఘటన జరిగింది. నౌక ఢీకొనడంతో బాల్టిమోర్ నగరంలో ఏకంగా ఒక బ్రిడ్జ్ కూలిపోయింది. 'మేరీలాండ్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీ ఈ విషయాన్ని వెల్లడించింది. 'నౌక ఢీకొనడంతో ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జ కూలిపోయింది' అని ఎక్స్‌లో వెల్లడించింది. దీంతో పటాప్‌స్కో నది మీదుగా రాకపోకలను సాధ్యంకాదని డ్రైవర్లకు సూచించింది. ఈ ప్రమాదంలో వంతెనపై ఉన్న పలు వాహనాలు నదిలో పడిపోయినట్లు తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం, సోమవారం అర్ధరాత్రి దాటిన భారీస్థాయి కంటైనర్ షిప్ ఈ వంతెనను ఢీకొట్టింది. దీంతో అది పేకమేడలా కూలిపోయిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఆ సమయంలో వారధి మీద ఉన్న డజన్ల కొద్ది కార్లు నదిలో పడిపోయినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా చైనాలో గత నెల ఇదే తరహా ఘటన జరిగింది. గ్వాంగ్జూ నగరంలోని పెరల్ నదిపై ఉన్న లిజింగ్షా వంతెనను ఓ నౌక బలంగా ఢీకొంది. ఈ ఘటనలో ఒక బస్సుతో సహా ఐదు వాహనాలు నదిలో పడిపోయాయి. ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరో ముగ్గురి ఆచూకీ గల్లంతైంది. ప్రమాదం అనంతరం ఈ నౌక వంతెన మధ్యే చిక్కుకుపోయింది. నదిలో పడిపోయిన బస్సులో కేవలం డ్రైవర్ మాత్రమే ఉండడంతో పెనుప్రమాదం తప్పింది.



# ముగ్గురు అభ్యర్థులతో బిజెపి ఆరో జాబితా

## రాజస్థాన్‌లో ఇద్దరు, మణిపూర్‌లో ఒకరు ఎంపిక

**న్యూఢిల్లీ, మార్చి 26:** భారతీయ జనతాపార్టీ లోక్‌సభ ఎన్నికలకు పోటీచేస్తున్న అభ్యర్థుల ఆరోజాబితాను విడుదలచేసింది. రాజస్థాన్, మణిపూర్‌రాష్ట్రాల్లో పోటీచేస్తున్న ముగ్గురు అభ్యర్థుల పేర్లనుప్రకటించింది. రాజస్థాన్‌కు సంబంధించి కన్హయ్యలాల్‌మీనాను దౌసా నియోజకవర్గంనుంచి పోటీకి దించింది. అలాగే ఇందుదేవి జాతవ్‌ను కరౌలి ధోల్‌పూర్‌నియోజకవర్గంనుంచి పోటీచేయాలని ఆదేశించింది. ఇక ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లోని ఇన్నర్‌మణిపూర్ నియోజకవర్గంనుంచితౌనామ్‌జోమ్ బసంతకుమార్‌సింగ్‌ను బిజెపి అభ్యర్థిగా ప్రకటించింది. రాజస్థాన్‌లో మొత్తం 25 పార్లమెంటరీ స్థానాలుంటే వాటిలో 12 స్థానాలకు వచ్చేనెల 19వ తేదీ పోలింగ్ జరుగుతుంది. రెండో విడత ఏప్రిల్ 26వ తేదీ మిగిలిన 13 స్థానాలకు ఎన్నిక జరుగుతుంది. అదనంగా మణిపూర్‌లో మాత్రం ఇన్నర్‌మణిపూర్‌స్థానానికి ఈసారి బిజెపి కేంద్రమంత్రి తౌనావ్‌జోమ్ చోవ్‌బా సింగ్‌కుమారుడే ఈ బసంతకుమార్‌సింగ్. మణిపూర్‌లో కూడా లోక్‌సభ ఎన్నికలు రెండు విడతలుగా జరుగుతాయి. మొదటి విడత ఏప్రిల్ 19వ తేదీ కాగా రెండో విడత ఏప్రిల్ 26వ తేదీ జరుగుతుంది. బిజెపి ఇప్పటివరకూ మొత్తం 405 మంది అభ్యర్థులనుప్రకటించింది. మార్చి 2వ తేదీ బిజెపి 195 మందితో జాబితానుప్రకటించింది. ఈనెల 13వ తేదీ 72 మందిని ప్రకటించింది. 21దవ తేదీ తొమ్మిది మందిని తమిళనాడుకోసం ప్రకటించిన బిజెపి 22వ తేదీ 15మందితో మరో జాబితాను వెల్లడించింది. ఇక 24వ తేదీ పార్టీ 111 మంది అభ్యర్థులనుప్రకటించింది. తాజాగా మంగళవారం పార్టీ ముగ్గురు అభ్యర్థులను రాజస్థాన్, మణిపూర్‌లకోసంప్రకటించింది. ముందురోజే కాంగ్రెస్ పార్టీ ఆరోజాబితానుప్రకటించింది. లోక్‌సభకు ఐదుగురు అభ్యర్థులనుప్రకటించింది. వీరు రాజస్థాన్ తమిళనాడు రాష్ట్రాలకుచెందినవారు. ఈ జాబితాతో శతాధికవర్ష పార్టీ మొత్తం 190 మందివరకూ అభ్యర్థులనుప్రకటించింది. అదే బిజెపి 405 మంది అభ్యర్థులనుప్రకటించింది. మొత్తం 543 స్థానాలకు ఏడువిడతలుగా పోలింగ్ నిర్వహిస్తున్నారు. వచ్చేనెల 19వ తేదీప్రారంభం అయి జూన్2వ తేదీతోముగుస్తుంది. ఓట్లలెక్కింపు జూన్4వ తేదీ జరుగుతుంది.



# కాంగ్రెస్‌లోకి మదన్‌రెడ్డి?

## బిఆర్ఎస్‌కు మరో ఎదురుదెబ్బ!



చిలుముల మదన్‌రెడ్డి (ఫైల్)

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుల, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అత్యంత సన్నిహితుడుడైన నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో త్వరలో చేరబోతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కాదని మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డికి నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టును కేటాయించిన విషయం పాఠకులకు తెల్సిందే. ఆ అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టు పై ఆశ వదులుకోవాలని ఈ మేరకు మదన్‌రెడ్డికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపి టికెట్టు కు అవకాశం కల్పిస్తామని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చారు. తీరా పార్లమెంట్ ఎన్నికలు సమీపించడంతో మెదక్ ఎంపి స్థానం టికెట్టు ను మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామ్‌రెడ్డికి కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తీవ్రంగా నిరాశకు గురయ్యారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఇచ్చిన హామీలకే విలువ లేకపోతే ఏమిటని తీవ్ర అసంతృప్తికి లోనై మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్దమయినట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

# బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై చర్చకు సిద్ధమా?

## హరీశ్‌రావుకు మంత్రి జూపల్లి సవాల్

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రైతు సమస్యలు, నీటి పారుదల ప్రాజెక్టులు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై చర్చించడానికి సిద్ధమా ? అని హరీష్ రావుకు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పంట నష్టపరిహారం ఇవ్వకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తామన్న హరీశ్‌రావు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ మేరకు మంగళవారం గాంధీభవన్‌లో ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, శంకర్, వంశీకృష్ణ, రాజేష్ రెడ్డితో కలసి మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాల వల్లే ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయనీ, బీఆర్ఎస్ నేతలకు రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నది మీరు కాదా ? రైతులకు వరి వేయొద్దని చెప్పి ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో వరి వేసింది ఎవరో అందరికీ తెలుసన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పంట నష్టంపై సీఎం రేవంత్ వెంటనే స్పందించి సమగ్ర నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు. నివేదిక రాగానే రైతులకు రూ.10 వేల నష్టపరిహారం చెల్లిస్తామనీ, వచేనచ వానా కాలం సీజన్ నుంచి పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. అన్నదాతల కష్టాలు, కడగండ్లు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాపమేననీ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఆగలేదనీ, గత పదేళ్లలో 6, 651 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి చిప్ప చేతికి ఇచ్చి వెళ్లి పోయారనీ, అయినా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.



మంగళవారం గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

# గ్రూప్-1 దరఖాస్తుల్లో సవరణలకు నేటితో ముగియనున్న ఎడిట్ ఆప్షన్

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** గ్రూప్-1 ఉద్యోగ దరఖాస్తుల్లో పొరపాట్లు సవరించుకునేందుకు నేటి(బుధవారం)తో ఎడిట్ ఆప్షన్ ముగియనుంది. ఎడిట్ ఆప్షన్ నేటితో ముగియనున్న నేపథ్యంలో అభ్యర్థులు తమ దరఖాస్తుల్లో చేసిన పొరపాట్లను, తప్పులను సరిచేసుకోవాలని తెలంగాణ సేట్ట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) సూచించింది. కమిషన్ వెబ్‌సైట్ ద్వారా ఈనెల 23న ఉదయం 10 గంటల నుంచే ఎడిట్ ఆప్షన్‌ని అభ్యర్థులకి అందుబాటులోకి తెచ్చింది. ఎడిట్ ఆప్షన్ నేటి సాయంత్రం 5 గంటల వరక ఆన్‌లైన్‌లో సవరించుకోవచ్చని కమిషన్ కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ, విద్యార్హతలు, ఫోటో, సంతకం తది తర వ్యక్తిగత వివరాల్లో పొర పాట్లను సరిదిద్దుకోవచ్చని పేర్కొంది. సవరణ కోసం తగిన ధృవీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపింది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 ఉద్యోగాల కోసం దాదాపు 4.03 లక్షలమంది దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

# ఎయిర్‌టెల్, జియో టవర్లలో ఆర్ఆర్‌యు, బిబియులు, కేబుల్‌వైర్ల చోరీ

## విదేశాలకు స్మగ్లింగ్ .. టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన 9 మంది నేరగాళ్లు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఎయిల్‌టెల్, జియో టవర్లను లక్ష్యంగా చేసుకుని వాటిలోని రిమోట్ రేడియో యూనిట్లు (ఆర్ఆర్‌యు), బేస్‌బ్యాండ్ యూనిట్స్(బిబియు)లను దొంగిలిస్తూ వాటిని విదేశాలకు స్మగ్లింగ్ చేస్తున్న తొమ్మిది మంది నేరగాళ్లను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 60 లక్షల విలువచేసే ఆర్ఆర్‌యు, బిబియు ఉపకరణాలను జప్తు చేశారు. నేరగాళ్లలో ముగ్గురు ఎయిర్‌టెల్, జియో సంస్థల ఉద్యోగులే కావడం గమనార్హం. వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. సెల్‌ఫోన్‌లు పనిచేయాలంటే వాటికి సంబంధించిన టవర్లలో ఆర్ఆర్‌యు, బిబియు ఉపకరణాలు ఎంతో కీలకం. కేబుల్‌వైర్లను సెల్‌ఫోన్ టవర్ల నుంచి కొందరు నేరగాళ్లు కొంతకాలంగా దొంగిలిస్తూ మరికొందరు దొంగలతో కలిసి విదేశాలకు స్మగ్లింగ్ చేయసాగారు. ఎయిల్‌టెల్ సంస్థలో టవర్ రిగ్గర్‌లుగా పనిచేసే సూర్యాపేటకు చెందిన బనావత్ నాగరాజు (23), మాలోత్ నాగేష్ అలియాస్ వరుణ్ (24)లు కొంతకాలంగా టవర్లలోని ఆర్ఆర్‌యు ఉపకరణాలను దొంగిలించి వాటిని సరూర్‌నగర్‌కు చెందిన చుక్కోలు శివ (22), మల్లేపల్లికి చెందిన దిల్షాద్‌మాలిక్ (24), సహర్యాన్ మాలిక్ (20), అత్తాపూర్‌కు చెందిన చాంద్ మాలిక్ (29), నాంపల్లికి చెందిన సోహైల్ మాలిక్ (20) అనే నేరగాళ్లకు విక్రయించారు. ఈ ఏడాది జనవరి నుంచి ఈ ముఠా కాచిగూడ, ఖైరతాబాద్. ఎస్ఆర్‌నగర్, మధురానగర్, మీర్‌పేట్, వనస్థలిపురం, నాగోల్, హయత్‌నగర్, బాలానగర్, శంషాబాద్, ఎయిర్‌టెల్ టవర్లలోని ఆర్ఆర్‌యులను దొంగిలించి వాటిని విదేశాలకు స్మగ్లింగ్ చేశారు. కాగా దీనిపై ఎయిర్ టెల్ ఉన్నతాధికారులు చేసిన ఫిర్యాదుపై నిఘా వుంచిన దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కాగా వ్యవహరించి మొత్తం ఏడుగురు నేరగాళ్లను సోమవారం రాత్రి అరెస్టు చేశారు. వీరి నుంచి చోరీకి గురైన ఆర్ఆర్‌యులలో కొన్నింటిని, ఎనిమిది సెల్‌ఫోన్లను జప్తు చేశారు. అలాగే జియో టవర్లలోని బిబియులను దొంగిలించిన నల్లగొండకు చెందిన నీరుడు చాణక్య, రవి నాయక్‌లను కూడా పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి చోరికి గురైన వస్తువులతో పాటు 600 మీటర్ల కేబుల్ వైర్లను, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిని అందె శ్రీనివాసరావుసహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఎపి సెట్-2024కి 2,54,252 దరఖాస్తులు

## ఇంజనీరింగ్‌కి 1,84,169.. అగ్రికల్చర్, ఫార్మసీకి 69,881

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 2,54,252 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. మంగళవారం సాయంత్రం వరకు 2,54,252 దరఖాస్తులు వచ్చినట్టు ఈఏపీ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్‌టీయూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈఏపీ సెట్‌లో ఇంజనీరింగ్‌కి సంబంధించి 1,84,169 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 69,881 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. రెండింటికి కలిపి ఇప్పటి వరకు 202 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. దరఖాస్తులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 6 వరకు స్వీకరించనున్నారు.



మంగళవారం మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహకసమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# రాష్ట్రానికి ప్రశ్నించే గొంతుక కావాలి

## బిజెపితో కలవనందుకే అక్రమ కేసులు

## మెదక్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలను నమ్మించి నట్టేట ముంచాయని, తెలంగాణ సమాజానికి ప్రశ్నించే గొంతుక కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావే శాలను మంగళవారం సంగారెడ్డి, మెదక్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ హక్కుల సాధనే లక్ష్యంగా ఏర్పాటైన బీఆర్ఎస్ పార్టీకి వాటిని కాపాడటమే ఏకైక జెండా.. ఎజెండా అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో బూటకపు వాగ్ధానాలు చేసి తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. వంద రోజుల పాలన తెలంగాణలో దండగలా మారిందన్నారు. పదేళ్లు కష్టపడి రైతులను ఆదుకుంటూ వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. పంటలకు నీళ్లు అందక నిప్పు పెట్టి మళ్లీ వ్యవసాయం దండగ అనే స్థాయికి దిగజార్చారన్నారు. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేశారన్నారు. పంట సాయం 10 వేలు అందించకపోగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమైందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలయ్యాయని ప్రజలు భావిస్తే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వంద రోజుల్లో అన్ని చేస్తామని చెప్పి రైతులను, మహిళలను, ఫింఛన్‌దారులను నిండా ముంచారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని నమ్మించి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారన్నారు. హామీలన్నీ బోగస్ అని, పంటలకు నీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి ఢిల్లీ టూర్‌లు చేస్తున్నారన్నారు. పంటలను తగల బెట్టుకొని రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఉపాధి కోల్పోయిన 38 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నార న్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ఆత్మహత్య బాధితులను కలిసి పరామర్శించే సమయం లేదని, ప్రతిపక్ష పార్టీ నేతలను కలిసేందుకు సమయం ఉందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని, ఏ మోహం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతు న్నారన్నారు. బీజేపీతో కలవనందుకే అక్రమ కేసులు పెడుతూ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటని అబద్ధపు ప్రచారం చేసి చోటాబాయి బడాబాయి అంటూ రేవంత్‌రెడ్డి బిజెపితో కలిసి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.

ఆదాని చోర్ అని రాహుల్ గాంధీ అంటే, అదానితో రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు ఇలాంటి బూటకపు పాలన నుంచి విముక్తి కలగాలన్నా, తెలంగాణ హక్కులను కాపాడే బాధ్యత కలిగిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రా మిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కుమారుడికి తెలియకుండా వందల కోట్ల ఆస్తి దాచిన తండ్రి!

**బీజింగ్, మార్చి 26:** వందల కోట్ల రూపాయల ఆస్తుల్ని తన కుమారుడికి తెలియకుండా తండ్రి రహస్యంగా ఉంచాడు. 20 యేళ్లు వచ్చిన తర్వాతే తమ సంపద గురించి అతడికి వెల్లడించాడట. యేటా రూ. 690 కోట్ల విలువైన వ్యాపారం చేసే మాలాప్రిన్స్ బ్రాండ్ వ్యవస్థాపకుడి కుటుంబ కథ ఇది..! చైనాలో ప్రముఖ బ్రాండ్ మాలా ప్రిన్స్ వ్యవస్థాపకుడు జాంగ్ యుడాంగ్. ఆయన కుమారుడు జాంగ్ జిలాంగ్. అతడు మీడియాతో మాట్లాడుతూ ఓ ఆశ్చర్యకర విషయాన్ని వెల్లడించారు. 'నాకు 20 యేళ్ల వయస్సు వచ్చేవరకు మా కుటుం ఆర్థిక పరిస్థితి గురించి నా తండ్రి అబద్ధం చెప్పారు. మా నాన్న స్థాపించిన ఈ బ్రాండ్ గురించి తెలిసినప్పటికీ, వ్యాపారం అప్పుల్లో ఉందని తరచూ చెప్పేవారు. పింగ్‌జియాంగ్ కౌంటీలోని ఒక మధ్యతరగతి ఇంట్లో నా జీవితం సాగింది. కుటుంబ పేరు ఉపయోగించకుండానే నా విద్యాభ్యాసం పూర్తి చేశాను. గ్రాడ్యుయేషన్ తర్వాత అప్పులు తీర్చేందుకు ఒక మంచి జాబ్ తెచ్చుకోవాలనుకొన్నాను. అయితే గ్రాడ్యుయేషన్ సమయంలో మాకున్న సంపద గురించి నాన్న బయట పెట్టారు' అని వెల్లడించారు. ఈ రహస్యం బయటపడిన తర్వాతే ఆ కుటుంబం రూ. 11 కోట్ల విలువైన విల్లాలోకి మారింది.

**BHARAT HEAVY ELECTRICALS LIMITED**
(A Govt of India Undertaking)
Corporate Research & Development Division, Hyderabad - 500042
HUMAN RESOURCE MANAGEMENT DEPARTMENT
Advertisement No: Med. Prof – CMP-PTMC (c) / 2024/01
BHEL, Corp. R&D, Hyderabad invites eligible candidates for engagement as
1. Part Time Medical Consultants (PTMC)–Cardiology with MD-DM qualification, on temporary basis for a period of one year. Remuneration will be on hourly basis.
2. Contract Medical Practitioners with MBBS qualification, on consolidated remuneration of **Rs.95000/-** per month for a period of two years
Interested and eligible candidates may refer to the detailed Advertisement available on our website **http://careers.bhel.in** for further information. **Walk-in interviews on 17.04.2024. For Queries Contact Sr. Manager (HR) 040 2318 2603**

వార్త

మీకు వీలైనంత వరకూ ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ ఉండండి. అది కారు చౌక అయిన ఔషధం.

-బైరన్

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి, పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనేకాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికల పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది పాలకులనే. ఈ విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో వ్యాపారాలు చేసిన వారు, కాంట్రాక్టర్లు, మరికొందరు రాజకీయ నాయకులు నేరుగా పాలుపంచుకుంటున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలు ఉన్నా ఆ చట్టాల అమలు త్రికరణశుద్ధిగా చేయగలిగిన సామర్థ్యం ఉన్న అధికారులు లేకపోవడంతో పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. ప్రస్తుత విద్యాసంవత్సరం ఇంకా పూర్తి కాలేదు. పరీక్షలు జరుగుతున్నాయి. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేసుకుంటున్నారు. అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోయారు. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపారధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు నడిచేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వ విద్య కూడా అంతో ఇంతో పటిష్టంగా నడిచేది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు అవినీతి వీటన్నింటిని మించి నేతలు ఎన్ని నీతులు వల్లిస్తున్నా, ఎన్ని మాటలు చెప్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం ప్రైవేట్ విద్య కోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతులు లేక, మరో దారి లేనివారే విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వబాట పడుతున్నారు. గ్రామాలకు ఈ ప్రైవేట్ వ్యాపారం గత రెండు, మూడు దశాబ్దాల క్రితం వరకు అంతగా సోకకపోవడంతో పట్టణాలకు పంపించి చదివించే ఆర్థికస్తోమత లేని మధ్య తరగతి ప్రజలు సైతం తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యపై ఆధారపడ్డారు. ఇప్పుడు మండల కేంద్రాలు, చివరకు గ్రామాలకు సైతం ఈ విద్యావ్యాపారం విస్తరించిపోతున్నది. వాహనాలు పెట్టి శివారు పల్లెల నుండి సైతం పిల్లలను తెప్పించుకుంటున్నారు. కూలీనాలి చేసు కొని రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు సైతం ప్రైవేట్ బడుల బాటపడుతున్నారు. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఎందుకు ఈ పరిస్థితి దాపురిస్తున్నది? కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేవి అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియని విషయం కాదు. అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఒకపక్క మధ్యాహ్న భోజన పథకంలాంటి ఎన్నో ఆశలు చూపుతూ ఉచితంగా పుస్తకాలిచ్చి బోధన చేస్తు న్నా ప్రభుత్వ పాఠశాలలకు రావడానికి ఇష్టపడక డబ్బులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలల వైపు ఎందుకు మక్కువ చూపుతున్నారో పరిశీలించాల్సిన తరుణమిది. ప్రభుత్వాలు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారం భమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అన్ని పాఠశాలల్లో కలిపి ఒకటో తరగతిలో దాదాపు నలభై లక్షల మందికి పైగా చేరుతున్నారు. వారిలో యాభైశాతం కూడా ఉన్నత విద్య వరకు చేరుకోవడం లేదు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్య దశలోనే చదువుకు స్వస్తి చెబుతున్నారు. లక్షలాది మంది బాలబాలికలెందరో ఉన్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నాలు చేస్తున్నా అవి ఆశించిన ఫలితాలు ఇవ్వడంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అంచనాల ప్రకారం దాదాపు పదివేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అంచనా. ఇక అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో బాలబాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పాలకులు మాటల్లో చెప్పున్నట్లుగా చేతల్లో చూపించలేకపోతున్నారు. దేశాభివృద్ధికే కాదు. మానవ జాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదం. ఆరేళ్ల నుంచి పధ్నాలుగు యేళ్లవరకు బాలబాలికలందరికి ఉచిత విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇక డిపెప్,ఎపెప్, సర్వశిక్షణ అభియాన్ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి దేశ వ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం.

మనుషులందరూ వృద్ధులుగా మారుతారు. కానీ మంచివారుగా మారడం మాత్రం అరుదు.



స్వీడెన్ బర్గ్

మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేదు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.



లియో టాల్‌స్టాయ్

# ప్రజావాక్కు



### భగభగ మండే వేసవి

ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న దాన్ని బట్టి చూస్తే ఈ వేసవి మూడు నెలలు మండుతున్న కుంపటే అనే విషయం మనకు బాగా తేటతెల్లమవుతున్నది. ఈ అమూల్యమైన అంశాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ వారు సైతం వెల్లడిచేశారు. అంతేకాదు ఈ యేడాదే ఎల్‌నినో ప్రభావం వల్ల పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు వేడెక్కడంతోపాటు వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులవల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగనున్నాయని డబ్ల్యుఎంఓ హెచ్చరించిన నేపథ్యంలో యావత్తు మానవాళి ఈ మండు వేసవిలో ఆహారపు అలవాట్లలో తగు జాగ్రత్తలు పాటించడంతోపాటు బయటకు వెళ్లినప్పుడు మనచర్మం దెబ్బతినకుండాకూలింగ్ గ్లాసెస్ పెట్టుకోవడం, ఎండకొడ కొట్టకుండా, సూర్యకిరణాలు మన మీద నేరుగా పడకుండా మనశిరస్సుపై ఏదేని క్యాప్‌ను ధరించడం, గొడుగును ఉపయోగించడం తప్పనిసరి చేసుకుంటేనే మన ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### పెద్దపీటవేయాలి

దేశ జనాభాలో తెలుగు మాట్లాడేవారు 1971 నాటికి 8.16 శాతంఉంటే, నాలుగుదశాబ్దాల్లో 6.7 శాతానికి పడిపోయారు. పతనవేగం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆంగ్లంలో చదివితేనే తమ పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్న భావన తల్లిదండ్రుల్లో బలంగా ఉండటం వల్ల అమ్మభాషను పాఠశాల గుమ్మంలోనే వదిలిపెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ దురవస్థ పోవాలంటే ప్రభుత్వాలే మాతృభాషా వినియోగానికి విశేష ప్రాధాన్యం కల్పించి, ప్రభుత్వ నియామకాల్లో అమ్మభాషను మాధ్యమంగా విద్యను అభ్యసించిన వారికే పెద్ద పీట వేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### రోడ్ల మరమ్మతు చేపట్టాలి

చాలాచోట్ల రోడ్లు బాగాదెబ్బతిన్నాయి. పలుచోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి.దెబ్బతిన్న రోడ్లవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బిటి రోడ్లుగా మార్చుటకు కంకర వేసి వదిలేయడంతో దానిపై వాహనాలు నడపడం కష్టంగా మారింది. ఈ రోడ్లను వెంటనే బాగు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పెరుగుతున్న పర్యావరణ సమస్యలు

వైశాల్యంలో దేశంలోనే కీలకనగరంగా ఉన్న విశాఖపట్నం నేడు తీవ్రమైన పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటోంది అని పలు నివేదికలు తెలియచేస్తున్నాయి. ఇప్పటికే ఉన్న కాలుష్యానికి తోడు, ప్రైవేట్‌రంగంలోని పోర్టునుండి వెలువడుతున్న కాలుష్యంగాజువాక,మల్కాపురం తదితరప్రాంతాలను పూర్తిగా కమ్మేయడంవలన ప్రజలు అనేకవ్యాధుల బారినపడుతున్నారు.అనేక గ్రామాలను,అనకాపల్లి,భీమిలి మున్సిపాలిటీలను విశాఖపట్నంలో విలీనం చేసి గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. అయితే దానికి తగ్గట్టుగా మౌలికవసతుల కల్పన మెరుగుపడలేదు. విలీన ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సదుపాయాలు, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ నేటికీ అధ్వాన్నంగా ఉన్నాయి. ఉపాధికై పొట్ట చేత పట్టుకుని విశాఖకు వలసలు వస్తున్న పేద ప్రజలకు గృహవసతి పెద్ద సమస్య గా మారింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### గురుకుల లెక్చరర్ పోస్టులు భర్తీ ఎప్పుడు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ఎస్సీ,ఎస్టీ బిసి మైనారిటీ గురుకులాలలో తొమ్మిదివేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం ఫలితాలను విడుదల చేసింది. కేవలం వికలాంగుల డిగ్రీ లెక్చరర్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ పోస్టులకు ఎంపికైన వికలాంగుల ఫలితాలను నిలిపివేయడం జరిగింది.కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను విడుదల చేయాలి. నియామకాలు తర్వాత చేసినా సరిపోతుంది.వికలాంగులు ప్రతిరోజూ ఎదురుచూస్తున్నారు. అన్ని రకాల ఫలితాలు ఇచ్చి కేవలం వికలాంగుల ఫలితాలను మాత్రమే నిలిపివేయడం జరిగింది. ఫలితాలను వెంటనే విడుదల చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### దేనికీ గ్యారంటీ లేదు

విదేశాల్లో ఉన్న బ్లాక్‌మనీ ఇండియాకి తెప్పించి ఆ మనీని పేదల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామని అన్నారు. ఆపనులు ఇంతవరకు జరగలేదు. ఎపికి పదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని మోసం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తామని కొన్ని సంవత్సరాల క్రితం మాట ఇచ్చారు. కానీ మాటను నిలబెట్టుకోలేకపోయారు. కొన్నికులాల వారికి రిజర్వేషన్ కల్పిస్తామని వాగ్దానం చేశారు. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు కలిగించి మొండిచేయి చూపించారు.


-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఇప్పుడు వస్తున్న విప్లవం 'ఇవి'లదే!

**త్వరలో భారత్ ప్రపంచంలో అతిపెద్ద మూడవ ఆర్థికశక్తిగా ఉబికి రాబోతోందని, దేశీయ, అంతర్జాతీయ నిపుణులు చెబుతుండగా, ప్రపంచంలో భారత్ పలుకుబడి అనూహ్యంగా పెరుగుతుండగా, కొత్త తరాలు టెక్నాలజీ ఆధారిత ప్రపంచంపై మక్కువ ప్రదర్శిస్తుండగా మావోలు ఎలా సాయుధ విప్లవాన్ని విజయవంతం చేస్తారో వారికైనా తెలుసా? అన్న అనుమానం కలుగుతోంది. మొత్తం ప్రపంచం కృత్రిమమేధ, డిజిటల్ టెక్నాలజీ ఇరుసుపై పరిభ్రమిస్తున్నవేళ మావోలు తుపాకి తూటాపై ఆధారపడతామని చెప్పడం, తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని పేర్కొనడం పూర్తిగా పేలవమైన నినాదమని వారు గుర్తించకపోవడం విషాదం. విజ్ఞత,వివేకం, సమకాలీన జ్ఞానంకొరవడితే విప్లవం ఎలా వర్ధిల్లుతుంది మిత్రమా!**



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ వాహనాల ఎలక్ట్రిక్ వెహికిల్స్–ఈవీ విప్లవం కొనసాగుతోంది. భారత్‌లోనూ ఆ ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్త పాలసీని ప్రకటించింది. దాంతో ఈవీల తయారీ రంగంలో 'విద్యుత్' ప్రవహించినట్లు వేగంగా కదలికలొచ్చాయి. రూ. 4,150 కోట్లు (500 మిలియన్ డాలర్లు) ఆపై పెట్టుబడులతో భారత్‌కు వచ్చే సంస్థలకు కేంద్రం పెద్ద ఎత్తున రాయితీలు, సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధమైంది. విదేశాల్లో తయారైన ఈవీలపై సుంకం గణనీయంగా తగ్గించింది. దాంతో 'టెస్లా' లాంటి ప్రపంచ స్థాయి సంస్థలు భారత్‌కు త్వరలో రాబోతున్నాయి. ఒక్క టెస్లా ప్లాంట్ భారత్‌లో ప్రారంభమైతే నిజంగానే ఈవీ విప్లవం భారత్‌లో విజయవంతమైనట్టు భావించవచ్చు. చాలాకాలంగా ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వంతో రాయితీల కోసం, సుంకాల తగ్గింపు కోసం సంప్రదింపులు జరుపుతోంది. చివరకు ఆశాజనకంగా పాలసీని కేంద్రం ప్రకటించడంతో టెస్లా సంతోషానికి అవధులు లేవని తెలుస్తోంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్, విలువలతో కూడిన ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా బలంగా ఉండడంతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మరింత సంతృప్తికరంగా ఉంటుందనే ఆకాంక్షతో ఆ సంస్థ చాలా కాలంగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే చైనాలో ఉన్న టెస్లా ఈవీ ప్లాంట్‌ను భారత్‌కు తరలించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇది గొప్ప ప్రేరణాదాయకంగా కనిపిస్తోంది. అదే జరిగితే ఓ అద్భుతం ఆవిష్కృతమైనట్టే భావించక తప్పదు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారత్ అనుకూల ఆలోచనలతో ఉన్నాడు. ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్ (సమితి)లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లేకపోవడాన్ని ఆయన తప్పుపట్టిన విషయం తెలిసిందే. మోడీ దూరదృష్టిని భారత్ పరపతిని ఎన్నో సందర్భాల్లో ఆయన కొనియాడిన శ్లాఘించిన సంగతి కూడా అందరికి తెలిసిందే. ఇప్పుడు ఆత్మనిర్భర్‌భారత్ నినాదానికి సానుకూల వాతావరణం చిక్కబడుతోంది. ముఖ్యంగా విద్యుత్ వాహనాలకు గుండెకాయ లాంటి సెమీకండక్టర్ (చిప్స్) డిజైన్, తయారీ, ప్యాకింగ్ కోసం కేంద్రం ఇటీవలనే ఆకర్షణీయమైన కొత్త పాలసీని ప్రకటించిన సంగతి గమనార్హం. అంటే ఈవీ విప్లవానికి మరింత ఇంధనం లభించినట్టయింది. చిప్‌ల తయారీ ప్లాంట్‌లు అటు గుజరాత్, ఇటు అసోంలో రాబోతున్నాయి. ప్రధాని మోడీ పక్షం రోజుల క్రితమే వీటికి శంకుస్థాపన చేసిన విషయం విస్మరించరాదు. ఈవీ రంగం సెమీకండక్టర్ల రంగం పరస్పర ఆధారితాలు. దాదాపు ఒక సమయంలో ఈ రెండూ భారత్‌లో సంచలనం సృష్టించను న్నాయి. ఇదంతా మెరుపు వేగంతో జరగడం ఓ అద్భుతమనే చెప్పాలి. ఈ విద్యుత్ వాహనాలకు కీలకమైన 'చిప్'తో పాటు ప్రత్యేక బ్యాటరీ కూడా అవసరం. వాటిని కూడా తయారు చేసేందుకు టెస్లాతో పాటు మరికొన్ని సంస్థలు ముందుకొస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన అమర రాజా కంపెనీ సైతం ఆ రకమైన బ్యాటరీల తయారీ పోటీలో ఉంది. హైదరాబాద్ సమీపాన ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు వినికిడి. విదేశీ, స్వదేశీ సంస్థలెన్నో ఎంతో ఆసక్తితో అటు చిప్‌లను, బ్యాటరీలను భారత్‌లో తయారు చేసేందు



కు పోటీ పడుతున్నాయి. ఈ 'ఎకోసిస్టమ్' సమాంతరంగా ముందుకు సాగనున్నది. ఈ ప్రత్యేక బ్యాటరీ తయారీకి అవసరమైన లిథియం గనులు జమ్మూకాశ్మీర్‌లో బయట పడ్డాయి. దాంతో ముడిసరుకు కోసం మునుపటిలా విదేశాలపై ఆధారపడవలసిన అవసరం లేదు.ఆవిధంగావ్యయం తగ్గడం, సమయం ఆదా కావడంతో ఈవీ కార్ల బ్యాటరీ తయారీకి ఎన్నో సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ రకంగా దేశంలో విదేశీ పెట్టుబడుల రాకపెరిగింది. ఇంకా పెరుగుతోంది. మరో విప్లవాత్మక విషయమేమిటంటే ప్రపంచవ్యాప్త వాణిజ్యానికి డాలర్ బదులు 'రూపీ'ని వాడేందుకు సిద్ధమైన దేశాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మన పొరుగు దేశాలే గాక మధ్యప్రాశ్చ్య ఆఫ్రికా దేశాలు ఇప్పటికే ఈ మేరకు వాణిజ్యం కొనసాగిస్తున్నాయి. భారత రిజర్వుబ్యాంకు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు ఎదురవకుండా సాఫీగా వాణిజ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 'నోస్ట్రో' ఖాతాల ద్వారా అందరూ సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. దాంతో ఖరీదైన డాలర్లజోలికి వెళ్లకుండా భారత్ రూపాయల్లో వాణిజ్య చెల్లింపులు చేస్తున్నారు. ఒక రకంగా డాలర్‌కు ప్రత్యామ్నాయం రూపీ కాబోతుందన్నా ఆశ్చర్యపడనవసరం లేదు. ఆ విధంగా దేశ సంపద మరింత పెరగనున్నది. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల సందడి ఆరంభమైంది. ఆ సేతుహిమాచలం ఎన్నికల వేడి పెరిగింది. ఇదో ఉత్సవం– పండుగగా అశేష ప్రజలు భావిస్తుండగా నిషేధిత మావోయిస్టులు మాత్రం ఎన్నికల బహిష్కరణకు పిలుపునిస్తూ విధ్వంసానికి, హింసకు తెగబడటం రివాజుగా మారింది. అలా తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది అందరికితెలిసిందే. తాజాగా అటు ఛత్తీస్‌గఢ్‌లో, ఇటు తెలంగాణ సరిహద్దుల్లోని మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్లు జరిగాయి. మరణించిన మావోలు ఎన్నికల ఏర్పాట్లను భగ్నం చేసేందుకు ప్రణాళికలు రచించారని తెలుస్తోంది. ఒకే రోజు మొత్తం ఆరుగురు మావోలు మరణించారు.ఉత్తర తెలంగాణకు చెందిన నలుగురు సీనియర్ గెరిల్లాలు మరణించవారిలో ఉన్నారు. అలాగే ఎ.కె.47 తుపాకితోపాటు ఇతర ఆయుధాలు సాహిత్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు నిరసనగా మార్చి 24న తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఇలాంటి వార్తలు ఇక ముందు మరిన్ని వినబడతాయేమో. ఎన్నికల జోరు పెరగగానే మావోల దూకుడు పెరగడం షరామామూలే.వాస్తవానికి మావోలు చెప్పే మాటలకు పాటలకు, సిద్ధాంతాలకు వాస్తవిక పరిస్థితులకు జరుగుతున్న విప్లవాత్మక మార్పులకు ఎక్కడా 'పొంతన' కనిపించడం లేదు. 'సింక్' కావడం లేదు. ఓపక్క దేశంలో సెమీకండక్టర్ల, ఈవీల విప్లవం వెల్లువెత్తుతుంటే మావోయిస్టులు ఇలా సాయుధ విప్లవం పేర దండకారణ్యంలో భద్రతా బలగాలతో, తుపాకులతో తలపడటంతో విప్లవాన్ని ముందుకు తీసుకుపోతామని చెప్పడం నమ్మశక్యంగా ఉందా? అది సాధ్యమయ్యే విషయంగా కనిపిస్తోందా? త్వరలో భారత్ ప్రపంచంలో అతిపెద్ద మూడవ ఆర్థికశక్తిగా ఉబికి రాబోతోందని, దేశీయ, అంతర్జాతీయ నిపుణులు చెబుతుండగా, ప్రపంచంలో భారత్ పలుకుబడి అనూహ్యంగా పెరుగుతుండగా, కొత్త తరాలు టెక్నాలజీ ఆధారిత ప్రపంచంపై మక్కువ ప్రదర్శిస్తుండగా మావోలు ఎలా సాయుధ విప్లవాన్ని విజయవంతం చేస్తారో వారికైనా తెలుసా? అన్న అనుమానం కలుగుతోంది. మొత్తం ప్రపంచం కృత్రిమ మేధ, డిజిటల్ టెక్నాలజీ ఇరుసుపై పరిభ్రమిస్తున్నవేళ మావోలు తుపాకి తూటాపై ఆధారపడతామని చెప్పడం, తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని పేర్కొనడం పూర్తిగా పేలవమైన నినాదమని వారు గుర్తించకపోవడం విషాదం. విజ్ఞత,వివేకం, సమకాలీన జ్ఞానం కొరవడితే విప్లవం ఎలా వర్ధిల్లుతుంది మిత్రమా! ●

# మూడు పార్టీల పొత్తులో కీలకపాత్ర



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ప్రస్తుతం దేశంలో బిజెపి హవా నడుస్తున్నట్లుగా ఉంటే ఆంధ్రప్రదేశ్ బిజెపిలో మాత్రం పవన్ హవా నడుస్తున్నట్లుగా ఉంది. గత అనుభవాల దృష్ట్యా బిజెపి తెలుగుదేశం పార్టీల మధ్య పొత్తు సాధ్యం కాదని చాలా మంది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. కానీ ఈ రెండు పార్టీల మధ్య సయోధ్య కుదర్చడంలో కీలక పాత్ర వహించారు. సహజంగా మధ్యవర్తిత్వం తలపండిన సీనియర్ నేతలు చేస్తుంటారు. కానీ అందుకు విరుద్ధంగా పవన్ కళ్యాణ్ బిజెపి– తెలుగుదేశం పార్టీల పొత్తులో కీలకపాత్ర వహించారు. ఈ సందర్భంగా పవన్ గురించి జాతీయ మీడియాలో అనేక కథనాలు ప్రసారమయ్యాయి. రాజకీయం ఎటువంటి పదవులు నిర్వహించకపోయినా, జాతీయస్థాయి నాయకునిగా గుర్తింపు పొందిన ఘనత పవన్‌కు దక్కుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. 'ఎక్కడ తగ్గాలో తెలిసినవాడే గొప్పవాడు' అనే సినిమా డైలాగ్ చాలా మందికి గుర్తుండే ఉంటుంది. ప్రస్తుత ఎన్నికలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యవహారశైలి చూస్తుంటే ఆ డైలాగ్‌కు నిదర్శనమనిపిస్తోంది. సీట్ల సర్దుబాటు సందర్భంగా తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీల మధ్య విబేధాలు వస్తాయని ఫలితంగా చాలా అధికార పార్టీకి చెందిన నాయకులు, అభిమానులు భావించారు. కాని అందుకు విరుద్ధంగా సృద్భావ వాతావరణంలో సీట్ల సర్దుబాటు జరిగింది. ఈ విషయంలో జనసేన నేత పవన్ కళ్యాన్ కీలకంగా వ్యవహరించారనడంలో ఎటువంటి సందేహం లేదు. అంతేకాకుండా సర్దుబాటులో కీలకపాత్ర వహించడం ద్వారా జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందారు. బేతళ కథలలో వెనక్కి తిరిగి చూస్తే నీ తల వెయ్యి ముక్కలవుతుందనే చెబుతుంటారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీతో పొత్తు చెడకొట్టాలనే ఆలోచనతో 'కులాన్ని అడ్డుపెట్టుకొని' 50ః60 స్థానాలు డిమాండ్ చేయాలి. మొదటి రెండున్నర యేళ్ల ముఖ్యమంత్రి పదవి అడగండి, 24 సీట్ల కోసం కులాన్ని తాకట్టు పెడతారా? అంటూ వృద్ధ నాయకులు, అడుగుజారిన నేతలు ఎన్నో వ్యాఖ్యానాలను లెక్క




చేయకుండా, ఎవరి మాటల ప్రభావానికి గురికాకుండా పరిణితితో వ్యవహరించారు. తన బలం ఏమిటో తన బలహీనత ఏమిటో తెలిసిన నాయకుడు. పవన్ కులనేతల ఎవరి సలహా అడగలేదు. అయినా పిలవని పేరంటానికి వెళ్లినట్టుగా ఇప్పుడు అన్ని సీట్లు కావాలి. ఇన్ని సీట్లు కావాలని సలహా చెప్పిన ఈ వృద్ధ నేతలు గత ఎన్నికలలో జనసేన పార్టీ వ్యక్తిగతంగా పోటీ చేసినప్పుడు ఈ నేతలెవ్వరూ పవన్ కళ్యాణ్‌కు ఓటు వేయమని చెప్పలేదు. ఇక్కడ అప్రస్తుతమైనా ఒక విషయం ప్రస్తావించక తప్పదు. పవన్ కళ్యాణ్ సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించి, ఎన్నికలలో 18 స్థానాలలో విజయం సాధించడం, గణనీయమైన ఓటింగ్ శాతం పొందినప్పటికీ పార్టీని కొనసాగించలేకపోయారు. కానీ, పవన్ గత ఎన్నికల్లో తాను పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోవడమే కాకుండా పార్టీ నుంచి గెలిచిన ఒక్క ఎమ్మెల్యే కూడా ఫిరాయించి అధికార పార్టీలో చేరాడు. జనసేన పార్టీ పని అయిపోయిందని వృద్ధ నాయకులు ప్రచారం చేశారు. అధికార పార్టీకి చెందిన కొంత మంది చివరకు ఆయన సినిమాలు విడుదల కాకుండా రాజకీయం చేశారు. ఇటువంటి అనేక ఒత్తిడులను తట్టుకొని ధైర్యంగా నిలబడటమే కాకుండా పార్టీ, పార్టీ కార్యకర్తలు, లక్షలాదిమంది అభిమానులను నిలుపుకోవడమే కాకుండా నేడు రాష్ట్ర, జాతీయ రాజకీయాలలో కీలకంగా మారారు.అధికారం లేకుండా ఒక రాజకీయ పార్టీని దాదాపు 10 సంవత్సరాల పాటు నిలబెట్టడం సామాన్య విషయంకాదు. సినిమాల ద్వారా తాను సంపాదించిన సొంత నిధులతో పార్టీని నిలిపిన ఘనత కూడా పవన్‌కు దక్కుతుంది.బడుగు ప్రజల ఆరోగ్య సమస్యల మీద, సురక్షిత మంచినీటి సదుపాయం కోసం ప్రజాక్షేత్రం పోరాటం చేయడం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడం ద్వారా పార్టీ ఉనికిని కాపాడగలిగారు. దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులుగా లేదా మంత్రులుగా పదవులు నిర్వహిస్తున్న నేతలలో అత్యధికులు రాజకీయ వారసత్వంతో వచ్చినవారే.ఇతరులతోపోల్చుకుంటే రాజకీయ వారసత్వంఅంటే ముఖ్యమంత్రులు, మంత్రుల కొడుకులకి రాజకీయ ప్రవేశం సులభంగా జరుగుతుంది. ఉత్తరప్రదేశ్‌లో యాదవ్ కానీ, ఆంధ్రాలో జగన్ మోహన్‌రెడ్డి, తమిళనాడులో స్టాలిన్ వంటి నేతల తండ్రులు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులుగా పనిచేశారు. కానీ పవన్ కళ్యాణ్‌కు ఎటువంటి రాజకీయ వారసత్వంలేదు. కానీ నేడు పార్టీ మధ్య పొత్తుకుదర్చడంలో కీలకపాత్ర వహించే స్థాయికి స్వయం కృషితో తన ఇమేజ్‌ను పెంచుకున్నారు. ●

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంచే ఎన్నికలేనా?



యేచన్ చంద్రశేఖర్

భారత్, అమెరికా సహా ఈ ప్రపంచం మొత్తంలో సగం జనాభా గల 50 కంటే ఎక్కువ దేశాలలో 2024లో ఎన్నికలు జరగబోతుండడం విశేషం. భారత ఎన్నికల కమిషన్ సమాచారం ప్రకారం 2019 సార్వత్రిక ఎన్నికల నాటికి అర్హులైన నమోదిత ఓటర్ల సంఖ్య 89.6 కోట్లు కాగా, జనవరి 1, 2024 నాటికి ఆ సంఖ్య 96.88 కోట్లకు చేరుకుంది. మార్చి 10, 2024 నాటికి మొత్తం నమోదిత ఓటర్లలో 81,87,999 మంది 85 సంవత్సరాలు పైబడిన వయోజనులు కాగా 2,18,442 మంది 100 సంవత్సరాలు పైబడిన వృద్ధులు ఉండడం విశేషం. లోక్‌సభకు 2019లో జరిగిన ఎన్నికలలో యువతరం, విద్యావంతులు, మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనడంతోపాటు పోటీ చేయడం కూడా విశేషం. తత్ఫలితంగా ఈసారి లోక్‌సభలో మహిళా పార్లమెంటేరియన్ల సంఖ్యాబలం 15 శాతానికి పెరిగింది. ఈ ఎన్నికలలో మొత్తం 543 స్థానాలకుగాను దాదాపు 8వేలమంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ 303 స్థానాలు గెలుచుకుంది. భారతదేశ చరిత్రలో అత్యధికంగా ఈ సార్వత్రిక ఎన్నికలలో 67.4 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే కాక మొట్టమొదటిసారిగా స్త్రీ, పురుష ఓటర్ల నిష్పత్తి దాదాపు సమానమయింది. 17వ లోక్‌సభను భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొనవచ్చు. 17వ లోక్‌సభగతంతో పోలిస్తే అతి తక్కువ సంఖ్యలో 274 సార్లు సమావేశమైనప్పటికీ సభ్యుల హాజరు, ప్రశ్నోత్తరాల సమయం, శాసనసభ కార్యకలాపాల పరంగా చెప్పుకోదగ్గ పరిణతి సాధించింది. ప్రత్యేకించి ఈ లోక్‌సభలో సగానికిపైగా సభ్యుల వయస్సు 60 ఏళ్ల కంటే తక్కువ కావడంతోపాటు మొత్తం సభ్యుల సంఖ్యలో 15 శాతం మంది మహిళా ప్రతినిధులు కావడం మహిళా సాధికారత కోణంలో హర్షించదగ్గ పరిణామం. కొవిడ్–19 మహమ్మారి వంటి సవాళ్లు ఉన్నప్పటికీ 17వ లోక్‌సభలో సభ్యుల హాజరు 79 శాతానికి చేరుకోవడం



సంతోషదాయకమైన విషయం. ప్రత్యేకించి 2019, 2023 సమావేశాలలో సభ్యులు అంకిత భావాన్ని ప్రదర్శిస్తూ అత్యధిక సంఖ్యలో హాజరు కావడం గమనార్హం. మొత్తం సభ్యులలో 277 మంది మొదటిసారి లోక్‌సభకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు కావడం మరో విశేషం. మహారాష్ట్ర నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపిలు సగటున ప్రతి ఒక్కరు దాదాపు 370 ప్రశ్నలు సంధించగా 60 ఏళ్లలోపు ప్రజాప్రతినిధులు, సీనియర్ సభ్యుల కంటే ఎక్కువ ప్రశ్నలు సంధించి తమ ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుకున్నారు. భారత్‌లో జరిగే 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రజాస్వామ్య చరిత్రలో నిర్వహింపబడుతున్న అతిపెద్దవిగా అభివర్ణించవచ్చు. ఈ ఎన్నికలు అమెరికాను మించిపోవడమే కాదు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనవి. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 90 కోట్ల అర్హులైన ఓటర్లను ఆకర్షించడానికి వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు 8.7 బిలియన్ల అమెరికా డాటర్లను వెచ్చించారంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ ఎన్నికలలో 673 పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 8,054 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సమయంలో ఓట్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా తరలిస్తున్న దాదాపు రూ. 3,100 కోట్ల విలువగల మద్యం, నగదు, బంగారం, మత్తుపదార్థాలు వగైరాలను ఎన్నికల సంఘం జప్తు చేయడం విస్మయం కలిగిస్తుంది. స్వామి వివేకానంద చెప్పినట్లు దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న 30 సంవత్సరాల లోపు యువత దేశాభివృద్ధి కోసం నైరాశ్యం వీడి నడుం బిగించి తాము చైతన్యవంతులై ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చి చట్టసభలలో అర్థవంతమైన చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగేలా చూసి ప్రజలకు పారదర్శకమైన, నీతివంతమైన సుపరిపాలనను అందించడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించి మొదటిసారి 17వ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న 277 సభ్యుల ద్వారా ఈ అంశానికి బలం చేకూరినట్లయింది. ఇదే స్ఫూర్తితో 2024 లోక్‌సభ ఎన్నికలలో కూడా సమాజ శ్రేయస్సును దేశాభివృద్ధిని కాంక్షించే విద్యావంతులైన యువకులు, సచ్ఛీలురు ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రపంచవ్యాప్తంగా 1960 దశకం చివరి వరకు 77 శాతం పైగా పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 2010 తర్వాత సగటుఓటింగ్ శాతం 67 కంటే తక్కువకు చేరడం గమనార్హం. ఓటర్లను నాయకులు తమ అందలానికి ఎక్కించే సాధనాలుగా కాక ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవచూపి వారికి మానసికంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసినప్పుడు మాత్రమే ఓటర్లలో ఉదాసీనత తగ్గి నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లడంతోపాటు ఓటింగ్ శాతంలో వృద్ధినమోదవుతుంది. ●

# కాంగ్రెస్ రెబెల్స్‌కు హిమాచల్ ఉప ఎన్నికల్లో బిజెపి టికెట్లు

## ఆరు స్థానాలకు ఉప ఎన్నిక: చీఫ్ ఎలక్టోరల్ అధికారి

**సిమ్లా, మార్చి 26:** లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలే ఇపుడు బిజెపి అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు. జూన్ ఒకటవ తేదీ జరిగే పోలింగ్‌లో ఈ ఆరు స్థానాలకు ఉప ఎన్నిక జరుగుతుందని చీఫ్ ఎలక్టోరల్ అధికారి మనీష్‌గార్గ్ వెల్లడించారు. హిమాచల్‌లో నాలుగు లోక్‌సభ స్థానాలున్నాయి. హమీ ర్‌పూర్, మండి,సిమ్లా, కాంగ్రాస్థానాలకు లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. బిజెపి 2019లో ఈ నాలుగు స్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత ముఖ్యమంత్రి వీరభద్రసింగ్‌సతీమణి ప్రతిభాసింగ్ తర్వాతజరిగిన ఉప ఎన్నికలో బిజెపినుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుచుకున్నారు. 2021లో జరిగిన ఈ ఉప ఎన్నికలో మాజీ సీఎం సతీమణి గెలుచుకున్నారు. నాటి ఎంపి రామ్‌స్వరూప్‌శర్మ చనిపోవడంతో ఆయన స్థానం భర్తీకోసం ఉప ఎన్నిక నిర్వహించారు. ఇపుడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తిరుగుబాటుచేసి రాజీనామాచేసి బిజెపిలో చేరిన ఎమెల్యేలు ఆరుగురికీ టికెట్లు ఇచ్చింది. హమీర్‌పూం స్థానంనుంచి కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ పోటీలో ఉన్నారు. నాలుగుసార్లు ఈస్థానంనుంచి ఆయన పోటీచేసి గెలిచారు. 2008లో వచ్చిన ఉప ఎన్నికతో



సహా అన్నింటా కేంద్ర మంత్రి గెలవడం విశేషం. ఇప్పటికే ఆయన నియోజకవర్గంలోవిస్తృత ప్రచారంనిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి సుఖ్వీం దర్‌సింగ్ సుఖుప్రాతినిధ్యం వహిస్తున్న నాదౌన్ ణియోజకవర్గం కూడా ఆయన పరిధిలోనే ఉంది. అలాగే డిప్యూటి సిఎం ముకేష్ అగ్నిహోత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హరోలి కూడా కేంద్ర మంత్రి లోక్‌సభ నియోజకవర్గంలోనే ఉన్నాయి. అయితే తిరుగుబాటుచేసిన ఆరుగురిలో ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసింది. హమీర్‌పూర్ స్థానం పరిధిలోని ఎమ్మెల్యేలే వీరంతా. సిమ్లానుంచి బిజెపి మళ్లీ ప్రస్తుత ఎంపి సురేష్ కశ్యప్‌పై నమ్మకం పెంచుకుంది. ప్రతిపక్ష నాయకుడు మాజీ సిఎం జైరామ్‌ఠాకూర్ మాట్లాడుతూ మండి, కాంగ్రా లోక్‌సభస్థానాలకు అభ్యర్థులను ప్రకటించవ నున్నట్లు తెలిపారు. అప్పుడు సమీకరణలు మరింతగా బిజెపికి సానుకూలం అవుతాయని ఆయన అంచనా వేసారు. కాంగ్రెస్‌పార్టీపరంగా చూస్తే ఇపుడు అంతర్గత సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. లోక్‌సభ స్థానాలకు ఇప్పటికీ పేర్లు ప్రకటించలేదు. అలాగే ఆరు అసెంబ్లీ స్థానాల్లో కూడా అభ్యర్థులనుప్రకటించాలి. ధర్మశాల, సుజాన్‌పూర్, లాహౌల్, స్పిటి, బర్సార్, గాగ్రెట్, కుత్లేహార్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. సుధీర్‌శర్మ, రాజేంద్రరాణా, రవిఠాకూర్, దేవేందర్ భుట్టో, ఇంద్రదత్ లఖన్‌పాల్,చైతన్య శర్మలు అనర్హత వేటు పడటంతో వీటికి ఉప ఎన్నికలు అనివార్యం అయ్యాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పరిధిలో పార్టీ విప్‌ను ధిక్కరించిన ప్రజాప్రతినిధులపై వేటు వేసే అవకాశం ఉంది. విప్ ఆదేశాలను ధిక్కరించి అధికార పార్టీకి కాకుండా విపక్షాలకు ఓటువేస్తే వారిపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకుంటారు. అంతకుముందు ఈఎమ్మెల్యేలంతా కూడా రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటువేసారు. దీనితో వారిపై అనర్హత వేటుపడింది. ఇపుడు సభలో మొత్తం సభ్యుల సంఖ్య 68 నుంచి 62కు పడిపోయింది. ఈ సంఖానయబలంలో అధికార కాంగ్రెస్ పార్టీ 40 నుంచి 34కి చేరింది. అనర్హత వేటు పడిన ఎమ్మెల్యేలకు బిజెపి టికెట్లు ఇస్తుందా అన్న అంశంపై మాజీ సీఎం జైరామ్‌ఠాకూర్‌మాట్లాడుతూ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని దాటవదేసారు. ఆరుగురు కాంగ్రెస్ రెబెల్ ఎమ్మెల్యేలు తమ అనర్హత వేటుపై సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. వీరి పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, దీపాంకర్ దత్తాల బెంచ్ విచారిస్తుంది. వీరి పిటిషన్‌లో ఎమ్మెల్యేలు ప్రతివాదులుగా స్పీకర్ కుల్దీప్‌సింగ్ పఠానియా, రాష్ట్రపార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హర్షవర్ధన్ చౌహాన్ మరికొందరిని ప్రతివాదులుగా చేర్చారు. సహజన్యాయ సూత్రాలకు విరుద్ధంగా స్పీకర్ వ్యవహరించారని, తమకు వివరణ ఇచ్చేందుకు అవకాశం కూడా ఇవ్వకుండా వేటువేసారని వాదించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఏ ప్రజాప్రతినిధి అయినా సరే తన పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామాచేయవచ్చు. కానీ సభలో వోటింగ్‌కు హాజరుకాకపోవడం, వోటింగ్ అధికార పార్టీకి విరుద్ధంగా వేయడం వంటివే కాకుండా ఆతడు ప్రాతినిధ్యం వహించే పార్టీ ఇచ్చిన మార్గదర్శకాలకు తిలోదకాలిస్తే ఆ ప్రజాప్రతినిధిపై క్రమశిక్షణ వేటు వేసే అవకాశం ఉంది.

# ఇడి కస్టడీ నుంచి కేజ్రీవాల్ రెండో ఆదేశం



**న్యూఢిల్లీ, మార్చి 26:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉన్నారు. అయితే అక్కడి నుంచే ఆయన పాలన సాగిస్తుండడం చర్చనీయాంశమైంది. కస్టడీ నుంచి ఆయన ఇచ్చిన ఆదేశాలపై ఈడీ దర్యాప్తు చేపట్టగా, ఇదే సమయంలో తాజాగా సిఎం మరోసారి ఉత్తర్వులు జారీచేయడం విశేషం. మంగళవారం ఉదయం లాకప్ నుంచి కేజ్రీవాల్ రెండో ఆదేశాలు జారీచేసినట్లు ఆప్ నేత, ఢిల్లీ ఆరోగ్యమంత్రి సౌరభ్ భగద్వాజ్ వెల్లడించారు. మొహల్లా క్లినిక్‌లలో ఉచిత ఔషధాల కొరత ఉండకుండా చూసుకోవాలని సిఎం ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఆరోగ్య మంత్రి తెలిపారు. 'కస్టడీలో ఉన్నప్పటికీ సిఎం ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచిస్తున్నారు' అని పేర్కొన్నారు. ఇటీవల ఆయన నీటి సమస్య నివారణ కోసం సహచర మంత్రి ఆతిశీకి నోట్ ద్వారా ఉత్తర్వులిచ్చిన విషయం విదితమే. దీన్ని ఈడీ తీవ్రంగా పరిగణించింది. కస్టడీ సమయంలో ప్రధాన కార్యాలయంలో ఉన్న కేజ్రీవాల్‌కు కంప్యూటర్ లేదా కాగితాలను తాము సమకూర్చలేదని దర్యాప్తు సంస్థ చెబుతోంది. ఆదేశాలు బయటకు ఎలా వెళ్లాయో తెలుసుకొనేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై అతిశీని ప్రశ్నించే అవకాశముందు. ఇదిలా ఉండగా, కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళనలను తీవ్రం చేసింది. మంగళవారం ప్రధాని మోడీ నివాసం ముట్టడికి పిలుపునిచ్చింది. దీనికి అనుమతి ఇవ్వని పోలీసులు ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాని నివాసం వద్ద భారీగా బలగాలను మోహరించారు. ఈ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. లోక్ కల్యాణ్ మార్గ్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారు. పిఎం నివాసానికి వెళ్లే రహదారుల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. మద్యం విధానానికి సంబంధించిన కేసులో మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ గురువారం మార్చి 28 వరకు కోర్టు ఆయనకు కస్టడీ విధించింది.

# ప్రపంచ కుబేరుల్లో ట్రంప్

## భారీ జరిమానా విధింపులో కోర్టులో ఊరట

**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కాలం ఒక్కసారిగా కలిసొచ్చింది. ఆయనకు భారీ జరిమానా విధింపు విషయంలో పైకోర్టులో ఊరట లభించింది. అదే సమయంలో కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆయన కంపెనీ డీల్ ఒకటి పూర్తయింది. ఫలితంగా ఆయన ఆస్తుల విలువ భారీగా పెరిగింది. దీంతో బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లోని తొలి 500మంది సంపన్నుల జాబితాలో ఆయన స్థానం దక్కించుకొన్నారు. తాజాగా అంచనాల ప్రకారం ట్రంప్ సంపద విలువ 4 బిలియన్ డాలర్లు అంటే రూ.33వేల కోట్లు పెరిగి 6.5 బిలియన్ డాలర్లకు చేరింది. తన సంపద గురించి గతంలో అసత్యాలు చెప్పిన కేసులో దిగువ కోర్టు విధించిన రూ.3,788 కోట్ల భారీ జరిమానాను నిలిపివేయాలని కోరుతూ రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ అప్పీల్స్ కోర్టును ఇటీవల ఆశ్రయించారు. అయితే దిగువ కోర్టు ఉత్తర్వు అమలు కాకుండా నిలిపివేయడానికి అప్పీల్స్ న్యాయస్థానం ఓ షరతు విధించింది. పది రోజుల్లో





రూ.1,460 కోట్లను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మొత్తాన్ని జమ చేసినట్లయితే రూ.3,788 కోట్లను వసూలు చేయకుండా నిలుపుదల ఉత్తర్వులు జారీచేస్తామని తెలిపింది. అదే సమయంలో ట్రంప్‌నకు చెందిన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్' సంస్థ డిజిటల్ వరల్డ్ అక్విజేషన్ కార్ప్‌తో విలీనం ప్రక్రియ పూర్తయింది. ఇది దాదాపు 29 నెలలుగా సాగుతూ వస్తోంది. మార్కెట్లో డిడబ్ల్యూఎసి షేర్లు ఒకేసారి 35శాతానికిపైగా ర్యాలీ చేశాయి. దీంతో ట్రంప్ సంపద కూడా భారీగా పెరిగి 6.5బిలియన్ డాలర్లకు చేరినట్లు సిఎన్‌బిసి పేర్కొంది.

# లడక్ రాష్ట్ర హోదాకోసం 21 రోజులుగా నిరవధిక దీక్ష!

## ఉప్పకలిపిన మంచినీరే ఆహారంగా సోనమ్ వాంగ్చుక్ నిరసన





**శ్రీనగర్, మార్చి 26:** హిమాలయన్‌పర్వతశ్రేణుల్లోని కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న లడక్‌కు వెంటనే రాష్ట్రహోదా కల్పించి రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని కోరుతూ నిరవధిక నిరాహారదీక్షచేస్తున్న నాయకుడు సోనమ్‌వాంగ్చుక్ దీక్ష నేటికి 21 రోజులకు చేరింది. తాను ఇప్పటివరకూ 21రోజులనుంచి చేస్తున్నానని, కేవలం మంచినీరు, ఉప్పు కలిపిన నీటితోనే కొనసాగిస్తున్నట్లు వాంగ్చుక్ చెప్పారు. అంతేకాకుండా తనతోపాటు మరో 350 మందికిపైగా దీక్షకు మద్దతిస్తూ వారుసైతం నిరాహార దీక్షల్లో పాల్గొంటున్నారని, కేంద్రం తక్షణమే స్పందించి తమ హక్కులను పరిరక్షించి రాష్ట్రహోదా కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు మైనస్‌పది డిగ్రీలసెల్సియస్‌కు పడిపోయినా తాము దీక్షలు ఆపడం లేదని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రాష్ట్రహోదా కల్పించాలని వాంగ్చుక్ కోరారు. కేవలం రాజకీయ నాయకులుగా కాకుండా నిపుణులైన దౌత్యవేత్తలుగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాలు తమ సమస్యను పరిశీలించి అర్ధంచేసుకోవాలని ఆయన కోరారు. దూరదృష్టితో వ్యవహరించాలనికూడా ఆయన సూచించారు. ఈసారి లడక్‌ప్రజలు కూడా ఎంతో ఆలోచించి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని దేశ పరిస్థితులను పరిగణనలోనికి తీసకుని ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కేంద్రపాలితప్రాంతంలో ఒకే ఒక్క లోక్‌సభ స్థానం ఉంది. మే 20వ తేదీ పోలింగ్ నిర్వహిస్తారు. ఈనెల 6వ తేదీనుంచే వాంగ్చుక్ నిరవధిక దీక్షనుప్రారంభించారు. కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, లడక్ ఉద్యమప్రతినిధులతో జరిగిన చర్చలు విఫలం కావడంతో సోనమ్ నిరవధిక దీక్షకు పూనుకున్నారు. లేహ్, కార్గిల్ రెండు జిల్లాలోపరిధిలో లడక్ ఉంటుంది. జమ్ము కాశ్మీర్ ప్రత్యేకప్రతిపత్తిని రద్దుచేసి 370వ అధికరణాన్ని రద్దుచేసిన కేంద్రం ఈప్రాంతాన్ని అసెంబ్లీలేని కేంద్రపాలితప్రాంతంగా ప్రకటించింది. లెఫ్టినెంట్‌గవర్నర్ పాలనకిందకు వస్తుంది. లేహ్‌ప్రాంతం మొత్తం బౌద్ధుల ప్రభావం ఎక్కువ ఉంటుంది. అలాగే కార్గిల్‌లో ముస్లింల ఓటుబ్యాంకు ఎక్కువ. ఈ రెండుప్రాంతాలు కూడా లేహ్, కార్గ్ డెమొక్రటిక్ అలయన్స్ ఆధ్వర్యంలో రాష్ట్రహోదాకు ఉద్యమం ప్రారంభిం చాయి. అలాగే ఈప్రాంతంలో ఎక్కువగా ఉన్న గిరిజనుల హక్కులను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని వాంగ్చుక్ డిమాండ్ చేస్తున్నారు. ఈరెండుప్రాంతాల్లో రాష్ట్రహోదా కోసం నిరాహార దీక్షలు నిరసనలు పెరిగాయి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్; కార్గిల్ స్వయంప్రతిపత్తి హిమాలయ మండలి కౌన్సిలర్లు కూడా ఈ దీక్షల్లో పాల్గొంటున్నారు. మేం మా హక్కులకోసం మాత్రమే పోరాడుతున్నామని, మా సమిష్టిపోరాటం ఆగదని, రాజ్యాంగంలో ఆరో షెడ్యూలులో చేర్చేంతవరకూ కొనసాగుతుందని కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ నాయకుడు సజ్జద్ కార్గిల్‌చెప్పారు.

# బిజెపిలో చేరనున్న అసోం పిసిసి చీఫ్!

## సిఎం హిమంతబిశ్వశర్మ సంచలనం



**గువాహతి, మార్చి 26:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ భూపేన్‌కుమార్ బోరా బిజెపిలో చేరేందుకు సిద్ధం అవుతున్నారని ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ స్వయంగా ప్రకటించారు. వచ్చే ఏడాది తొలినాళ్లలోనే పార్టీ చీఫ్ భూపేన్‌కుమార్ బోరా కాషాయం పార్టీలోచేరతారని చెపుతున్నారు. అయితే బోరా మాత్రం ముఖ్యమంత్రి ప్రకటనను తీవ్రంగా ఖండించారు. శర్మ మైండ్‌గేమ్స్ ఆడుతున్నారని, వాస్తవ సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఇలాంటి తప్పుడుప్రకటనలు ఇస్తున్నారని ఆరోపించారు. అయితే హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ శతాధిక వర్ష పార్టీ బిజెపికి ఫిక్సెడ్ డిపాజిట్ లాంటిదనం, బిజెపికి అవసరం అయినప్పుడల్లా సభ్యులను విత్‌డ్రా చేసుకుంటూ వస్తుందని అన్నారు. జనవరి లేదా ఫిబ్రవరి వచ్చే ఏడాదిలో భూపేన్‌బోరా తమ బిజెపిలో చేరతారని, ఆయన కోసం రెండు నియోజకవర్గాలను కూడా సిద్ధంచేసామని అన్నారు. అయితే ఆ రెండింటిపేర్లు ఇపుడు చెప్పలేనన్నారు. బిజెపిసోనిత్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి రంజిత్ దత్తా నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ తమకు ఫిక్సెడ్ డిపాజిట్ లాంటిదని, ఎప్పుడు అవసరం అయినా వారినుంచి తాము సభ్యులను తెచ్చుకుంటామని అన్నారు. ఎవరో కొందరు మాత్రం మినహాయిస్తే మిగిలినవారంతా తమ వారేనని బిజెపి సీఎం ఛలోక్తులు విసిరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే రాహుల్‌కు ఓటు వేసినట్లని, బిజెపికి ఓటువేసే ప్రధాని మోడీకి ఓటు వేసినట్లని హిమంత బిశ్వశర్మ అన్నారు. ఎవరైతే మోడీని ప్రేమిస్తారో, భారత్‌ను విశ్వగురుగా నిలిపేందుకు కృషిచేస్తారో వారు బిజెపికి ఓటువేస్తారని అన్నారు. రాహుల్ గాంధీ భవిష్యత్తు చీకటి అవుతున్నదని, ఆయన అనుయాయుల భవిష్యత్తుకూడా చీకటి మయం అవుతున్నదన్నారు. సోనిట్‌పూర్‌లోని కాంగ్రెస్ అభ్యర్థికూడా బిజెపిలో చేరిపోతారని ఆయన జోస్యం చెప్పారు. మొత్తం 14 స్థానాల్లో బిజెపి 11 స్థానాల్లోపోటీచేస్తోంది. రెండుసీట్లు ఎజిపి, మరోటి యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్‌కు కేటా యించింది. ప్రస్తుత లోక్‌సభలో బిజెపికి అస్సాంనుండి తొమ్మిది మంది ఎంపిలున్నారు. మిత్రపక్షాలు మాత్రం ఎవ్వరూ ఎంపిక కాలేదు.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి, ఐదుగురు చైనీయుల మృతి

**ఇస్లామాబాద్, మార్చి 26:** పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పక్తుంక్వా ప్రావిన్స్‌లో చోటు చేసుకున్న ఈ ఆత్మాహుతి దాడిలో ఆరుగురు మృత్యువాత పడ్డారు. మరణించిన వారిలో ఐదుగురు చైనా జాతీయులు ఉన్నారు. ఇస్లామాబాద్ నుంచి దసు ప్రాంతంలోని తమ క్యాంపునకు చైనా ఇంజనీర్ల బృందం వెళుతుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పంక్తుంక్వా ప్రావిన్స్‌లోని బ్రిషమ్ తెహ్సిల్ వద్ద చైనా ఇంజనీర్ల కాన్వాయ్ వెళుతుండగా, ఓ ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నిండి వాహనంతో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఐదుగురు చైనా ఇంజనీర్లు, వారి వాహనంగా ఉన్న ఓ పాకిస్తానీ జాతీయుడు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా పేలుడు ధాటికి చైనా ఇంజనీర్ల వాహనం రోడ్డుపై నుంచి పక్కనే ఓ గోతిలో ఎగిరిపడిందని, అనంతరం మంటల్లో చిక్కుకుందని పోలీసులు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడి ఘటనను పాకిస్తాన్ దేశాధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. చూఐనా పౌరులు మృతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ వ్యతిరేక శక్తులు ఎన్నటికీ పాకిస్తాన్-చైనా స్నేహాన్ని దెబ్బ తీయలేవని జర్దారీ ఉద్ఘాటించారు. ఈ ఆత్మాహుతి దాడి తమదే బాధ్యత అని ఇంకా ఏ ఉగ్రవాద సంస్థ కూడా ప్రకటన చేయలేదు.

# వరుణ్ గాంధీని పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నేత

**న్యూఢిల్లీ, మార్చి 26:** బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ ఆయనకు ఫిలిబిత్ నుంచి టిక్కెట్ నిరాకరించింది. ఆయన స్థానంలో ఉత్తర ప్రదేశ్ మంత్రి జితిన్ ప్రసాద్‌కు టిక్కెట్ కేటాయించింది. వరుణ్ గాంధీ కొన్నాళ్లుగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. దీంతో ఆయనకు బీజేపీ టిక్కెట్ దక్కలేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి మంగళవారం మాట్లాడుతూ వరుణ్ గాంధీ వస్తే తాము స్వాగతిస్తామన్నారు. ఆయన మూలాలు గాంధీ కుటుంబంతో ముడిపడి ఉండటం వల్లే బీజేపీ టిక్కెట్ నిరాకరించారు. 'వరుణ్ గాంధీ కాంగ్రెస్‌లోకి రావాలి. అప్పుడు మేం ఎంతో ఆనందిస్తాం. అతను చదువుకున్న వ్యక్తి. అలాగే క్లీన్ ఇమేజ్ ఉంది. కానీ గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తి కాబట్టి బీజేపీ టిక్కెట్ నిరాక




రించింది.అందుకే అతను రావాలని నేను భావిస్తున్నాను' అని అధిర్ రంజన్ అన్నారు. ఫిలిబిత్ నుంచి వరుణ్‌గాంధీ 2009, 2019లో విజయం సాధించారు.ఆయన రెండుసార్లు బీజేపీ నుంచే గెలిచారు. 1989లో మేనకా గాంధీ జనతాదళ్ నుంచి గెలిచారు.1991లో ఇక్కడ బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. ఆ తర్వాత 2004లో 2014లో మేనకాగాంధీ ఇక్కడి నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి గెలిచారు.

# ఇప్పటికిప్పుడు అసాంజేను అప్పగించలేం..

## వికీలీక్స్ వ్యవస్థాపకుడి కేసు విచారణలో లండన్ సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,మార్చి 26:** అమెరికా రక్షణరంగ రహస్యాలను లీక్‌చేసిన వికీలీక్స్ అధినేత జులియన్ అస్సాంజేను ఇప్పటికిప్పుడు అప్పగించలేమని బ్రిటన్ కోర్టులు ప్రకటించాయి. వికీలీక్స్ వ్యవస్థాపకుడు అస్సాంజేకు యుకె కోర్టు తన అప్పగింతపై అప్పీలుకు అవకాశం ఇచ్చింది. అమెరికా గత కొంతకాలంగా అసాంజేను తమకు అప్పగించాలని బ్రిటన్‌పై ఒత్తిడి తెస్తోంది. లండన్‌లోని రాయల్‌కోర్ట్స్ ఆఫ్ జస్టిస్ తన విచారణలో అసాంజేకు అప్పీలుచేసుకునే అవకాశం ఉందని, కొత్త విచారణ చేయాల్సి ఉంటుందని, అమెరికా అందుకు సంబంధించి సంతృప్తికరమైన హామీలు ఇచ్చేంతవరకూ కూడా అస్సాంజేకు అప్పీలు చేసుకనే అవకాశం ఉందని అన్నారు. అంతేకాకుండా అస్సాంజే చేసిన అప్పీలును కూడా సమగ్ర పరిశీలన చేస్తామన్నారు. మే 20వ తేదీ జరిగే విచారణలో అమెరికా ఇచ్చిన హామీలు సంతృప్తికరంగా ఉన్నాయా లేదా అన్నది పరిశీలన చేస్తామని కోర్టు ప్రకటించింది. అందువల్ల ఆయనకు అప్పీలుచేసుకనే అనుమతి ఇచ్చామని



ప్రకటించింది. దీనితో ఇప్పటికిప్పుడు అస్సాంజేను అమెరికాకు అప్పగించాల్సిన అవసరం లేదని కోర్టు ప్రకటించింది. అంతేకాకుండా అమెరికాకు మూడు వారాలు గడువు ఇస్తూ సంతృప్తికరమైన హామీలు ఇవ్వాలని సూచించింది. అమెరికా రాజ్యాంగంలోని మొట్టమొదటి అధికరణ సవరణను కూడా ఉటంకిస్తూ ఆతని జాతీయత ఆధారంగా విచారణచేయడం వీలు కాదని అమెరికా పౌరుడిగా ఆయనకు ఎలాంటి మరణశిక్షలు విధించే అవకాశం లేదు. ఇలాంటి హామీలు ఇవ్వనిపక్షంలో అస్సాంజేను నేరస్తునిగా అప్పగించలేమని యుకె కోర్టు ప్రకటించింది. అమెరికా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అత్యంత రహస్య పత్రాలను వికీలీక్స్ బహిర్గతంచేయడం దేశద్రోహం కిందకు వస్తుందని వాదించింది. దౌత్యపరమైన కీలక పత్రాలు, మిలిటరీ పత్రాలను బహిర్గతం చేయడం చట్టరీత్యా శిక్షార్హుడని పేర్కొంటున్నది. అయితే అస్సాంజే తానేమీ తప్పులుచేయలేదని తనపై రాజకీయంగా కక్షసాధింపునకు దిగుతున్నారని చెపుతున్నారు.

వికీలీక్స్ 2010లో అంత ర్జాతీయంగా సంచలనాలను నమోదుచేసింది. 2007 యుఎస్ హెలికాప్టర్ దాడిలో ఇద్దరు రాయిటర్స్ వార్తాసిబ్బంది మరికొందరు ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో చనిపోయిన సంఘటన కీలక అంశాలను బహిర్గతంచేసింది. దీనితో ఆగకుండా వందలాది అత్యంత రహస్య పత్రాలను కూడా లీక్‌చేసి వాషింగ్టన్ పాలకులకు నిద్రలేకుండాచేసింది. ఇదిలా ఉంటే అస్సాంజేను విడుదలచేయాలని వందలాదిమంది నిరసనకారులు లండన్‌లోని రాయల్‌కోర్టులవద్ద ప్రదర్శన చేసారు. నేటి నిర్ణయం ఎంతో ప్రయోజనకరం అవుతుందని అసాంజే సతీమణి స్టెల్లా అసాంజే పేర్కొన్నారు. అనారోగ్యతీవ్రత కారణంగా అస్సాంజే గత ఫిబ్రవరిలో జరిగిన రెండు సార్లు విచారణకు హాజరుకాలేదు.

# ఐసియులో గ్యాంగ్‌స్టర్ ముక్తార్ అన్సారీ

## జైలులో స్లోపాయిజన్ ఇచ్చారని సోదరుడి ఫిర్యాదు

**లక్నో, మార్చి 26:** గ్యాంగ్‌స్టర్‌గా రాజకీయాల్లోకి వచ్చిన ప్రముఖుడు ప్రజాప్రతినిధి ముక్తార్ అన్సారి అస్వస్థతకు లోనుకావడంతో బాండా జిల్లాలోని ఆసుపత్రిలో ఐసియులో చేర్చారు. ఆయన సోదరుడు ఘాజిపూర్ ఎంపి అఫ్జల్ అన్సారి మాట్లాడుతూ తన సోదరునికి జైలులో విషపదార్థాలు ఇచ్చారని, క్రమేపీ విషం చొచ్చుకునిపోయి మరణించేదిశగా అధికారులు ప్రయత్నిస్తున్నారని, ఇది మూడోసారి అని అన్నారు. అయితే వైద్యులు మాత్రం ఆయనకు కడుపులో నొప్పి వచ్చిందని, మలబద్ధకం సమస్యతో ఆయనకు గ్యాస్ పేరుకుని పొట్ట ఉబ్బిపోయిందని, దీనితో నొప్పి వచ్చి మాట్లాడటంలో కొంత సమస్యలు ఎదుర్కొనట్లు చెప్పారు. బాండాలోని మెడికల్‌కళాశాల ఆసుపత్రిలో ఆయనున్న చేర్చారు. ప్రస్తుతం చికిత్స జరుగుతున్నదని తెలిపారు. పొత్తికడుపులో నొప్పి వస్తుందన్న సమస్యపై ముక్తార్ అన్సారీ ఆసుపత్రిలోచేరారన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ముక్తార్ ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే గానే ఉన్నారు. మావుసదర్ స్థానంనుంచి ఎన్నికవుతూ విచ్చన ఆయన ప్రస్తుతం జైలులో ఉన్నారు. 2005 నుంచి ఇప్పటివరకూ యూపి, పంజాబ్‌లలో అన్సారిపై 60కిపైగా క్రిమినల్‌కేసులు ఉన్నాయి. ఎనిమిదిక ఏసుల్లో ఆయనకు శిక్షపడింది. యుపిలోని వివిధకోర్టుల్లో ఈశిక్ష పడటంతో ప్రస్తుతం బాందాజైలులో ఉన్నారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు విడుదలచేసిన మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లు 66 మందిలో ముక్తార్ అన్సారీపేరు కూడా ఉంది. అన్సారీని బోగస్ ఎన్‌కౌంటర్‌లోనే పోలీసులు మట్టుబెట్టేప్రమాదం ఉందని ఆయన కుటుంబ సభ్యులు కూడా ఆరోపించారు. ఆయన తినే ఆహారంలో విషం కలుపుతున్నారరని, 40 రోజులక్రితమే ఒకసారి ఇచ్చారని, మళ్లీ రెం



డోసారి గత ఏడాది మార్చిలో ఇచ్చారని ఆయన కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బారాబంకి కోర్టులో విచారణకు ముక్తార్ వర్చువల్ పద్ధతిలో హాజరయ్యారు. అప్పుడే ఆయన తరపు న్యాయవాది ఆతనికి స్లోపాయిజన్ ఇచ్చారని అందువల్లనే ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందని పిటిషన్ దాఖలుచేసారు. అన్సారి కుమారుడు ఉమర్ అన్సారికూడా రంజాన్‌దీక్షలో ఉన్నా తాను 900 కిలోమీటర్ల దూరంనుంచి వచ్చినా తన తండ్రిని కలిసేందుకు అనుమతించలేదని వాపోయాడు.

# సందేశ్‌కాలి బాధితురాలికి బెంగాల్ బసీర్హాట్ బిజెపి టికెట్

## అభ్యర్థి రేఖాపాత్రాతో సంభాషించిన ప్రధాని మోడీ

**బసీర్హట్,(బెంగాల్):** సందేశ్‌కాలి అల్లర్ల బాధితురాలికి బిజెపి బసీర్హాట్ టికెట్ ఇచ్చి పోటీకి దించింది. అంతేకాకుండాప్రధాని నరేంద్రమోడీ ఆమెతో నేరుగా సంభాషించి ఎన్నికల ఏర్పాట్లు ఎలా చేసుకుంటున్నారని సమీక్షించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. బెంగాల్‌లోని సందేశ్‌కాలి అల్లర్లకు సంబంధించి టిఎంసి నాయకుడు షేక్‌షాజహాన్‌కు పెట్టని కోటగా ఉంది. అలాంటి టిఎంసి సీనియర్‌ను జైలుకు పంపించిన ఘనత మీ సందేశ్‌కాలి బాధితులకే దక్కిందని, మీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎవ్వరికీ భయపడకుండా ముందుకు వెళ్లాలని సూచించారు. 2011నుంచి తాము ఇక్కడ ఓటు వేసుకునేస్థితిలో లేమని, అందువల్లనే ఈసారి మా ఓటుహక్కు వినియోగించకునేందుకు సరైన సెక్యూరిటీని ఇవ్వాలని ఆమె మోడీని కోరింది. రేఖాపాత్ర అనే సందేశ్‌కాలి బాధితురాలిని ప్రధానిమోడీ మీరు శక్తిస్వరూపమని సంభోదించారు. మాకు ప్రజలనుంచి మద్దతు ఉందని తాము కచ్చితంగా గెలుస్తామని రేఖాపాత్రా ధీమా వ్యక్తంచేసింది. మేం వెనుకబడిన తరగతులకు చెందినవారమని,



నాభర్త చెన్నైలో పనిచేసానతరని, ఈప్రాంత ప్రజలకు ఎంతోకొంత మేలుచేయాలన్న లక్ష్యంతో ఎన్నికల్లో పోటీకి అంగీకరించానని ఆమె మోడీకి వివరించింది. తాను పోటీచేస్తున్నట్లు తెలియగానే టిఎంసికి చెందిన కొందరు మహిళలు వచ్చి బెదిరించారని, అయితే ఆ తర్వాత వారంతా మళ్లీ టిఎంసి నేతల సూచనలమేరకే తాము వచ్చామని, మాకు ఎలాంటి శతృత్వం లేదని చెప్పారన్నారు. మేం ఎవ్వరికోసం అయినా పనిచేస్తామని రేఖాపాత్ర మోడీకి వివరించింది. రేఖాపాత్రకు బిజెపి టికెట్ ఇవ్వడంపై సందేశ్‌కాలిప్రజల స్పందన ఏమిటనిమోడీ ఆరాతీసారు. దీనిపై ఆమె స్పందిస్తూ మీరు మాకు మరో దేవుడని, మీరే మాకు రాముడని చెపుతూ మీ అండ ఉన్నంతకాలం మేం సందేశ్‌కాలి ప్రగతికి కృషిచేస్తామని చెప్పింది. దీనిపై మోడీ స్పందిస్తూ మీరు శక్తి స్వరూప అని ఎంతో శక్తివంతమైనా వారిని మీరు జైలుకు పంపించగలిగారని, మనం సమిష్టిగా మహిళలగౌరవం కోసం పోరాడదామని పిలుపునిచ్చారు. కేవలం బసీర్హాట్‌లోనే కాకుండా బెంగాల్‌మొత్తం మీకృషి అవసరమని మోడీ సూచించారు. ఈవిషయంలో నేను మీకు పూర్తి అండగా ఉంటానని ప్రధాని మోడీ ఆమెకు భరోసా ఇచ్చారు. టిఎంసి ప్రభుత్వం వల్ల ప్రజలు అసహనంగా ఉన్నారని, సందేశ్‌కాలి మహిళలు తమ వాణిని వినిపిస్తున్నారంటే మామూలు విషయం కాదని, బెంగాల్‌లోని నారీశక్తి ఈసారి మమ్మల్ని దీవిస్తుందని ప్రధానిమోడీ ఆమెకు అభయం ఇచ్చారు. సందేశ్‌కాలి నివాసితులపై భూ ఆక్రమణలు, దోపిడీ, లైంగిక వేధింపులు వంటివి టిఎంసి నేతలనుంచి ఎక్కువ ఎదుర్కొన్నామని, ఇవే అంశాలను ఈసారి ఎన్నికల్లో ప్రస్తావించి మరీ మహి ళల మద్దతు సాధిస్తామని రేఖాపాత్ర చెప్పింది.

# పంజాబ్‌లో ఒంటరి పోరుకు బిజెపి సిద్ధం: సునీలజాఖడ్

**చండీగఢ్, మార్చి 26:** పంజాబ్‌లో భారతీయ జనతా పార్టీ ఒంటరిపోరుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌జాఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జాఖర్ తెలిపారు. 400 లోక్‌సభ స్థానాల లక్ష్యంతో వివిధపార్టీలను కలుపుకుని ముందుకు సాగుతున్న బిజెపి పంజాబ్ రాష్ట్రంలో కీలక నిర్ణయం తీసుకుంది. తప్పకుండా దేశంలో 400 స్థానాల్లో గెలుస్తామని, ఇప్పటికే ప్రధానీ మోడీ తన ధీమాను వ్యక్తం చేశారు. పంజాబ్‌లోని 13స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనుంది. 2019లో బిజెపి ఎస్ఎడితో పొత్తు పెట్టుకున్నప్పటికీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయింది. కాగా 2020లో ఎస్ఎడి, బిజెపి సంబంధాలు తెగిపోయాయి. భవిష్యత్తులో కూడా ఆ పార్టీతో బిజెపి పొత్తు పెట్టుకునే అవకాశం లేదని జాఖర్ స్పష్టం చేశారు.

తెలంగాణ, కర్ణాటక ఎన్నికల నమూనాతో

# దేశవ్యాప్తంగా ప్రభావితం చేయనున్న కాంగ్రెస్

## మహాలక్ష్మి పథకానికి విస్తృతంగా ప్రశంసలు

## రాష్ట్రంలోని సంక్షేమ పథకాలపై పార్టీ మేధోమథనంలో సానుకూలత

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలలో విజయ దుందుభి మోగించడానికి కాంగ్రెస్ తెలంగాణ, కర్ణాటకల నమూనాను ఆచరించనున్నట్లు కనిపిస్తోంది. దేశవ్యాప్త ప్రచారానికి తెలంగాణ, కర్ణాటకలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య వాతావరణంలో కొనసాగుతున్న పాలన తీరుతెన్నులు వివరించి, ఢిల్లీ పీఠంపై పాగా వేయాలనుకుంటున్నది. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు ఆచరించే బిజెపిని ఎండగడుతూ కాంగ్రెస్ దిగువ, మధ్య తరగతి, సామాన్యుల సంక్షేమం, అభివృద్ధి అస్త్రంతోనే ఎన్నికల విజయాన్ని లక్ష్యంగా చేసుకుంది. గరీబీ హటావో ఇందిర నినాదం, నెహ్రూ భావాజాలం స్ఫూర్తితో మహిళలు, రైతులు, యువత సహా కీలకమైన ఓటరు జనాభాకు అనుగుణంగా పార్టీ 'పాంచ్ న్యాయ్' (ఐదు న్యాయాలు) పేరుతో విస్తృతమైన మేనిఫెస్టోను రూపొందించినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. తెలంగాణలో కొనసాగుతున్న సంక్షేమ కార్యక్రమాలకు సానుకూల స్పందన వస్తోందని కాంగ్రెస్ మేధావులు అభిప్రాయ పడుతున్నారు. మహాలక్ష్మి పథకం విస్తృతమైన ప్రశంసలు అందుకుంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి మూలస్తంభంగా పనిచేస్తుందని పార్టీ నాయకులు, మేనిఫెస్టో సమావేశంలో అభిప్రాయం వ్యక్తీకరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విజయవంతంగా అమలు చేయడం ద్వారా దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రజల్లో విశ్వాసం మరింత బలపడింది.

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం తెలంగాణ పాలకులు, ప్రజా సంఘాలకు పాలనలో భాగస్వామ్యం, ఆత్మగౌరవ పునర్నిర్మాణం, ఆర్థిక పునరుజ్జీవనం కోసం చేస్తున్న ప్రయత్నాలు ప్రాంతీయ సరిహద్దులు దాటి దేశ ప్రజలను ఆకర్షించేలా విస్తరిస్తున్నది. తెలంగాణ మోడల్ కావడంతో కాంగ్రెస్ మేనిఫెస్టో దేశ వ్యాప్తంగా గణనీయమైన దృష్టిని ఆకర్షించింది. వెనుకబడిన తరగతుల (బిసి) జనాభా గణన సామాజిక అసమతుల్యతను పరిష్కరిం చాలని కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం, ముఖ్యంగా కమ్యూనిటీ ఆధారిత రాజకీయాల ప్రాబల్యం కారణంగా పార్టీ అట్టడుగు వర్గాల నుంచి మద్ధతు పొందడంతో సహాయ పడుతుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు, గిరిజన వర్గాలకు అటవీ భూమి హక్కులు వంటి పథకాలను పునరుద్ధాటించడం ద్వారా సమాజంలోని ఈ వర్గాలలో తన మద్ధతు కూడ గట్టుకొని ఉన్నది.

'శాశ్వత రైతు రుణ మాఫీ కమిషన్' ఏర్పాటు మరియు పంట నష్టాలకు బీమా పరిహారం వేగవంతం చేయాలనే పార్టీ ప్రతిపాదనలు రైతు సంఘం నుంచి మద్ధతు పొందడం లక్ష్యంగా ఉన్నాయి. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయడం, గ్రామీణ ప్రాంతాలకు అతీతంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ వైఖరి ఆ పార్టీకి మరిన్ని సీట్లు గెలుచుకోవడంలో సహాయ పడుతుంది.

## ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్ర విచారణ జరిపించాలి

### దోషులు ఎంతటి వారైనా శిక్షించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోషులు ఎంతటి వారైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వెలుగుచూస్తున్న విషయాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయన్నారు. నాటి పీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి సమీపంలో ఇళ్లు అద్దెకు తీసుకొని ఆధునిక పరికరాలతో వారి ఇంట్లో ఏమీ మాట్లాడుకునేవారో రికార్డు చేశారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ముగ్గురు పోలీసులు ఉన్నతాధికారులు అరెస్టు కావడం.. ఇంటిలిజెన్స్ మాజీ చీఫ్ పేరు రావడం దారుణమన్నారు. నాటి అధికార పార్టీ తమ ప్రత్యర్థి పార్టీల ఫోన్‌లను ట్యాపింగ్ చేయిస్తుందనేది అందరికీ తెలిసిందేనని.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నాయకులందరినీ రాత్రికి రాత్రే ఎక్కడ ఉన్నా హౌజ్ అరెస్టులు చేసేవారని కూనంనేని గుర్తు చేశారు. అయితే నిఘా వ్యవహారం ఇంతా లోతుగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ఆందోళనకరమైనదని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఇజ్రాయెల్ సాఫ్ట్‌వేర్ పెగాసెస్‌తో రాజకీయ ప్రత్యర్థులు, జర్నలిస్టుల ఫోన్‌లు ట్యాపింగ్ చేయించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కూడా ఇదే బాటలో నడిచిందని స్పష్టమవుతుందని.. రాష్ట్రంలో ట్యాపింగ్ వ్యవహారం కేవలం పోలీసులు స్వంతంగా చేసింది కాదని, దీని వెనుక ఉన్న వ్యక్తులు, కారణాలపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం లోతుగా దర్యాప్తు చేయించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. గతంలో రాజకీయ అవసరాల కోసం ఫోన్ ట్యాపింగ్ చేసిన కేసులో నాటి కర్ణాటక ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే రాజీనామా చేయాల్సి వచ్చిందని కూనంనేని గుర్తు చేశారు. భవిష్యత్తులో రాజకీయ నాయకులు, ప్రత్యర్థులు, ప్రజాసంఘాలపై ఫోన్ ట్యాపింగ్ చేయకుండా వ్యవస్థలు సక్రమంగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కూనంనేని డిమాండ్ చేశారు.

## ఐదోరోజు ఎస్ఎస్‌సి పరీక్ష గంటన్నరే

### కొనసాగిన ఫిజికల్ సైన్స్ పరీక్ష

### 99.72 శాతం హాజరు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో భాగంగా ఐదవ రోజు సైన్స్ విభాగంలో ఫిజికల్ సైన్స్ పరీక్షను నిర్వహించారు. సైన్స్ పరీక్షను రెండు రోజులపాటు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం ఫిజికల్ సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. బయలాజికల్ సైన్స్ పరీక్షను నేడు(బుధవారం) ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు.

మంగళవారం జరిగిన పరీక్షలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదని.. ఏ ఒక్క అధికారిని విధుల నుంచి తప్పించలేదని ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు 2676 కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. ఐదవ రోజైన మంగళవారం జరిగిన పరీక్షలకు 99.72 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

## 11 జిల్లాల్లో తొలిసారి జిల్లా మహిళా హాస్టళ్లు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో తొలిసారిగా జిల్లా మహిళా హాస్టళ్లు అందు బాటులోకి రానున్నాయి. ఎక్కువ మంది మహిళలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రాయోజిత పథకం ప్రధాన మంత్రి ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ (పిఎం ఉష) కింద మహిళల కోసం రాష్ట్రంలోని 11 జిల్లా హాస్టళ్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ అధికారులతో జరిగిన ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని కామారెడ్డి, హన్మకొండ, కరీంనగర్, నల్లగొండ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, ఖమ్మం, సంగారెడ్డి, సిరిసిల్లా, మేడ్చల్ జిల్లాల్లో ఒక్కో మహిళా హాస్టళ్లను ప్రతిపాదించింది. సుమారు 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రానున్న ఒక్కో హాస్టళ్లలో దాదాపు 150 నుండి 200 మంది మహిళా విద్యార్థినులు ఉండేందుకు అవకాశం ఉంటుందని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

## ఇద్దరు విద్యుత్ డిఇల స్వచ్ఛంద పదవీవిరమణ

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణ ట్రాన్స్‌కోలో ఇద్దరు డివిజనల్ ఇంజనీర్లు స్వచ్ఛంద పదవీవిరమణకు దరఖాస్తు చేసుకున్నారు. 400 కెవి కన్‌స్ట్రక్షన్‌లో ఎలక్ట్రికల్ విభాగంలో డివిజన్ ఇంజినీరుగా పనిచేస్తున్న సిహెచ్ సత్యవాణి, మెట్రో జోన్‌లో ఎలక్ట్రికల్ విభాగంలో డివిజనల్ ఇంజనీరుగా పనిచేస్తున్న జె జ్యోతి స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 30వ తేదీ నుండి తాము విధుల్లోకి రాలేమని పేర్కొంటూ స్వచ్ఛంద పదవీవిరమణకు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో వాటిని ఆమోదిస్తూ ట్రాన్స్‌కో సిఎండి ఎస్ఏఎం రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు.

## దానం నాగేందర్‌పై అనర్హత కోసం సుప్రీంకు వెళ్తాం

### ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌లో చేరారని కెటిఆర్ మండిపాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గెలిపించిన ప్రజలను మోసం చేసి కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. మూడు నెలల్లోనే ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక వస్తుందని చెప్పారు. ఉప ఎన్నికలో బిఆర్ఎస్‌ను గెలిపించి, దానం నిర్ణయాన్ని తప్పని నిరూపిస్తారని అన్నారు. దానం నాగేందర్‌పై అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని, ఫిర్యాదుపై స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దానంను అనర్హుడిగా ప్రకటించాలని అన్నారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే దానంను అనర్హుడిగా ప్రకటించేలా చేస్తామని చెప్పారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రావడం, ఉండటం ముఖ్యం కాదని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండే నాయకుడే నిజమైన నాయకులవుతారని అన్నారు. ఓటు వేసిన కార్యకర్తలను దానం వెన్నుపోటు పొడిచారని, పార్టీ మారి ఆయన తప్పు చేశారని అన్నారు.

# భక్తులతో సామూహిక మృత్యుంజయ హోమం

### కొనసాగిన సనాతన వేదాంత జ్ఞానసభలు

### హాజరైన వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు



మాధవీలతను సన్మానించి అమ్మవారి త్రిశూలాన్ని అందజేస్తున్న మహిళలు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మార్చి 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ ఎస్‌పిఆర్-శ్రీలక్ష్మీ కన్వెన్షన్‌లో సద్గురు మళయాళస్వామి భక్తబృందం, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహా సభ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 98వ శ్రీసనాతన వేదాంత జ్ఞానసభలు రెండోరోజు మంగళవారం భక్తిశ్రద్ధలతో కొన సాగాయి. ఉదయం పరిపూర్ణానందస్వామీజీ భగవద్గీత అధ్యాయాల సామూహిక పారాయణం చేయగా దేవీఉపాసకుడు బ్రహ్మశ్రీ మురు కుంట్ల రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో భక్తులచే సామూహిక మృత్యుం జయ హోమం, ఆయుష్‌హోమం నిర వ్హించారు. జ్ఞానసభలకు వివిధ రాష్ట్రాల నుండి హాజరైన మఠాధిపతులు, పీఠాధిపతులు, మాతాజీలు సనాతన ధర్మంపై ఉపన్యాసాలు చేశారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రముఖ ఆధ్యాత్మికవక్త, హైదరాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి కొంపెల్ల మాధవీలత ఉపన్యసించారు. అనంతరం ఆమెను నిర్వాహకులు సన్మానించి అమ్మవారి త్రిశూలాన్ని జ్ఞాపికను అందజేశారు. సభల్లో పరిపూర్ణా నందస్వామీజీకి పలువురు భక్తులు తులాభారం వేశారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని కనుల పండు వగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు అమరవాది లక్ష్మీనారాయణ, సరూర్‌నగర్ మాజీ ఎంపిపి సామల రంగారెడ్డి, సూరిశెట్టి శ్రీని వాస్, వివిధ ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు, మఠాధిపతులు, జ్ఞాన మహాసభల అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్‌గుప్త, కృష్ణ ప్రసాద్, పాండు గుప్త, దయాకర్‌గుప్త, చంద్రశేఖర్‌రావు, నాగభూషణం, శివకుమార్, లింగా ప్రకాశ్, వెంకటేశ్ మేరు, వందలాది భక్తులు పాల్గొన్నారు.

# జిమ్‌లో కృత్రిమ కండల కోసం స్టెరాయిడ్ ఇంజక్షన్లు

### టాస్క్‌ఫోర్సుకు చిక్కిన ముగ్గురు నిందితులు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** జిమ్‌లో కసరత్తులకు వచ్చే యువకులకు కృత్రిమ కండల కోసం స్టెరాయిడ్ ఇంజక్షన్లను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మెపంటర్‌మైన్ సల్ఫేట్ పేరిట వున్న 75 స్టెరాయిడ్ ఇంజక్షన్లు, మూడు సెల్ ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. మంగల్‌హాట్‌కు చెందిన నితేష్ సింగ్ (35)కు ఆసిఫ్‌నగర్ లో ఫిట్‌నెస్ సెంటర్ పేరిట ఓ జిం వుంది. ఇందులో కసరత్తుల కోసం చాలా మంది వస్తుంటారు. అయితే వీరిలో కొందరు యువకులకు నితేష్ సింగ్ కృత్రిమ కండల కోసం స్టెరాయిడ్ ఇంజక్షన్లను అమ్మసాగాడు. తన వద్ద రిసెప్షనిస్టుగా పనిచేసే సయ్యద్ జాఫర్ (20), ట్రైనర్‌గా వున్న రాహుల్ సింగ్ (24)ల సహకారంతో ఈ ఇంజక్షన్ల ను ఇతను విక్రయించసాగాడు. వాస్తవానికి వీటిని నితేష్ సింగ్ ముంబాయికి చెందిన కండివాలి కునాల్ అనే వ్యక్తి నుంచి తక్కువ ధరకు కొంటూ తన వద్ద శిక్షణ కోసం వచ్చే యువకులకు ఎక్కువ ధరకు అమ్మసాగాడు.

ఈ తరహా స్టెరాయిడ్ ఇంజక్షన్ల వల్ల వీటిని తీసుకునే యువకులు వున్నట్లుండి గుండెపోటుకు గురై చనిపోయే ప్రమాద ం వుంది. దీంతో పాటు పలురకాల అనారోగ్య సమస్యలకు గురయ్యే వీలుంది. అయినప్పటికీ ఆకర్షణీయమైన దేహదారుఢ్యం కోసం యువకులు స్టెరాయిడ్ ఇంక్షన్ల వెంట పడుతున్నారు. వీటివల్ల ఒక్క హైదరాబాద్‌లోనే పలువురు మృత్యువాత పడ్డారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి సదరు జింపై దాడిచేసి మొత్తం 75 మెపంటర్‌మైన్ సల్ఫేట్ స్టెరాయిడ్ ఇంజక్షన్లను జప్తు చేశారు. దీంతో పాటు జిం యజమాని నితేష్ సింగ్‌ను అతని వద్ద పనిచేసే ఇద్దరిని కూడా అరెస్టు చేసి వారి వద్ద వున్న సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఆసిఫ్‌నగర్ పోలీసులకు అప్పగి ంచారు.

# మంచినీటికి ఇబ్బందులు లేవు

### ఏప్రిల్ రెండోవారం నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ చేపడతాం

### రాష్ట్రంలో తాగునీటి సరఫరాపై ఏ విధమైన ఆందోళన వద్దు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



మంగళవారం తాగునీటి సరఫరాపై కలెక్టర్‌లతో విడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఏప్రిల్ రెండవ వారం తరువాత రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్‌ను చేపడతామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో కూడా సరిపడా నీటి సరఫరా చేస్తున్నామని, వాణిజ్య అవసరాల నిమిత్తం డిమాండ్ ఎక్కువగా ఉందని జలమండలి అధికారులకు సిఎస్ తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలోని మూడు ప్రధాన రిజర్వాయర్లలో సరిపడా నీటి లభ్యత ఉన్నందున వేసవిలో తాగునీటికి ఏ విధమైన ఇబ్బందులు లేవని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్‌లతో విడియో కాన్ఫరెన్సు నిర్వహించి సమీక్షించారు. పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, మున్సిపల్ శాఖ డైరక్టర్ దివ్య, జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటికే సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి జిల్లాలకు తగు నిధులను కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో తాఉనీటి సరఫరాకు ఏవిధమైన ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. ఇప్పటికే బోరు బావుల ఫ్లషింగ్, పైపుల మరమత్తులు చేపట్టడం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అయితే నిర్వహణ పరమైన లోపాలను ఎప్పటికప్పుడు వెంటనే సవరించి నిరంత నీటి సరఫరాకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్‌లకు సూచించారు. ప్రతి రోజు గ్రామాలు, పట్టణాలలో తాగు నీటి సరఫరాపై సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, నోడల్ అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి సమీక్షించాలన్నారు. వేసవి కాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంజూరు చేసిన పనులన్ని సకాలంలో పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా ఆపరేషన్, మెయింటెనెన్స్ లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇతర రాష్ట్రాల లో ఎదరవుతున్న తాగునీటి సమస్యను మన రాష్ట్రా నికి కూడా అన్వయిస్తూ ఆందోళన కర పలు కథనాలు వస్తున్నాయని, రాష్ట్రంలో ఈసారి లోటు వర్షపాతం ఉన్నా, ఇక్కడి ప్రధాన జలాశ యాలు, ఎస్‌ఆర్‌ఎస్‌పి, శ్రీపాద ఎల్లంపల్లి, నాగార్జున సాగర్‌లలో గతయేడాది మాదిరిగానే నీటి మట్టాలున్నందున ఆందోళన అవసరం లేదన్నారు. అయిన ప్పటికీ, ప్రత్యామ్యాయ ఏర్పాట్లను కూడా రూపొందించుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని మున్సి పాలిటీలలో, గ్రామాల్లో నిర్వహణపరంగా లోపా లొచ్చాయని, ఈ లోపాలను వెంటనే పరిష్కరించడం జరిగిం దన్నారు. నీటిసమస్యలపై వివిధ మాధ్యమాలపై వచ్చే వార్త లపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# రాష్ట్రంలో ఉన్నది ప్రజాపాలన కాదు.. రెడ్ల పాలన

### గత అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేల పేరిట మోసం

### ఈసారైనా బిసిలకు 9 ఎంపి సీట్లు ఇచ్చి న్యాయం చేయండి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి తదితరులు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం తమది ప్రజా పాలన అని చెప్పుకుంటున్నప్పటికీ అలా జరగడం లేదని సిఎం రేవంత్‌రెడ్డి కేవలం తమ రెడ్డి సామాజికవర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసికులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేస్‌చారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జాజుల ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమి పాలైన బిఆర్ఎస్ ఆపర్టీ గుణపాఠం నేర్చుకున్నట్లుగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 6స్థానాలకు బిసిలకు కేటాయించడం శుభపరిణామమన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీకూడా 17స్థానాల్లో బిసిలకు 5కేటాయించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి కేవలం రెడ్డి సామాజికవర్గమే కృషిచేయలేదని ఎస్సీ, ఎస్టీ, బిసిలందరూ కాంగ్రెస్‌కు ఓటేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు కోరుకున్న మార్పు సామాజికంగా, అధికారంలో ఉండాలని కానీ వెలమ పోయి రెడ్డి వచ్చినట్లు జరగొద్దన్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేలు, డబ్బులేవనే నేపంతో బిసిలను పక్కన పెట్టిన కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ తుంగలో తొక్కిందన్నారు. అలాగే ఇటీవల జరిగిన కార్పొరేషన్ చైర్మన్ల నియామకాల్లోనూ బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. కావున ఈపార్లమెంట్ ఎన్నికల్లోనైనా 9ఎంపి సీట్లు బిసిలకే కేటాయించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా తెలంగాణ రైతాంగపోరాట యోధుడు బొమ్మగాని ధర్మబిక్షం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో బిసివిద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, జాజుల లింగంగౌడ్, మధుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపుల్లో ఔషధాల విక్రయాలు

### అతిక్రమించిన యజమానులపై కఠినచర్యలు తీసుకోవాలి

### సిఎం రేవంత్‌కు రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఔషధాలు విక్రయిస్తున్న మెడికల్ షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు డా.ఆకుల సంజయ్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు కాపాడే మందులను కూడా యువత మత్తుకు వినియోగిస్తున్న ఘటనలకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో దగ్గు, నొప్పి నివారణ, డిప్రెషన్, మానసిక రుగ్మతలకు ఉపయోగించే కొన్ని రకాల మాత్రలు, ఇంజెక్షన్లు వైద్యుడి ప్రిస్క్రిప్షన్ మేరకు మాత్రమే ఇవ్వాల్సి ఉండగా, రాష్ట్రంలోని అధిక శాతం మెడికల్ షాపులు ఈ నిబంధనను పాటించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలను 100 శాతం సాధ్యం కావాలంటే చట్టాలన కఠినంగా అమలు చేయాల్సి న అవసరం ఉందనీ, ఇందుకు అవసరమైన తనిఖీలు జరగడం లేదని అభిప్రాయపడ్డారు. మెడికల్ షాపుల్లో ఔషధాలను రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ వైద్యుడి ప్రిస్క్రిప్షన్‌పై రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మాత్రమే ప్రజలకు అందించాలనీ, దీనికి సంబంధించి మెడికల్ షాపు యజమాని ఔషధ కొనుగోలు, విక్రయ రికార్డులను భద్రపరచాల్సి ఉందనీ, ఈ వివరాలను ఏ మెడికల్ షాపు యజమాని కూడా పాటించడం లేదని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో డ్రగ్స్ అనే పదం వినపడకుండా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రతీ పాఠశాల, కళాశాల స్థాయిలో స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ (ఎస్‌పిసి)ని అమలు చేయాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌కు సంజయ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వైద్య, ఆరోగ్య శాఖలో ఆధిపత్య పోరు

**భారీ జనాభా కలిగిన జిల్లాలు జోన్లుగా విభజన**

**అధికారాలు అప్పగించని డిఎంహెచ్ఒలు**

**అధికారులను కేటాయించి నెలలు గడుస్తున్నా సిబ్బంది కొరత**

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త :** తెలంగాణలో భారీ జనాభా ఉన్న జిల్లాలను జోన్లుగా విభజించి వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 6 జోన్లకు అనుగుణంగా 6 వైద్యారోగ్య శాఖలుగా విభజించింది. జనాభా సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖను సికింద్రాబాద్ జోన్‌గా మార్పు చేస్తూ కొత్తగా ఖైరతాబాద్, చార్మినార్ జోన్లను ఏర్పాటు చేశారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖను రూరల్ ప్రాంతంగా మారుస్తూ ఎల్బీనగర్, శరిలింగంపల్లి జోన్‌లుగా, మేడ్చల్ జిల్లాను రూరల్ ప్రాంతానికి పరిమితం చేస్తూ కూకట్‌పల్లి జోన్లుగా ఏర్పాటు చేసింది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పద్దతిలో ఆరు వైద్యారోగ్య శాఖలను ఏర్పాటు చేయగా 2023 జూలై 20న రాష్ట్ర ఫైనాన్స్ శాఖ జీవో 77 ప్రకారం నూతన జోన్లకు ఆమోదం తెలిపింది. ఆ తరువాత ఆ జోన్లకు అనుగుణంగా సిబ్బందిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు అమలు కాకపోగా, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గతంలో ఏర్పాటు చేసిన జోన్లకు సంబంధించి సిబ్బందిని కేటాయించాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌కు 2023 డిసెంబర్ 21న స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ సిబ్బంది, ఏరియా కేటాయింపు విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, గ్రేటర్ పరిధిలో 6 జోన్లకు గాను ఆరు వైద్యారోగ్య శాఖలుగా విభజించింది. దీంతో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని భావించింది. దీంతో పాటు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులపై ఒత్తిడి తగ్గి పర్యవేక్షణ సులభమవుతుంది. రోజురోజుకు నగరంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అమలులో మాత్రం ఆమడ దూరంలో ఉంది. అయితే, ప్రభుత్వ లక్ష్యానికి భిన్నంగా జోన్లుగా విభజన జరిగిన జిల్లా వైద్యశాఖాధికారులు ఈ విషయాన్ని పరిగణనలోనికి తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జోన్ల విభజన అమలులోకి వస్తే తమ ప్రాధాన్యం తగ్గిపోతుందనీ, ఇప్పటి వరకు ఆయా జిల్లాల వైద్యారోగ్య పరిధిలో ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వచ్చే మామూళ్లు తగ్గిపోతాయనే ఆలోచనతో ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది కేటాయింపుతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల ఏరియా వివరాలను విభజించాలనే ఉత్తర్వులను తుంగలో తొక్కేస్తున్నారు. పీహెచ్‌సి, యూపీహెచ్‌సి, బస్తీ దవాఖానాల వివరాలను సైతం జోన్ల వారీగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినప్పటికీ వైద్యాధికారులు వ్యక్తిగత స్వార్థం కోసం ప్రభుత్వ ఉత్తర్వులను తొక్కిపట్టేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి 3 నెలలు గడుస్తున్నప్పటికీ సిబ్బందితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అప్పగించడంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల వైద్యాధికారులు జాప్యం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే సమావేశాలకు హాజరవుతున్నప్పటికీ తమ పరిధిలోని వివరాలను ఇవ్వలేకపోతున్నారు. తమ పరిధిలో జోన్‌కు సుమారు 40 ఆసుపత్రులను కేటాయించినప్పటికీ పర్యవేక్షించకుండా సమస్యలను తెలుసుకునే అధికారం లేకుండా అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన జోన్‌లకు కార్యాలయాలను కేటాయించి ఆయా అధికారులకు వాటిని అప్పగించాలని కోరుతున్నారు.

# ఎమ్మెల్యే మాగంటి వర్సెస్ రావుల శ్రీధర్‌రెడ్డి

## బిఆర్ఎస్ నేతల మధ్య వెలుగుచూసిన విభేదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** తెలంగాణ భవన్ వేదికగా బయటపడిన బిఆర్ఎస్ నేతల మధ్య విభేదాలు వెలుగు చూశాయి. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బిఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి మధ్య గొడవ జరిగింది. మాగంటి గోపీనాథ్ మాట్లాడుతుండగా శ్రీధర్‌రెడ్డి అడ్డుకున్నారు. శ్రీధర్‌రెడ్డిపై మాగంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నిన్ను ఎవడ్రా పిలిచింది' అంటూ మాగంటి గోపీ ఫైర్ అయ్యారు. నువ్వేవడివి తనకు చెప్పడానికి అంటూ రావుల శ్రీధర్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. వెంటనేఏ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కల్పించుకుని ఇరువురు నేతలకు సర్ది చెప్పారు. దీంతో గొడవ సద్దుమణిగింది.

ఈ క్రమంలో వేదిక కింద ఉన్న బిఆర్ఎస్ కేడర్ కొంత అసంతృప్తికి లోనయ్యారు. పార్టీ ఓటమి పాలైంది మొదలు... నేతల మధ్య విభేదాలు రోజుకొకటి వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఇటీవల లోక్‌సభ ఎన్నికలకు పార్టీ శ్రేణులకు సిద్ధం చేసే క్రమంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గంపై చేపట్టిన సమీక్ష కూడా రచ్చకు దారి తీసింది. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిని వేదిక మీద కూర్చోబెట్టడంపై ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది. వేదిక మీద నుంచి దిగిపోవాలని పట్టుబట్టింది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆ తర్వాత పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడే సమయంలో రోహిత్ వర్గం నినాదాలు చేసింది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అయితే అంతలోనే లంచ్ బ్రేక్ ప్రకటించడంతో వివాదం ఆగిపోయింది.

# ఆప్ నిరసనలతో ఢిల్లీలో హైఅలర్ట్

## మూడు మెట్రోస్టేషన్లను మూసివేసిన అధికారులు



**న్యూఢిల్లీ, మార్చి 26:** ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ నిరసనలను ఉధృతం చేసింది. ఇందులో భాగంగా నేడు ప్రధానమంత్రి మోడీ ఇంటి ముట్టడికి పిలుపు నిచ్చింది. దీంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. రాజధాని వ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించారు. ప్రధాన రహదారుల వద్ద కట్టుదిట్టం చేశారు. ముఖ్యంగా మోడీ నివాసం నలుదిక్కుల భారీగా పోలీసులు మోహరించారు. ఆప్ ఆందోళనకు అనుమతి లేదని పోలీసులు వెల్లడించారు. మరోవైపు ఆప్ ఆందోళనల నేపథనయంలో మోడీ నివాసానికి సమీపంలోని మూడు మెట్రోస్టేషన్లను అధికారులు మూసివేశారు. లోక్ కళ్యాణ్ మార్గ్ మెట్రోస్టేషన్‌లోని ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లను మూసివేసినట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ మంగళవారం తెలిపింది. అదే విధంగా పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రోస్టేషన్ నంబర్ 5ను మూసివేశాం. తదుపరి నోటీసు వచ్చే వరకు ఆదేశాలు అమల్లో ఉంటాయి' అని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ వెల్లడించింది. అదే విధంగా ఆప్‌ఆందోళన నేపథ్యంలో ఢిల్లీ వాహనదారులకు పోలీసులు పలు సూచనలు చేశారు. ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు చెప్పారు. తుగ్లక్ రోడ్డులో, సప్దర్‌గంజ్ రోడ్డు, కేమల్ అటటూర్ మార్గ్‌లో వాహనాలు నిలపడం గానీ పార్కింగ్ చేయడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆ ఆప్ ఆందోళనల నేపథ్యంలో వాహనాదారులకు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు. ఢిల్లీ మద్యం కేసులో సీఎం కేజ్రీవాల్‌ను ఈ నెల 22న ఈడీ అరెస్టు చేసిన విషం తెలిసిందే. ఆయనకు సీబీ ప్రత్యేక కోర్టు వారం రోజులపాటు కస్టడీ విధించింది. ఈ నేపథ్యంలో తమ అధినేతక అక్రమ అరెస్టుకు నిరసనగా ఆమ్ ఆద్మీ దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు నిచ్చింది. ఇందులో భాగంగానేడు ప్రధాని మోడీ ఇంటినిముట్టడించనుంది. అదే విధంగా కేజ్రీవాల్‌కు సంఘీభావం కూడగట్టేందుకు ఆప్ సోషల్ మీడియాను వేదికగా ఎంచుకున్నది. కేజ్రీఆల్‌కు మద్దతుగా ఆప్ నేతలు, కార్యకర్తలు తమ చిరతాలను మార్చారు. దేశంలో రాజ్యంగాన్ని కాపాడేందుకు మద్దతు నివ్వాలని కోరుతూ ఆప్ ఈ క్యాంపెనియన్ ప్రారంభించింది.

# కవిత తీహార్ జైలుకు.. కెటిఆర్ చంచల్‌గూడ జైలుకు

## ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కెటిఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని, పార్టీ చిన్నాభిన్న మైన కూడా ఇంకా సిగ్గురాలేదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చెల్లులు కవిత జైలు పోయి, కేసులు చుట్టుముడుతుంటే కెటిఆర్ బుర్ర పని చేయడం లేదని, తీవ్ర నిరాశ నిస్పృహాలో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలు ఓడించి బుద్ధి చెప్పినా కెటిఆర్‌లో బలుపు, అహంకారం తగ్గలేదన్నారు. నోటి దురుసు తగ్గించుకోకపోతే నాలుక చీరేస్తాం, చీరి చింతకు కడతామని అన్నారు. రాష్ట్రంలో ఎవరు జేబు దొంగనో అందరికీ తెలుసునని, కల్వకుంట్ల కుటుంబం ప్రజల జేబులు కొట్టి దాచుకున్న వేల కోట్లు కక్కిస్తామన్నారు. దొంగలు కాబట్టే మీ చెల్లె తీహార్ జైల్లో ఉంది, నువ్వు కూడా చంచల్ గూడకు పోవడానికి సిద్దంగా ఉండాలన్నారు.

# పంట నష్టం పరిశీలనకు కెసిఆర్

## రైతులు తీవ్రంగా నష్టపోయారు

## మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లనున్నారు. మంళవారంనాడు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అన్నదాతల చెంతకు కెసిఆర్ రానున్నారని, ఎండిన పంటలను కెసిఆర్ స్వయంగా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా భువనగిరి, ఆలేరులో కెసిఆర్ పర్యటిస్తారని తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం తర్వాత కెసిఆర్ క్షేత్ర స్థాయిలో పంటలు పరిశీలిస్తారని, ఈనేపథ్యంలో రూట్‌మ్యాప్ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన పది సంవత్సరాలలో ఎండిపోని పంట పొలాలు, ఇప్పుడే ఎందుకు ఎండిపోయాయో కెసిఆర్ ఆరా తీసినట్లు పేర్కొన్నారు. బోర్లు వేసి నష్టపోయిన నల్లగొండ మండలం ముషంపల్లి గ్రామం నుంచే కెసిఆర్ పర్యటన ప్రారంభం కానుంది.

# యేటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?


## బిజెపిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మండిపాటు



**న్యూఢిల్లీ, మార్చి 26:** ఉద్యోగాల రూపకల్పన విషయంలో బిజెపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. దేశ యువత ఇదే విషయమై తమను ప్రశ్నిస్తోందని అన్నారు. ఎన్నికల ముందు యువతకు చేసిన వాగ్దానం 'యువ న్యాయ్' ద్వారా ఉపాధి విప్లవానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందని ఆయన హామీ ఇచ్చారు. 'ప్రధాని మోడీజీ యువతకు ఉపాధి కోసం మీ వద్ద ఏదైనా ప్రణాళికలు ఉన్నాయా? అనే ప్రశ్న ప్రతి యువతీయువకుల్లో ఉంది. ప్రతి యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అబద్ధం ఎందుకు చెప్పారు' అని ఆయన ప్రశ్నించారు. 'యువ న్యాయ్ ఆధ్వర్యంలో ఉపాధి విప్లవం చేపట్టాలని కాంగ్రెస్ సంకల్పించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం, చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 'పెహ్లా నౌక్రి పక్కీ' పథకాన్ని అమలు చేయడం ద్వారా పేపర్ లీకేజీలు కాకుండా చూస్తామని రాహుల్‌గాంధీ 'ఎక్స్' పోస్ట్ చేశారు.

# సిఎస్కే చేతిలో చిత్తయిన గుజరాత్ టైటాన్స్

## 63 పరుగుల భారీ తేడాతో చెన్నై జట్టు గెలుపు



**చెన్నై, మార్చి 26:** ఐపిఎల్ 2024 సీజన్‌లో ఏడో మ్యాచ్‌గా జరిగిన చెన్నై సూపర్‌కింగ్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ జట్ల పోటీలో సిఎస్కే భారీ స్కోరు నమోదుచేయడంతోపాటు, భారీ తేడాతోనే విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 206 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ టైటాన్స్ ఎనిమిది వికెట్ల నష్టానికి 143 పరుగులు మాత్రమే చేసింది. దీనితో 63 పరుగుల తేడాతో చెన్నై జట్టు విక్టరీ సాధించింది. రెండోసారి కూడా విజయాన్ని చేజిక్కించుకున్న చెన్నై జట్టు జటస్పీడుతో ముందుకుపోతోంది. టాపార్డర్ చెలరేగి ఆడటంతో గుజరాత్‌టైటాన్స్‌పై రెండొందలకుపైగా స్కోరునమోదుచేసింది. సిక్సర్ల శివం దూబే 51 అర్ధసెంచరీతో విజృంభించాడు. విధ్వంసక ఓపెనర్ రచిన్‌రవీంద్ర 46, కెప్టెన్ చివరిలో సమీర్‌రజ్వీ 14 పరుగులతో రెండు సిక్సర్లు బాదడంతో గైక్వాడ్‌సేన నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 205 పరుగులుచేసింది. తద్వారా ఐపిఎల్ 17వ సీజన్‌లో అత్యధిక స్కోరునమోదుచేసింది. గుజరాత్ బౌలర్లలో రషీద్‌ఖాన్ రెండు వికెట్లు తీయగలిగాడు. టాస్ ఓడినా చెన్నైకి ఓపెనర్లు రచన్‌రవీంద్ర 46, రుతురాజ్‌గైక్వాడ్ 46లు శుభారంభం ఇచ్చారు. తొలి ఓవర్‌లోనే సాయికిశోర్ క్యాచ్‌వదిలేయడంతో బతికిపోయిన రవీంద్ర ఆ తర్వాత విధ్వంసం చేసాడు. ఉమేష్‌యాదవ్, ఒమర్‌జాయ్ బౌలింగ్‌లో బౌండరీలతో విరుచుకుపడ్డారు. దాంతో సీఎస్కే స్కోరు రాకెట్ వేగంతో పరుగులుపెట్టింది. అయితే 61 పరుగులవద్ద ఈజోడీని రషీద్‌ఖాన్ విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన రహానె 12 పరుగులేచేసి ఎక్కువసేపు నిలవలేదు. అయినా కూడా సీఎస్కే స్కోరు వేగం తగ్గలేదు. తొలిమ్యాచ్‌లోచెన్నైని గెలిపించిన దూబే గుజరాత్ బౌలర్లను ఉతికారేశాడు.

సిక్సర్లతో హోరెత్తించి అర్ధశతకం సాధించాడు. చివరిలో ఆతడు ఔట్ అయినా అరంగేంట్రం కుర్రాడు సమీర్ రజ్వీ 14 పరుగులుచేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో గైక్వాడ్‌సేన గుజరాత్‌కు కొండంత లక్ష్యం విధించింది. అంతేకాకుండా గత సీజన్‌రన్నరప్‌ను చిత్తుగా ఓడించింది. గుజరాత్‌లోని టాప్‌గన్స్ పేలలలేదు. శుభ్‌మన్‌గిల్‌సేన 143పరుగులకే పరిమితం అయింది. జట్టులో సాయిసుదర్శన్ 37 పరుగులుచేసి ఒక్కడే టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చెన్నై బౌలర్లలో చాహర్, ముస్తాఫిజుర్, దేశ్‌పాండేలు తలా రెండేసి వికెట్లు తీసారు. బ్యాటింగ్‌లో దంచికొట్టిన సిఎస్కే బౌలర్లు తమ ప్రతాపం చూపించారు. 28 పరుగులవద్ద గుజరాత్‌కెప్టెన్ శుభ్‌మన్‌గిల్ 8ని చాహర్ ఎల్బీగా ఔట్‌చేసాడు. మరో ఓపెనర్ వృద్ధిమాన్‌సాహా 21పరుగులుచేసి తక్కువ స్కోరుతోనే వెనుదిరిగారు. 55 పరుగులకే మూడు వికెట్లుపడిన దశలో డేవిడ్ మిల్లర్ 21, సాయిసుదర్శన్ 37, పరుగులుచేసి ఇన్నింగ్స్ కొంత నిర్మించారు. నాలుగో వికెట్‌కు 41 పరుగులజోడించారు. ఈ జోడీని పథిరన విడదీశాడు. మిల్లర్‌కొట్టిన బంతిని రహానె డైవింగ్ 37 క్యాచ్‌పట్టాడు. అక్కడితోగుజరాత్ ఓటమి ఖాయమైంది. భారీ షాట్ ఆడబోయిన సుదర్శన్ వికెట్ సమర్పించుకోగా ఆకాసేపటికే ఒమర్‌జాయ్11ను దేశ్‌పాండే వెనక్కిపంపించాడు. ఆ తర్వాత ఏదశలో కూడా గుజరాత్ గెలుపుదిశగా ముందుకు రాలేదు. చివరిలో ఉమేష్‌యాదవ్ పది పరుగులతో నాటౌట్‌గానిలిచాడు. ధనాధన్ మ్యాచ్ ఆడి ఓటమి అంతరాన్ని కొంత తగ్గించాడు.

# ఇంకా సాగుతున్న అభ్యర్థుల కసరత్తు

>> ఆలోచనతో పార్టీ ఉంది. ఇప్పుడు ఆదిలాబాద్ ఎస్టీ సీటుకు ఆత్రం సుగుణ అనే టీచర్‌ను పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమాచారం.

వరంగల్‌లో బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ పార్టీ ఫిరాయించడంతో కాంగ్రెస్ టికెట్ దక్కుతుందని అంతా భావించారు. అయితే స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిపై పోటీ చేసి విఫలమైన సింగపురం ఇందిరకే మొగ్గు చూపవచ్చని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరో నాయకుడు డి.సాంబయ్య పేరు కూడా పరిశీలనలో ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కరీంనగర్ నియోజక వర్గానికి ప్రవీణ్ రెడ్డిని పార్టీ షార్ట్ లిస్ట్ చేసింది. అయితే కరీంనగర్ జిల్లా మంత్రితో ఇంకా పూర్తి స్థాయిలో చర్చలు జరపలేదని అసంతృప్తి ఉంది. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నాయకులు అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అభ్యర్థి ఎంపిక ఏకపక్షంగా చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద మంత్రి ఆమోదం పొందే అవకాశం ఉంది.

నాగర్ కర్నూల్ టికెట్ మల్లు రవికి దక్కడంతో ఖమ్మం సీటుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి లైన్ క్లియర్ అయినట్లు సమాచారం. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన భార్య లక్ష్మికి టిక్కెట్టుపై గట్టి పట్టుదలతో ఉన్న భువనగిరి లోక్ సభ స్థానం, టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి అదే నియోజక వర్గానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బలమైన మద్ధతు ఉన్నట్లు చెబుతున్నారు.

నిజామాబాద్ స్థానానికి ప్రత్యామ్నాయ అభ్యర్థి కోసం ప్రయత్నించిన పార్టీ, ఇప్పుడు ఎమ్మెల్యే టి.జీవన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. మెదక్ సీటుపై కూడా నీలం మధు, టిపిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత జయప్రకాష్ రెడ్డి భార్య మంజుల మధ్య గట్టి పోటీ నెలకొని ఉంది. సిఎం, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డితో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో సమావేశమైన నాయకులు పార్లమెంట్ ఎన్నికలు, తాజా రాజకీయ అంశాలపై చర్చించారు. 29న సాయంత్రం 5గంటలకు గాంధీ భవన్‌లో టిపిసిసి ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశం నిర్వహించబోతున్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎఐసిసి ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎఐసిసి కార్యదర్శులు, సీనియర్ నాయకులు హాజరు కానున్నారు.

# నేటి నుంచి టెట్ దరఖాస్తులు

## ఏప్రిల్ 10 దాకా ఆన్‌లైన్‌లో అవకాశం

## మే 20 నుంచి జూన్ 3 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024కి సంబంధించి దరఖాస్తులను నేటి(బుధవారం) నుంచి స్వీకరించనున్నారు. ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 10 వరకు స్వీకరించనున్నట్టు ఈ నెల 22న జారీ చేసిన సమగ్ర నోటిఫికేషన్‌లో విద్యాశాఖ ప్రకటించింది. టెట్ పరీక్షను మే 20 నుంచి జూన్ 3 వరకూ కంప్యూటర్ బేస్డ్ పద్దతిలో నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. ఆన్‌లైన్ విధానంలో ఫీజు చెల్లించి దరఖాస్తులను నేటి నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణకు కేవలం 15 రోజులు మాత్రమే అవకాశమిచ్చారు. దరఖాస్తులు ముగిసిన తరువాత 40 రోజులకి పరీక్షలను ప్రారంభించనున్నారు. సుమారు 15 రోజులపాటు పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. బిఎడ్, డీఎడ్ ఉత్తీర్ణులైన వారు టెట్ పరీక్షకు అర్హులుగా ప్రకటించిన విషయం తెలిసిందే. వారితోపాటు ఇప్పటికే ఇన్ సర్వీస్‌లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా టెట్ పరీక్ష రాసుకోవడానికి అనుమతించారు.

# తొమ్మిదేళ్ల బాలుడి కిడ్నాప్..ఆపై హత్య!

**థానే, మార్చి 26:** సాయంత్రం వేళ మసీదులో ప్రార్థనలు ముగించుకుని ఇంటికి వెళ్తున్న తొమ్మిదేళ్ల బాలుడిని ఓ టైలర్ కిడ్నాప్ చేశాడు. బాలుడిని హత్య చేసి గోనే సంచిలో మూటకట్టి, తన ఇంటి పెరట్లో దాచాడు. తర్వాత బాలుడి తల్లిదండ్రులకు ఫోన్ చేసి రూ.23 లక్షలు కావాలని, లేదంటే తమ కొడుకుని హత్య చేస్తానంటూ బెదిరించాడు. కానీ అంతలోనే పోలీసుల ఎంట్రీతో కథ అడ్డం తిరిగింది. ఈ దారుణ ఘటన మహారాష్ట్రలోని థానే జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మహారాష్ట్రలోని థానే జిల్లా ఒద్లా పూర్‌లోని గోరెగావ్ గ్రామానికి చెందిన సల్మాన్ మౌల్వీ అనే వ్యక్తి స్థానికంగా టైలర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవారు. అయితే అతను ఇల్లు కట్టుకోవాలనుకున్నాడు. కానీ అతడి వద్ద సరిపడా డబ్బు లేదు. దీంతో కిడ్నాప్ పథకం రచించాడు. దీనిలో భాగంగా అదే గ్రామానికి చెందిన ఇబాద్ అనే బాలుడిని కిడ్నాప్ చేసి తల్లిదండ్రుల నుంచి డబ్బు కాజేయాలని కుట్రపన్నాడు. ఆ ప్రకారంగా స్థానిక మసీదులో ప్రార్థనలు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న బాలుడిని కిడ్నాప్ చేసి, ఓ గోనే సంచిలో కట్టి దాచాడు. అయితే ప్రార్థనల తర్వాత ఇంటికి తిరిగి రాకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు కంగారు పడిపోయారు. ఊరూవాడా వెతుకులాట ప్రారంభించారు. ఇంతలో టైలర్ సల్మాన్ బాలుడి తండ్రి ముద్దాసిర్‌కు ఫోన్ చేసి, తమ కొడుకు క్షేమంగా ఇంటికి రావాలంటే రూ.23 లక్షల డబ్బు చెల్లించాలని డిమాండ్ చేశాడు. సల్మాన్ గుట్టును పోలీసులు పసిగట్టారు. పోలీసులు సల్మాన్ ఇంటికి చేరుకుని తనిఖీ చేయగా బాలుడిని హత్య చేసి గోనేసంచిలో మూటకట్టి, ఇంటి వెనక పెరట్లో దాచినట్లు గుర్తించారు. దీంతో ఆలుడి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్ట్ చేశారు.

# తుక్కుగూడ నుంచే జాతీయ గ్యారంటీల ప్రకటన

>> చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో అసెంబ్లీ ఎన్నికలకు ఆరు గ్యారంటీలను ప్రకటించుకున్నామని, మళ్లీ అక్కడే ఏప్రిల్ 6 లేదా 7న జాతీయ స్థాయి గ్యారంటీలను ప్రకటించబోతున్నామని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా నుంచే దేశ రాజకీయాలకు శంఖారావం పూరించబోతున్నామని పేర్కొన్నారు. ఈ జనజాతర సభకు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే హాజరువుతారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో 14 పార్లమెంట్ స్థానాలు గెలవాలన్న పట్టుదలతో ఉన్నామన్నారు. తెలంగాణలో 14 పార్లమెంట్ స్థానాలు గెలిచి సోనియమ్మకు కృతజ్ఞత చెబుదామన్నారు. కార్యకర్తలకు అండగా నిలబడేందుకు, దేశాన్ని కాపాడుకునేందుకు రాహుల్‌గాంధీ వేల కిలోమీటర్లు నడిచారని, పార్టీకి అండగా నిలబడి సోనియమ్మ నాయకత్వానికి బలపరచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు రాష్ట్రంలో తమ పార్టీ వంద రోజుల పాలనకు రెఫరెండంగా పరిగణిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# ఎర్రబెల్లిపై కబ్జా కేసు!

>> నగదును ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని ఆరోపించిన ఆయన దీనిపై దుబాయ్ నుంచి ఆన్‌లైన్‌లో సిఎం రేవంత్ రెడ్డి, డిజిపి రవి గుప్తాకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐబీ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ పరారీలో ఉన్న అప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు, అప్పట్లో సీసీఎస్ ఆర్థిక నేరాల విభాగాన్ని పర్యవేక్షించిన ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు తనను తీవ్రంగా హింసించారని ఫిర్యాదులో శరణ్ పేర్కొన్నారు. ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు తనను కింద పడేసి బూటు కాళ్లతో తన్నారని బెదిరింపులకు గురిచేసి తన ఇంటిని ఎర్రబెల్లి బంధువు పేరిట రాయించుకున్నారని ఆరోపించారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. 2023 ఆగస్టు 21న తాను బిజెపి ఆఫీసు వెళ్తుండగా మఫ్టీలో వచ్చిన పోలీసులు తనను అడ్డుకున్నారని, ప్రైవేటు వాహనాల్లో తనను హైదరాబాద్ సీసీఎస్‌కు తరలించారని పేర్కొన్నారు. నేను పలువురి వద్ద అక్రమంగా డిపాజిట్లు తీసుకున్నానంటూ మహేశ్వర్‌రావు నన్ను బెదిరించారు. తర్వాత అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపి రాధాకిషన్‌రావు సూచన మేరకు నాపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు, నన్ను తీవ్రంగా కొట్టారు, బూటుకాలుతో తన్నారు, చెప్పులతో కొట్టారు అని పేర్కొన్నారు. అప్పటికప్పుడు నా ఇంటి ఒప్పంద పత్రాలను సిద్ధం చేసి సంతకాలు తీసుకొని మంత్రి ఎర్రబెల్లి బంధువు విజయ్ పేరిట రాయించారని, రెండు రోజులు తనను సీసీఎస్‌లోనే అక్రమంగా నిర్బంధించారని పేర్కొన్నారు. వేధింపులు తాళలేక తన ఇంటిని విజయ్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించడానికి అంగీకరించానని శరణ్‌చౌదరి సిఎం, డిజిపిలకు పంపిన ఈ మెయిల్‌లో వివరించారు.

ఆ తర్వాత కూడా తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి రూ.50లక్షలు డిమాండ్ చేశారని చెప్పారు. తన స్నేహితుడి ద్వారా రూ,50లక్షలు తెప్పించి, రాధాకిషన్‌రావుకు, ఉమామహేశ్వర్‌రావుకు ఇచ్చాకే తనను వదిలిపెట్టారని శరణ్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించాను, రిట్‌పిటీషన్ దాఖలు చేశాను. అయితే ఉమా మహేశ్వర్ రావు నా వద్దకు పోలీసులను పంపి, బెదిరించారు. పిటీషన్ ఉపసంహా రించుకునేలా చేశారని ఆరోపించారు.

### ఆరోపణలు చేసిన శరణ్ చౌదరి ఎవరో తెలియదు: ఎర్రబెల్లి దయాకర్

దీనిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందిస్తూ తనపై ఫిర్యాదు, ఆరోపణలు చేసిన శరణ్ చౌదరి ఎవరో తెలియదని పేర్కొన్నారు. భూదందాలు, కబ్జాలు చేస్తున్నారని బిజెపి నుంచి ఆయన్ను తొలగించినట్లు తెలిసిందని చెప్పారు. నకలీ పత్రాలతో ప్రవాసుల నుంచి డబ్బులు తీసుకొని మోసం చేశారని ఆరోపించారు. అతడిపై ఎన్నో కేసులు ఉన్నాయని, అలాంటి వ్యక్తిని ప్రోత్సహించవద్దని ఎర్రబెల్లి కోరారు. శరణ్ చౌదరిపై ఫిర్యాదుతో విజయ్ అని ఒకరు తన దగ్గరకు వస్తే పోలీస్ కమిషనర్ వద్దకు పంపానన్న ఆయన విజయ్ తనకు బంధువు కాదని స్పష్టం చేశారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని దుగ్యాల ప్రణీత్‌రావు కూడా తనకు తెలియదని దయాకర్ పేరొనకన్నారు.

ప్రణీత్ బంధువులు తమ ఊరిలో ఉన్నారన్న ఆయన వారికి ఏ పార్టీతో సంబంధం ఉందో తనకు తెలియదని, విచారణ చేస్తే అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ఇదిలా ఉండగా, ఎర్రబెల్లి దయాకర్‌రావుపై శరణ్ చౌదరి చేసిన ఆరోపణలపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి కేసు నమోదు చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం.

# రామ్‌చరణ్ హీరోగా.. సుకుమార్ దర్శకత్వంలో భారీ చిత్రం

రంగస్థలం...కాంబినేషన్ మళ్లీ ప్రేక్షకులను పలకరించటానికి సిద్ధమైంది.. మెగాసైన్యం, మూవీ లవర్స్ ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న సినిమా ప్రకటన రానేవచ్చింది.. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, సుకుమార్ రైటింగ్స్ అత్యంత భారీసినిమాను తెరకెక్కిస్తున్నట్టు ప్రకటించింది.రామ్‌చరణ్ కెరీర్‌లో



గుర్తుండిపోయే సినిమాగా స్క్రిప్టును సుకుమార్ సిద్ధం చేశారు.. ఈసినిమాపై ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని అందుకునేలా చిత్రాన్ని సుకుమార్ తెరకెక్కించనున్నారు. ఈ ఏడాదిలోనే షూటింగ్ స్టార్ట్‌కానుంది.. 2025 చివరిలో విడుదల చేయటానికి నిర్ణయించారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఫోటో లుక్: మిర్నా మీనన్

**నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన ఈచిత్రం కలియుగం పట్టణంలో.. కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈ మూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి నిర్వహిస్తున్నారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి , జి.మహేశ్వర్‌రెడ్డి,కాటం రమేష్‌పలు నిర్మించారు.ఈచిత్రం మార్చి 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో విశ్వ కార్తికేయ మీడియాతో మాట్లాడారు.**

**కలియుగం పట్టణంలో టైటిల్ ఎందుకు పెట్టారు?**
ప్రతి మనిషిలో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి.. వాటిని చూపించేలా ఈచిత్రం ఉంటుంది. నంద్యాలలో ఈసినిమా కథ జరుగుతుంది.. అందుకే ఈసినిమాకు కలియగం పట్టణంలో.. అని పేరు పెట్టాం.

**ఈచిత్రాన్ని అంగీకరించటానికి కారణం?**
ఎలాంటి పాత్రనైనా చేయగలను..అనే పేరు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంటాను.. ఇందుల ప్రతి పాత్ర చక్కగా ఉంటుంది. అన్ని క్యారెక్టర్లకు రెండు షేడ్స్ ఉంటాయి..అయితే డబుల్‌రోలా? అనేది చెప్పలేం.. నాకు మాత్రం ఈ కథ చాలా నచ్చింది.. అందుకే ఎంతో ఇష్టంతో ఈచిత్రాన్నిచేశాను.

**మీరు చేసిన గతసినిమాలు ఈసినిమాకు ఏమైనా తేడాలున్నాయా?**
నేను ఇంతకు ముందు చేసిన కళాపోషకులు పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుంది.. అల్లంత దూరానా..మెలో డ్రామాగా ఉంటుంది.. జై సేన జజ అనేది పూర్తి కమర్షియల్ మూవీ.. అయితే ఈచిత్రం చాలా కొత్తగా ఉంటుంది. థ్రిల్లర్, సస్పెన్స్ మాత్రమే కాకుండా మదర్ సెంటిమెంట్ కూడా ఉంటుంది.. ప్రతి రెండు మూడు సీన్లకు కొత్త జానర్ అన్పిస్తుంది.. అన్నివర్గాలను ఆకట్టుకునేలా

## పిల్లల్ని ఎలా పెంచకూడదో చూపించాం...



ఉంటుంది. నా కెరీర్‌లోఎంతో ప్రత్యేకంగా ఉంటుంది.

**ఈసినిమా కాన్సెప్ట్ ఏంటి?**
ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూపిస్తాం.. పిల్లల్ని తల్లిదండ్రుల సరిగ్గా పెంకపోతే ఎలా ఉంటుందో చూపిస్తాం.. క్రైమ్స్‌లోనూ డిఫరెంట్ సీన్లు ఉంటాయి.

**దర్శకుడు రమాకాంత్‌రెడ్డితో పనిచేయటం ఎలా అన్పించింది?**
కథ వినటానికి అంత ఇంట్రెస్ట్‌గా వెళ్లలేదు.. కానీ మా దర్శకుడు రమాకాంత్‌రెడ్డి చెప్పిన కథ, వివరించిన విధానం, స్క్రీన్‌ప్లేచూసి ఆశ్చర్యపోయాను..మా డైరెక్టర్ ఎంతో క్లియర్ విజన్‌తో ఉన్నారు.. ఆయన ఏం చెప్పారో అదే చేశాను.

**తదుపరి చిత్రాల గురించి?**
విశ్వ ఓ సినిమా తీసినా, చేసినా ఓ మంచి సందేశం ఉంటుందని అనుకోవాలి.. నా సినిమా చూసి చెడుబారిన పట్టకూడదని అనుకుంటాను.. ఓ ఇండోనేషియా ప్రాజెక్టు చేస్తున్నాను.. ఆ మూవీలోనూ ఆయుషి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆ మూవీ వరల్డ్‌వైడ్‌గా రిలీజ్‌కానుంది.. మంత్ర తంత్రాలు, చేతబడుల నేపత్యంలో ఆసినిమా ఉండబోతుంది.

# 'ది గోట్ లైఫ్' కొత్త అనుభూతినిస్తుంది: పృథ్వీరాజ్ సుకుమారన్


మలయాళ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్ ( ఆడు జీవితం) సినిమా ఈనెల 28న పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈసినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ ఆధారంగా అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈసినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రతిష్టాత్మ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తో నిర్మించింది.. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఈసినిమాన తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. ఈసినిమాతో 16 ఏళ్ల సుదీర్ఘప్రయాణం చేశారు హీరో పృథ్వీరాజ్ సుకుమారన్... ఈ సినిమా కోసం ఎంతో శ్రమించారాయన.. ఈసినిమాలో పనిచేసిన అనుభవాలను తన కెరీర్ విశేషాలను తాజా ఇంటర్వ్యూలో ఆయన షేర్ చేశారు.



ఆయన మాటల్లోనే... వాస్తవ కథతో ది గోట్ లైఫ్ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు బ్లెస్సీ... 90వ దశకంలో జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే వ్యక్తి జీవిత కథ ఈసినిమాకు ఆధారం... రచయిత నజీబ్ జీవితానికి అక్షర రూపమి చ్చారు.. నజీబ్ ఎడారిలో సాగించిన ప్రయాణంలో ఎదుర్కొన్న కష్టాలను వివరిస్తూ గోట్ డేస్ అనే పుస్తకాన్ని బెన్యామిన్ రాశారు.. కేరళలో అనూహ్య పాఠక ఆదరణ పొందిన ఈ పుస్తకం రైట్స్ కోసం మలయాళం సినీ పరిశ్రమలో ప్రతి స్టార్ హీరో, దర్శక, నిర్మాతలు పోటీపడ్డారు.. ఆ హక్కులను మా డైరెక్టర్ బ్లెస్సీ దక్కించుకున్నారు.. అపుడు ఈ ప్రాజెక్టుతో 2088లో బ్లెస్సీ నన్ను సంప్రదించారు.. అలా ఈ ప్రాజెక్టులో నా జర్నీ మొదలైంది. 2018లో ది గోట్ లైఫ్ సినిమా షూటింగ్ స్టార్ట్ చేశాం... ముందుగా రాజస్థాన్ ఎడారిలో షూటింగ్ చేయాలని అనుకున్నా.. అక్కడ అరబ్ దేశాల ఎడారుల వాతావరణం కన్పించలేదు... దాంతో జోర్డాన్ వెళ్లి చిత్రీకరణ జరిపాం.. నేను బరువు తగ్గేందుకు ఒక షెడ్యూల్ షూటింగ్ తర్వాత 7 నెలల గ్యాప్ తీసుకు న్నాం. షూటింగ్ ప్రాసెస్‌లో ఉండగానే, లాక్‌డౌన్ వచినచంది.. అపుడు జోర్డాన్ షూటింగ్‌లో ఉన్నాం.. ప్రయాణాలు మొత్తం ఆపేశారు.. అక్కడి నుంచి బయటపడే వీలులేదు.. వందేభారత్ ఫ్లైట్‌తో కేరళ చేరుకున్నాం.. ఏడాదిన్నర తర్వాత అల్జీరియా సహారా ఎడారిలో చిత్రీకరణ తిరిగి ప్రారంభించాం... ఇలా ఎన్నో కష్టాలు పడి, అరుదైన లొకేషన్స్‌లో ది గోట్ లైఫ్ సినిమా షూటింగ్ పూర్తిచేశాం.. పోస్ట్‌ప్రొడక్షన్ లోనూ కూడా రాజీ లేకుండా వరల్డ్ క్లాస్ క్వాలిటీతో వర్క్ చేశాం... వాస్తవంగా రెండేళ్లలో పూర్తి చేయాల్సిన సినిమా ఇది.. .కోవిడ్ వల్ల ఆలస్యమైంది. ఈసినిమా ఒప్పుకున్నపుడే షూటింగ్ కోసం కష్టపడాల్సి వస్తుందని తెలుసు. రోజుల పాటు డైట్ చేశాను. .నజీబ్ పాత్రలా మారేందుకు ప్రయత్నించాను.

# 'మిస్టర్ బచ్చన్' లక్నో షెడ్యూల్

మాస్ మహారాజా రవితేజ ,స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్, టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ మ్యూజికల్ కాంబినేషన్‌లోరూపొందుతున్నచిత్రం మిస్టర్ బచ్చన్... షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్స్‌తో ప్రారంభమైంది... ఈ కీలక షెడ్యూల్‌లో యూనిట్ పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించనుంది.. ఈ యాక్షన్ బ్లాక్స్ సినిమాలో హైలెట్‌గా ఉండబోతున్నాయని మేకర్స్ తెలపిఆరు. రవితేజ, హరీష్ శంకర్‌లది బ్లాక్‌బస్టర్ కాంబినేషన్.. నామ్‌తో సువా హోగా... ట్యాగ్‌లైన్ రూపొందుతున్న మిస్టర్ బచ్చన్ లో రవితేజ ను మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్తగా హరీష్ శంకర్ ప్రజెంట్ చేస్తున్నారు..



ఈచిత్రంలోరవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. పనోరమా స్టూడియోస్, టి–సిరీస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని సమర్పిస్తున్నాయి. మిక్కీ జే.మేయర్ సంగీతం అందిస్తున్నారు..

# విజయ్ ఆంటోనీ 'లవ్ గురు'



వైవిధ్యమైన సినిమాలను ఎంచుకుంటూ ప్రేక్షకులకు చేరువయ్యారు హీరో విజయ్ అంటో నీ,, ఆయన నటిస్తున్న తాజా చిత్రం లవ్‌గురు... ఆయన తొలిసారిగా రొమాం టిక్ ఎంటర్ టైనర్‌లో నటి స్తున్నచిత్రమిది.. ఇందులో మృణాళిని రవి హీరో యిన్‌గా నటిస్తోంది.. ఈ సినిమాను విజయ్ అంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ అంటోనీ సమర్ప ణలో విజయ్ అంటోనీ నిర్మిస్తు న్నారు.వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తు న్నారు.మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా లవ్‌గురుసినిమాను రంజాన్ సంద ర్భంగా ఏప్రిల్ 11న విడు దల చేస్తున్నారు. కాగా మంగళ వారం ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. పెళ్లయ్యాక ఎదురైన సమస్యల నుంచి హీరోఎలా బయట పడ్డాడు.. భార్యను ప్రేమించటంతెలుసుకున్నాడా? లేదా? అనే అంశాలతో ట్రైలర్ ఫన్ ఎంటర్‌టైనింగ్‌గా అన్పిం చింది.. యూత్,ఫ్యామిలీ ఆడియెన్స్‌కు నచ్చుతుందన్నారు

# 'గేమ్ ఛేంజర్' నుంచి సందడి చేయనున్న తొలిపాట

ఆర్‌ఆర్‌ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్ రూపొందుతున్న సంగతి తెలిసిందే.. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై జీస్టూడియోస్ అసోసియేషన్‌లో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్‌లు ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మెగా అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానోవెయిట్ చేస్తున్నారు.. ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. అందరి



అంచనాలకు తగ్గట్టుగా నిర్మిస్తున్నారు.. రామ్‌చరణ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్‌ను దృష్టిలోపెట్టుకుని గేమ్ ఛేంజర్‌నురూపొందిస్తున్నారు. ఈనేపథ్యంలో మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజుసందర్భంగా తమన్ సంగీత సారధ్యంలో అందిస్తున్న ఈ సినిమా నుంచి బుధవారం ఉదయం 9 గంటలకు జరగండి.. అనే పాటనువిడుదల చేస్తున్నారు. 150కి పైగా థియేటర్లలో ఈ పాటను ప్రదర్శించనున్నారు. ఈచిత్రంలో రామ్‌చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, సునీల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.తమిళ, తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్ లెవల్లో విడుదల చేయనున్నారు.

# శర్వానంద్ 'మనమే' ఫస్ట్ సింగిల్

ప్రామిసింగ్ హీరో శర్వానంద్ 35వ చిత్రం మనమే...దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. కృతి ప్రసాద్,ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఏడిద రాజా ఈచిత్రానికి అసోసియేట్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేయటానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారు.. అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్న ఈచిత్రం



ఫస్ట్‌సింగిల్‌కు సంబంధించి అప్‌డేట్‌తో ముందుకు వచ్చారు.. ఇక నా మాటే..పాటను మార్చి 28న విడుదల చేయనున్నారు.. సాంగ్ పోస్టర్‌లోశర్వానంద్ ట్రెండీఅవతార్‌లో కన్పించారు.. యూనిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలోకృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తుండా, చైల్డ్ ఆర్టిస్టు విక్రమ్ ఆదిత్య కీలకపాత్రలో కన్పించనున్నాడు.

# మళ్లీ టాలీవుడ్‌కు రావాలనుకుంటున్నా: నటి ప్రశాంతి హారతి

**పెళ్లాం ఊరెళితే. ఇంద్ర వంటి సూపర్‌హిట్ చినరతాల్లో కీలక పాత్రల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న ప్రశాంతి హారతి.. వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాక కుటుంబంతో అమెరికా లో సెటిల్ అయ్యారు. అక్కడ ఆమె ఓంకార అనే కూచిపూడి డ్యాన్స్ స్కూల్ ప్రారంభించారు. నటిగా తన కెరీర్‌లో సుదీర్ఘ విరామం వచ్చింది.. ఇప్పటికీ తనకు యాక్టింగ్ మీద ప్యాషన్ తగ్గలేదని, ఆ ప్యాషన్‌తోనే మళ్లీ టాలీవుడ్‌కు రావాలని అనుకుంటున్నానని తెలిపారు. తాజాగా ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.**

మా కుటుంబం వైజాగ్‌లో ఉండేవాళ్లం. నాకు చిన్నతనం నుంచి ఆర్ట్స్ అంటే ఇష్టం. కూచిపూడి డ్యాన్ నేర్చుకున్నాను.. మా ఇంట్లో సినిమాలు ఎక్కువ చూసేవారు కాదు.. సినిమాలంటే ఆసక్తిలేదు.. కూచిపూడి నేర్చుకున్నాక ఫొటోషూట్స్‌చేశా... అవి చూసి కొన్ని సినిమాల్లో ఆఫర్స్ ఇస్తామన్నారు.. మా ఇంట్లో ఒప్పుకోలేదు..



కొంతకాలం తర్వాత హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యాం.. యాక్టింగ్ పట్ల నా ఆసక్తి గమనించి మా ఇంట్లో వాళ్లు ఎట్టకేలకు ఒప్పుకున్నారు.. అలా శ్రీనివాసరెడ్డి డైరెక్టు చేసిన ఫిబ్రవరి 14 నెక్లెస్‌రోడ్ అనే సినిమాతో హీరోయిన్‌గా అడుగుపెట్టా.. ఆ తర్వాత మణిశర్మ గారు నిర్మించిన రూపాయి అనే చిత్రంలో నటించాను.. ఇంతలో బాలాజీ టెలీ ఫిలింస్ సీరియల్స్‌లో నటించే అవకాశాలు వచ్చాయి. అలా ముంబై వెళ్లాను... ఆ తర్వాత ఇంద్ర సినిమా కోసం అడిగారు.. ఆ చిత్రంలో నటించాను.. అలా నాకెరీర్ కొనసాగింది. పెళ్లయ్యాక మా వారితో యుఎస్ వెళ్లాను. అప్పటి నుంచి వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించాను.. అక్కడ ఓంకార అనేకూచిపూడి డ్యాన్స్ స్కూల్ స్టార్ట్‌చేశా... మన నృత్య రూపకాలు,రేపటి తరానికిక కూడ అందాలనేది నాకోరిక... ఈ ఆశయంతోనే క్లాసికల్ డ్యాన్స్‌పై ఆసక్తి ఉన్న పిల్లలకు కూచిపూడి నేర్పిస్తూ వచ్చా...అక్కడి వారికి తెలుగు సరిగా తెలియదు. పాటలోని అర్థాలను ఇంగ్లీషులో వివరించి చెప్పేవాళ్లం . మా పాప తాన్య నా వద్దే కూచిపూడి నేర్చుకుంది.. పాపతో తెలుగింటి సంస్కృతి అనే మ్యూజిక్ వీడియో రూపొందించా.. మా పాప తాన్యకు ఇపుడు 16 ఏళ్లు.. తన ఏజ్‌కు దగ్గ మంచి అవకాశం వస్తే తాన్యను కూడా ఇండస్ట్రీకి పరిచయంచేసేందుకు మా ఫ్యామిలీకి ఎలాంటి అభ్యంతరం లేదు. మనకు చాలా సినిమాల్లో హీరోయిన్‌క్యారెక్టర్లు కంటే కథలో కీలకమైన కొన్నిక్యారెక్టర్లు గుర్తుండిపోతాయి. పెళ్లా ఊరెళితే.. సినిమాలో నేనుచేసిన సునీల్ వైఫ్ క్యారెక్టర్ చూడండి.. ఎంతో అమాయకంగా ఉంటుంది.. ఇప్పటికీ ఒక ఇన్నోసెంట్ వైఫ్ క్యారెక్టర్ అంటే ఆ పాత్ర గుర్తుకొస్తుంది... అలాంటి కథలో కీలకంగా ఉండే ప్రాధాన్యత గల పాత్రల్లోనటించాలని అనుకుంటున్నాను..ఇలాంటి మంచి క్యారెక్టర్లు ఆఫర్స్ వస్తే సినిమాలతోపాటు ఓటిటి వెబ్‌సిరీస్, షార్ట్‌ఫిలింస్‌లో నటించాలని ఉంది.ఇపుడు మూవీస్ కంటెంట్‌లో చాలా కొత్తదనం వచ్చింది.. వెబ్‌సిరీస్‌లు, సినిమాలు చాలా ఇన్నోవేటివ్‌గా ఉంటున్నాయి. లేడీ ఓరియెంటెడ్ మూవీస్, వెబ సిరీస్‌లు పెరిగాయి.

# సమస్యతో బాధపడుతున్నారా !

ప్రతీరోజూ బిజీ బిజీగా గడుపుతున్న జీవితంలో మనం మన ఆరోగ్యాన్ని పట్టించుకోము. అందులో మన ముఖము, జుట్టుల గురించి అయితే అసలు ధ్యాసే ఉండదు. పలువురితో సాగుతున్న క్రమంలో వీటివలన ఎన్నో సమస్యలను ఎదుర్కుంటూ ఉంటాం. ఇతరులతో హేళనలను భరిస్తూ ఉంటాం. ఇకపై ఇలాంటి వాటికి చెక్ పెట్టేలా ఈ అద్భుతమైన బ్యూటీ టిప్స్ మీ కోసమే...



**బార్లీతో మేని మిలమిల...**

ఒక పాత్రలో బార్లీ గింజల పొడిని తీసుకుని అందులో కొద్దికొద్దిగా గోరువెచ్చటి నీళ్లు పోసుకుంటూ ముద్దలా కలుపుకోవాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. పావుగంట తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచుచేస్తే మచ్చలు, మృత కణాలు తొలగిపోయి చర్మం ప్రకాశవంతంగా తయారవుతుంది.

**మిరియాలతో చుండ్రుకు చెక్ !...**

మిరియాల ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయని అందరికీ తెలుసు. అయితే ఆరోగ్యానికే కాదు జుట్టు సంరక్షణకు సైతం మిరియాలు ఉపయోగపడతాయి. ముఖ్యంగా చుండ్రు సమస్యను చాలా సులువుగా పోగొట్టే సత్తా మిరియాలకు ఉంది. ఇందుకోసం ఒక ఉల్లిపాయను తీసుకుని పొట్టు తీసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లో వేసి వీటితోపాటు టేబుల్ స్పూన్ నల్ల మిరియాలు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి.




ఇలా గ్రైండ్ చేసుకున్న మిశ్రమంనుంచి జ్యూస్‌ను సపరేట్ చేసుకోవాలి. ఇప్పుడు ఈ జ్యూస్‌లో టేబుల్ స్పూన్ ఆవనూనె, టేబుల్ స్పూన్ అలోవెరా జెల్ వేసుకుని అన్నీ కలిసేలా బాగా కలుపుకోవాలి. దీంతో ఒక హెయిర్ టానిక్ రెడీ అవుతుంది. ఈ టానిక్‌ను మాడుకు పట్టించి 10 నిమిషాల పాటు మసాజ్ చేసుకోవాలి. గంట తర్వాత మైల్డ్ షాంపూతో శుభ్రంగా తలస్నానం చేయాలి. ఇలా చేస్తే ఎంత తీవ్రంగా ఉన్న చుండ్రు అయినా మాయం అవడంతోపాటు తెల్ల జుట్టు త్వరగా రాకుండా ఉంటుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.

# 'పిచ్'లో మాట్లాడుతున్నారా?

బంధమేదైనా సుదీర్ఘకాలం అరమరికలు లేకుండా కొనసాగితే గొప్పేకదా! నలుగురిలోనూ మనం గౌరవంగా కనిపించటం కంటే ఆవాల్సింది ఏముంది. ఇవన్నీ మీరూ సొంతం చేసుకోవాలా... కొందరు మాట్లాడితే, పోట్లాడినట్లే ఉంటుంది. మరికొందరు చిన్న విషయాన్నీ పెద్దగా అరుస్తూ చెప్పేస్తుంటారు. వినేవాళ్లకు మాత్రం ఎప్పుడెప్పుడు వీళ్ల సంభాషణ ముగిస్తారా అనిపిస్తుంటుంది. మాట్లాడే తీరు ఇలా ఉంటే ఇక ఎవరైనా స్నేహం చేయడానికీ, ముఖ్యంగా జీవితాన్ని పంచుకోవడానికీ ఎలా ఇష్టపడతారు చెప్పండి. ఎవరైతే మాట్లాడేటప్పుడు లో పిచ్‌లో మాట్లాడతారో అటువంటి వారిని అబ్బాయిలు ఇష్టపడతారట. వాళ్లతో కలిసి నడుద్దామనుకుంటారట. ఇక అమ్మాయిలూ గొంతు దగ్గించి మాట్లాడే అబ్బాయిలను చూసి ఇంప్రెస్ అవుతారని తాజా పరిశోధనల్లో వెల్లడైంది. నలభై ఏళ్ల మగవారూ గొంతు తగ్గించి మాట్లాడితే వారిని గౌరవప్రదమైన వ్యక్తులుగా పరిగణిస్తారట.

దీన్నిబట్టి అమ్మాయి, అబ్బాయి, ఎవరైనా సరే నిదానంగా, తక్కువ గొంతుతో మాట్లాడే వారినే



ఇష్టపడతారు. అటువటి వారితోనే స్నేహమైనా, పెళ్లయినా, సామాజిక బంధాలైన సుదీర్ఘకాలం కొనసాగించాలనుకుంటారు. మరి మీరు ఎలా మాట్లాడుతున్నారు?

# పిల్లలు, కెరియర్ సమన్వయం

**మాతృత్వం ఓ మధురానుభూతి. కానీ ఆ ప్రయాణంలో శారీరకంగా, మానసికంగా, భావోద్వేగాలపరంగా,** సామాజికంగా మనం ఎదుర్కొనే సవాళ్లనేకం. ఓవైపు తల్లిగా బాధ్యతలు నెరవేరుస్తూ, మరోవైపు కెరియర్‌నీ సమన్వయం చేసుకోవడం అంత తేలికేం కాదు. అందుకే చాలామంది ఉద్యోగినులు ప్రమోషన్లూ, వేతనాల విషయంలో రాజీపడుతున్నారు. కొంతమందైతే అసలు ఉద్యోగాన్నే వదిలేస్తున్నారు. ఈ పరిస్థితినే 'మదర్‌హుడ్ పెనాల్టీ'గా అభివర్ణిస్తున్నారు నిపుణులు. తొలి బిడ్డ పుట్టిన మొదటి ఏడాది 24 శాతం మహిళలు ఉద్యోగాల్ని వదిలేస్తుంటే, ఐదేళ్ల



తర్వాతా చేరనివారు. 17 శాతం. పదేళ్లయ్యాకా కూడా చేరని మహిళలు 15 శాతమట. ఇప్పుడిప్పుడే భర్తా.. పిల్లల బాధ్యతల్ని పంచుకోవడం సంతోషించదగ్గ విషయమే అయినా, ఆడవాళ్లు చేసే పనిలో మూడో వంతు మాత్రమే చేస్తున్నారట. ఇప్పటికీ చాలామంది మహిళలపై ఇల్లూ, ఉద్యోగంతో పాటు అదనపు పనిభారం ఉంటూనే ఉంటుంది.

నిజానికి అమ్మకాని మహిళలకూ, తల్లులకూ మధ్య వేతనాల్లో ఉండే తేడా ఆడా, మగా వేతనాల్లో ఉండే భేదం కంటే ఎకువకవట. ఎందుకంటే తల్లయిన మహిళ సమర్థవంతంగా పనిచేయలేదనీ, ఎక్కువగా భావోద్వేగాలకు లోనవుతుంటారనీ భావించడమే అందుకు కారణమట. పిల్లల బాధ్యతలతో ఈ 'మమ్మీట్రాక్'లో పడి చాలామంది మహిళలు తమ సామర్థ్యాల కంటే తక్కువ ఉద్యోగాల్లో సర్దుకు పోతున్నారు. కెరియర్లో ఎదిగే అవకాశాలు పోగొట్టుకుంటు న్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే నిజానికి ప్రభుత్వ విధానాలు మాత్రమే సరిపోవు. ఇంట్లోనూ, సంస్థల ఆలోచనా విధానాల్లోనూ మార్పు రావాల్సి ఉంది. అప్పుడే సమానత్వం సాధించగలం. అమ్మ మోస్తోన్న ఈ శిక్షను తగ్గించగలం.

# స్త్రీల కుటుంబ హింస నుంచి కాపాడుతూ..

**ప్రతి స్త్రీలో ఒక దుర్గ ఉంటుంది. కాని ఆ దుర్గను అదిమి పెట్టేలా కుటుంబం, సమాజం ఆమెను తీర్చి దిద్దుతాయి. దాంతో తన మీద ఏ అన్యాయం జరిగినా చెప్పలేని స్థితిని చేరుతుంది. నువ్వు దుర్గవి. పోరాడు' అని చెప్తారు బెంగళూరులోని 'దుర్గ ఇండియా' టీమ్ సభ్యులు, ప్రియా వరదరాజన్ అనే యాక్టివిస్ట్ ఏర్పాటు చేసిన ఈ గ్రూప్ స్త్రీలను కుటుంబ హింస నుంచి.. లైంగిక వేధింపుల నుంచి కాపాడటానికి పని చేస్తోంది. వారి పోరాటానికి శక్తినిస్తోంది.**

ప్రతి ఒక్కరూ మార్పు కోసం ఎదురు చూస్తారు. మనమే మార్పు కోసం ప్రయత్నిద్దామని ఎందుకు అనుకోరు.. ఎదురు చూస్తూ కూర్చుంటే మార్పు వస్తుందా? అంటారు ప్రియా వరదరాజన్. బెంగళూరులో 'దుర్గ ఇండియా' అనే సంస్థ స్థాపించి స్త్రీల సమస్యలపై పని చేస్తున్న ప్రియ ఇటీవల బెంగళూరు మాల్‌లో ఒక వ్యక్తి స్త్రీలను అసభ్యంగా తాకడం గురించి ప్రస్తావిస్తూ 'పబ్లిక్ ప్లేసుల్లో- బహిరంగ ప్రదేశాల్లోగాని ఆన్‌లైన్‌లోగాని స్త్రీల గౌరవ మర్యాదలకు భంగం కలిగిస్తే అలాంటి వారిపై చర్య తీసుకునేందుకు బాధిత మహిళకు అండగా ఉంటే కలిగే ధైర్యం వేరు. తోటి మహిళలతో వారు చెప్పుకునేవి వేరు అలాంటి వారికి యోగ్యులైన కౌన్సెలర్లతో కౌన్సెలింగ్ చేయించి దిలాసా ఇప్పిస్తాము. అంతేకాదు బాధితులను వెంటబెట్టుకొని- ఆ స్టేషన్‌కుపో ఈ స్టేషన్‌కు పో అనే బాధ లేకుండా బెంగళూరులో వన్ స్టాప్ సెంటర్స్‌లో ఫిర్యాదు చేయిస్తాము.



తోడుగా మేమొస్తే బాధితులు ఫిర్యాదు చేయడానికి జంకరు. ఎటొచ్చీ వారికి తోడు నిలిచే స్త్రీల బృందాలు అన్ని చోట్లా ఉండాలి అంటుంది ప్రియ. మగాడు ఎందుకు అలా చేస్తాడు? .... గతంలో సమాజంలో స్త్రీలకు ఏదైనా సమస్య వచ్చి ఆమె బయటకు చెప్పినప్పుడు- ఆమెలో ఏ దోషం ఉందో అన్నట్టుగా నిందను ఆమె మీదే వేసేవారు ఉండేవారు. వారి భావజాలాన్ని మార్చడమే చేయవలసింది. స్త్రీకి ఏదైనా అన్యాయం జరిగినప్పుడు ఆ మగాడు ఆమెతో అలా ఎందుకు చేశాడు అని ఆలోచించేలా చేస్తే సగం మార్పు వచ్చినట్టే. ఇంట్లో, వీధిలో, ఆఫీసులో స్త్రీలు ఆత్మాభిమానంతో ఉండాలంటే మగాళ్లు మారాలి. అందుకు ఒకరోజు సరిపోదు. ఒకరు పని చేస్తే సరిపోదు. ప్రతి ఒక్కరం ఏదో ఒక మేరకు పని చేయాల్సిందే అంటుంది ప్రియ.

**అందరినీ 'దుర్గ'లుగా మారుస్తూ...** అన్యాయం జరిగితే వెరవకుండా ప్రతిఘటించమని ప్రియ ఆధ్వరయంలో 'దుర్గల' బృందం చైతన్యం కార్యక్రమాలు నిర్వహిస్తోంఇ. స్కూళ్లలో, కాలేజీలలో, బస్తీలలో తిరుగుతూ స్త్రీలకు తమ హక్కులను చట్టపరమైన రక్షణను, సహాయం చేసే బృందాలను తెలుపుతుంది. నేను ఒంటరిదాన్ని కాను అని స్త్రీ అనుకుంటే చాలు.. ఆమె పోరాడగలదు అంటుంది ప్రియ. ఇంత ప్రయత్నం చేసే ప్రియ లాంటి వారి సంఖ్య ఎంత పెరిగితే దుర్గలకు అంత శక్తి పెరుగుతుంది.

**చెలి చిట్కా** పాతబ్రెడ్ పసందుగా వుండేటట్లు చేసేటందుకు పాలతో దాన్ని తుడవండి 15 నిమిషాల సేపు ఒక మితమైన వేడిగల ఓవెన్‌పై పెట్టండి పైపొర పెళపెళ లాడుతుంది రుచిగా ఉంటుంది.

# పోషకాల ఖర్జూరాలు..

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

✦. పొటాషియం ఎక్కువగా లభించే ఖర్జూరాలు తినడం వల్ల గుండె కొట్టుకునే రేటు, రక్తపోటు అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా జాగ్రత్త పడచ్చు.

✦. ఖర్జూరం పండ్లలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, విటమిన్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం.

✦ ఖర్జూరాల్లో కొలెస్ట్రాల్, క్యాలరీలు తక్కువగా, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగి, బరువు అదుపులో ఉంచుకోవచ్చు.

✦ ఖర్జూరం పండ్లలో యాంటీఆక్సిడెంట్ల రూపంలో ఉండే విటమిన్ 'ఎ' కంటికి చాలా మంచిది. ఈ పండు వల్ల రేచీకటి, ఇతర కంటి సమస్యలు కూడా దూరమవుతాయి.

✦ క్యాల్షియం, మెగ్నీషియం, కాపర్ వంటి ఖనిజాలు ఈ పండులో అధికంగా లభిస్తాయి. క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా ఉంచడానికి.. కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి, మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

✦ ఖర్జూరాలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు.



బాగా సన్నగా ఉండి బరువు పెరగాలనుకునేవారికీ మంచి ఫలితాన్నిస్తాయి.

✦ ఖర్జూరం పండు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. అందుకే రంజాన్ ఉపవాస దీక్షల సమయంలో ఈ పండుని ఆహారంగా తీసుకుంటారు.

✦ మలబద్ధకంతో బాధపడేవారు కొన్ని ఖర్జూరాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున వాటిని తిని, ఆ నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది.

✦ ఖర్జూరంలో ఉండే వివిధ పోషకాలు శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి.

✦. ఖర్జూరాల్లో ఉండే విటమిన్ 'బి6' వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

✦ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఖర్జూరాలు తమ వంతు పాత్ర పోషిస్తాయి.

✦ మూత్రపిండాల్లో ఏర్పడిన రాళ్ల కరగాలంటే ఖర్జూరాల్ని తరచూ తినాలి. అలాగే కొంతమందికి మూత్రం సరిగ్గా రాకపోవడం, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు.. తదితర సమస్యలుంటాయి. ఇవన్నీ ఖర్జూరం తినడం వల్ల తగ్గే అవకాశం ఉన్నాయంటున్నారు వైద్య నిపుణులు.

# చెరకు రసంతో చర్మ కాంతి !

**ఎండగా ఉన్నప్పుడు రోడ్డు పక్కన కనిపించే చెరకు రసం బండిని చూస్తే అమృతం దొరికినంత ఆనందమేస్తుంది కాస్తంత అల్లం, నిమ్మరసం తగిలించిన తాజా చెరకు రసం తాగితే అలసట, నీరసం మాయమై శరీరం శక్తిని పుంజు కుంటుంది. ఇలా ఆరోగ్యానికే కాదు. అందానికి, కేశ సౌందర్యా నికి కూడా రసం మేలు చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు.**

★ చెరకురసంలో ముల్తానీ మట్టిని కలిపి పేస్ట్‌లా చేసుకుని ముఖానికి పట్టిస్తే చర్మంపై ఉన్న నల్లమచ్చలు తొలగిపోతాయి. ఇందులో ఉండే సమ్మేళనాలు చర్మకణాలను పునరుత్తేజితం చేస్తాయి.

★ చెరకు రసంలో తేనె కలిపి పావుగంట పాటు చర్మానికి మర్దన చేయాలి. తర్వాత ఇరవై నిమిషాల పాటు ఉంచి కడిగేయాలి. వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది.

★ కాఫీపొడికి కాస్త చెరకురసాన్ని చేర్చి స్క్రబ్‌లా ఉపయోగిస్తే చర్మం కాంతులీనుతుంది.

★ నిమ్మరసం, యాపిల్ జ్యూస్, ద్రాక్ష రసం, కొబ్బరి పాలు, చెరకు రసం.. వీటన్నింటినీ సమపాళ్లలో తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై ఉన్న మొటిమలు, మచ్చలు తొలగిపోయి మేనికి మెరుపు వస్తుంది.



★ చర్మాన్ని యవ్వనంగా, బిగుతుగా ఉంచడానికి మామూలు ఐస్‌క్యూబ్‌ల కన్నా చెరకు రసంతో తయారు చేసుకున్న ఐస్ క్యూబ్‌లను వాడితే రెట్టింపు ఫలితాలుంటాయి.

★ బొప్పాయి గుజ్జులో చెరకు రసాన్ని కలిపి పట్టించడం వల్ల చర్మం బిగుతుగా తయారవుతుంది.

★ నాలుగు చెంచాల చెరకు రసానికి రెండుచెంచాల నెయ్యి చేర్చి, చర్మానికి మర్దన చేస్తే ఎండ వల్ల కమిలిన చర్మం తిరిగి కొత్త నిగారింపును సంతరించుకుంటుంది.

★ లీటరు నీటిలో గుప్పెడు పుదీనా ఆకులు, పావు లీటరు చెరకు రసం కలిపి, మరిగించి ఆవిరి పట్టుకుటే చర్మం తేటగా తయారవుతుంది.

★ ఎటువంటి పదార్థాలూ కలపకుండా ప్యూర్ చెరకు రసాన్ని ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు చర్మానికి పట్టిస్తే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా మారుతుంది.

**కురులకు కొత్త కళ..**

★ ప్రతిరోజూ చెరకు రసం తాగడం వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.

★. చెరకు రసాన్ని కుదుళ్లకు పట్టించి గంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే పొడిబారిన జుట్టు తిరిగి పట్టులా మెరుస్తుంది.

★. చెరకు రసం జుట్టుకు సహజమైన కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.

# వంటలో జాగ్రత్తలు ..

కొన్ని రకాల కూరగాయలు, మాంసం వండే విషయంలో.. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకో చూడండి మరి..

**బంగాళాదుంపలు :...** బంగాళా దుంపల్ని మరీ చిన్న చిన్న ముక్కలుగా కోసి ఉడికించకూడదు. అలా చేస్తే వాటిలోని పోషక విలువలు పోతాయి. అందుకే బంగాళాదంపల్ని బాగా కడిగి మధ్యలో చిన్నగా కోసి పొట్టుతో ఉండికించాలి. అలా చేయడం వల్ల దుంపల పొట్టులో ఉండే పీచు పోదు. ఇతర పోషకాలూ అందుతాయి.

**క్యాబేజీ :..** చాలామంది క్యాబేజీని ఉడికించి కూర చేస్తారు. ఇలా ఉడికించినప్పుడు అందులో శరీరానికి మేలు చేసే గుణాలన్నీ వృథాగా పోతాయి. అందుకే దీన్ని ఉడికించేటప్పుడు నీళ్లలో నూనె లేదా కాస్త వెన్న వేయాలి. అప్పుడే పోషకాలు పోవు.



క్యాబేజీని అతిగా ఉడికించినా, వేయించినా సల్ఫర్ విడుదలై దాని రుచి మారే ప్రమాదముంటుంది.

**ఉల్లిపాయలు..** సలాడ్లు, బర్గర్లు, శాండ్‌విచ్ వంటి వాటిల్లో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేస్తుంటాం. నిజానికి ఇది మంచి పద్ధతి. పచ్చి ఉల్లిపాయల్లో సల్ఫర్ ఉంటుంది. ఇది జీవక్రియ రేటును పెంచుతుంది. కాబట్టి వాటిని వేయించకూడదు.

వీటిని ఎక్కువ మంట మీద ఉడికిస్తే అందులో ఉండే మాంసకృత్తులు నశించిపోతాయి. ఆరోగ్యానికి హాని చేసే కార్సినోజెనిక్ కాంపౌండ్లు, హెటరో సైక్లిక్ అమైన్స్ విడుదలవుతాయి. అందుకే తక్కువ మంట మీద ఉడికించాలి.

# గమ్యానికి గమకం



ఇహపరాలకు సంబంధించిన విషయాలను ప్రస్తావించింది సుపర్ణసూక్తం. సుపర్ణం అంటే రెండు రెక్కలున్న ప్రాణి. కొమ్మపైనున్న రెండు పక్షుల్లో ఒకటి రావిపళ్లు తింటోంది. రెండోది చూస్తోంది. ఒకటి కర్మఫలం అనుభవించే జీవాత్మ. రెండోది కర్మకు తగ్గ ఫలాన్ని నిర్ణయించే పరమాత్మ. సుపర్ణ శబ్దం సూర్యుడికి, గరుతమంతుడికి, జీవాత్మకు సమానం. కర్మసాక్షి అయిన సూర్యుడికి పగలూ రాత్రి.. గరుత్మంతుడికి శక్తి, భక్తి.. జీవుడికి ప్రాణం. జ్ఞానం రెక్కలతో సమానం. మనిషిలో సూర్యుడిద్వారా ప్రాణశక్తి, గరుడుడికి ద్వారా సూక్ష్మ బుద్ధి ప్రవేశించి జీవాత్మను జీవుడిగా మార్చాయి. అతడిలోని చైతన్యం కర్మలకు పురిగొలిపి కర్మఫలాలను తినిపిస్తుంది. అందుకే అతడు రాగ ద్వేషాలకూ, కష్ట సుఖాలకూ ఆహారమౌతాడు. మనిషి భోక్తాసుపర్ణుడు. స్వార్థం రెక్క విప్పితే సుడిగుండం, త్యాగం రెక్క విప్పితే మోక్షగుండం. సూర్యుడు ఆత్మకారకుడు. పగలంతా లోకాలను వెలిగించి, రాత్రి పడమటి సముద్రంలో తల దాచుకుంటాడు. రెక్కలార్చి గగన విహారం చేసే ఎర్రని పక్షి, నీటిని పీల్చుకుని, వర్షం కురిపిస్తుంది తృప్తినిస్తుంది. జీవరాశిని రక్షిస్తుంది- అని రుగ్వేదం సూర్యుణ్ణి వర్ణిస్తుంది. గరుత్మంతుడు తల్లి దాస్యం తప్పించడానికి స్వర్గాన్ని జయించి అమృతం తెచ్చాడు. పని పూర్తయిన వెంటనే తిరిగెళ్లి అమృతకలశాన్ని ఇంద్రుడికే సమర్పించాడు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ వైరాగ్యంతో జీవన్ముక్తిని పొందడమే జీవిత పరమార్థం. నిష్కామకర్మ మార్గమే గమ్యానికి గమకం.

ఆధ్యాత్మికం


# పావుగంటలో ఛాట్ మసాలా ..



ఛోలే, భేల్‌పురి, ఆలూ ఛాట్, ఫ్రైట్ ఛాట్, సలాడ్, పకోడీలు.. అలా అనేక పదార్థాల్లో ఛాట్ మసాలా వేస్తాం. ఆ రుచీ, వాసన ఎంతగా నోరూరిస్తుందో మనందరికీ తెలిసిందే! ఇంతకీ దాని కొనుక్కోకుండా ఇంట్లోనే చేయలేమా అంటే సంతోషంగా చేసుకోవచ్చు. ఛాట్ మసాలా పౌడర్ చేసేందుకు ధనియాలు, జీలకర్ర పావు కప్పు చొప్పున, ఎండుమిర్చి రెండు, డ్రై జింజర్ పౌడర్ చెంచా, మిరియాలు రెండు టేబుల్ స్పూన్లు, ఏడెనిమిది లవంగాలు, సగం జాజికాయ, ఆమ్‌చూర్ పౌడర్ పావు చెంచా, ఇంగువ అరచెంచా, పుదీనా ముప్పావు కప్పు, చెంచా ఉప్పు తీసుకోవాలి. కడాయిలో పుదీనా ఆకులు వేసి సన్న సెగ మీద వేయించి పళ్లెంలోకి తీయాలి. అదే కడాయిలో జీలకర్ర, ధనియాలు వేయించాలి. అవి తీసి.. మిరియాలు, లవంగాలు, జాజికాయ ఎండు మిర్చి వేసి వేయించాలి. మంచి సువాసన వస్తున్నప్పుడు వీటిని కూడా తీసి పళ్లెంలో వేయాలి. చల్లారాక అన్నిటినీ మిక్సీ జార్‌లో వేసి.. డ్రై జింజర్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, ఇగువ, ఉప్పు జతచేసి గ్రైండ్ చేస్తే ఘుమఘుమలాడే ఛాట్ మసాలా పౌడర్ రెడీ.

# కారం ఎక్కువ తింటే?

కారం బాగా తగ్గించండి. లేదంటే అల్సర్లు, ఎసిడిటీ లాంటి సమస్యలు వస్తాయనే హెచ్చరికలు విని భయపడుతుంటాం కదూ! అందులో నిజం లేదని కాదు. కానీ హార్వర్డ్స్ టి.హెచ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఏడేళ్ల దాదాపు 5 లక్షల మంది మీద జరిపిన అధ్యయనంలో స్పైసీ ఫుడ్ తినేవారికి ఆయుర్దాయం ఎక్కువని తేలింది. అలాగని మరీ ఎక్కువ కారం తిని సమస్యలు కొనితెచ్చుకోకండి.



# గవాస్కర్ ట్రోఫీలో పెరిగిన మరో టెస్టు



## బిసిసిఐ, క్రికెట్ ఆస్ట్రేలియా కీలక నిర్ణయం

## ఈ యేడాది నవంబరు చివరిలో టెస్టు సిరీస్‌కు అవకాశం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** క్రికెట్ హిస్టరీలోనే రెండు దేశాల మధ్య జరిగే టెస్ట్ సిరీస్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. ఇటువంటి సిరీస్‌లలో విజయం సాధించడం అంటే ఆయా దేశాల క్రికెట్ జట్లు ప్రతిష్టాత్మకంగా భావిస్తాయి. అటువంటి సిరీస్‌కు చెందిన భారత్-ఆస్ట్రేలియా మధ్య ఈ ఏడాది చివర్లో జరిగే మార్క్యూ బోర్డర్ గవస్కర్ ట్రోఫీకి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకూ భారత్-ఆస్ట్రేలియా మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగేవి. కాని తాజాగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ), క్రికెట్ ఆస్ట్రేలియా సంయుక్తంగా ఈ సిరీస్‌పై కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇక నుండి ఈ సిరీస్ రింద 4 మ్యాచ్‌లు కాకుండా అదనంగా మరో మ్యాచ్‌తో కలిపి మొత్తం 5 మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తాజాగా ప్రకటించాయి. దీంతో 1991-92 సీజన్ తర్వాత మొదటిసారిగా ఈ ఏడాది చివర్లో భారత్, ఆస్ట్రేలియా సిరీస్‌లో భాగంగా ఐదు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. 2024-25 సిరీస్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్ త్వరలోనే విడుదల కానుంది. దీనికి సంబంధించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు చేసిన పోస్టులో 1991-92 తర్వాత మొదటిసారిగా, ఆస్ట్రేలియా, భారత్ టెస్టుల సిరీస్‌లో పోటీపడతాయని పేర్కొంది. బోర్డర్ గవస్కర్ ట్రోఫీ ఎక్స్‌టెండెట్ సిరీస్ 2024-25 హోమ్ సమ్మర్ షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామని వెల్లడించింది. ఇక భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు జెక్రటరీ జే షా, క్రికెట్ ఆస్ట్రేలియా ఛైర్మన్ మైక్ బైర్డ్‌లు సంయుక్తంగా మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో 'మేము అత్యంత గౌరవంగా భావించే భారత్ క్రికెట్ జట్టు, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు మధ్య జరిగే టెస్ట్ క్రికెట్ గొప్ప వారసత్వాన్ని పరిరక్షించడంలో అకింత భావంలో స్థిరంగా ఉందన్నారు. టెస్ట్ క్రికెట్ అభివృద్ధికి, మరింత ప్రాధాన్యం కల్పించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా, బిసిసిఐ కలిసి కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగానే బోర్డర్ గవస్కర్ ట్రోఫీని ఐదు టెస్టులకు పెంచాం. టెస్టు క్రికెట్ లెగసీని విస్తరించడానికి, దాని వారసత్వాన్ని నిలబెట్టడానికి కృషి చేస్తున్నాం, మా రెండు గొప్ప క్రికెట్ దేశాల మధ్య తీవ్రమైన పోటీ ఉంటుంది. ఈ ఉత్సాహం కారణంగా బోర్డర్ గవస్కర్ ట్రోఫీని ఐదు టెస్టులకు పొడిగించినందుకు సంతోషంగా ఉన్నాం' అని స్పష్టం చేశాయి. కాగా 2018-19, 2020-21లో ఆడిన చివరి నాలుగు సిరీస్‌లలో టీమ్ ఇండియా విజయం సాధించింది. ఇందులోరెండు సార్లు ఆస్ట్రేలియా గడ్డపైనే కంగారూలను ఓడించడం విశేషం. అయితే గత ఏడాది లండన్‌లో జరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆసీస్ భారత్‌ను ఓడించింది. ఈ ఏడాది ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రారంభ టెస్టుకు పెర్త్ ఆతిథ్యం ఇవ్వనుంది. క్రికెట్ ఆస్ట్రేలియా పూర్తి షెడ్యూల్ ఇంకా ప్రకటించ లేదు. కానీ ఈ సంవత్సరం నవంబరు నెల చివరిలో సిరీస్ ప్రారంభమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.



## తొలి టీమిండియా ప్లేయర్‌గా కోహ్లీ

### అత్యధికంగా 173 క్యాచ్‌లు అందుకున్న రికార్డ్

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024, సీజన్ 17లో దూకుడుగా ఆడిన కోహ్లీ మరో రెండు రికార్డులను సాధించాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచుతోనే అత్యధిక క్యాచ్‌లు అందుకున్న టీమ్ ఇండియా ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ దంచేశాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. బెయిర్ స్టో బాదిన క్యాచ్‌ను అందుకోవడంతో ఈ మార్క్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అత్యధికంగా 173 క్యాచ్‌లు అందుకున్న టీమిండియా ప్లేయర్‌గా అవతరించాడు. ఇదే మ్యాచ్‌లో విరాట్ మరో క్యాచ్‌ను కూడా పట్టుకున్నాడు. అంతకుముందు ఈ రికార్డ్ టీమ్ ఇండియా మాజీ ప్లేయర్ సురేశ్ రైనా పేరిట ఉండేది. టీ 20 క్రికెట్‌లో అతడు 172 క్యాచ్‌లు పట్టుకున్నాడు. అయితే ఇప్పుడు తాజా మ్యాచ్‌తో సురేశ్ రైనా ఆల్ టైమ్ రికార్డును విరాట్ బ్రేక్ చేసినట్లయింది. ఇక రైనా తర్వాత హిట్ మ్యాన్ రోహిత్ శర్మ 167 క్యాచ్‌లు పట్టుకున్న మూడో వ్యక్తిగా ఉన్నాడు. కాగా టీ 20లో అత్యధికంగా 100 సార్లు 50 ప్లస్ రన్స్ చేసిన తొలి టీమ్ ఇండియా క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. ఓవరాల్‌గా ప్రపంచ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన జాబితాలో కోహ్లీ మూడో స్థానంలో నిలిచాడు. తొలి స్థానంలో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ (110) ఉండగా, ఆ తర్వాతి స్థానంలో డేవిడ్ వార్నర్ (109) కొనసాగుతున్నాడు.

# ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరే జట్లు ఇవే




## పాయింట్ల పట్టికలో తొలి ఐదు జట్లు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024, సీజన్ 17కు సంబంధించి ఆరు మ్యాచ్‌లు ముగిశాయి. అన్ని జట్లూ ఒక్కొక్క మ్యాచ్ ఆడాయి. ఒక రకంగా చెప్పాలంటే మంగళవారం నుండి రెండో రౌండ్ ఆరంభమవుతున్నట్లే. ఈ పరిస్థితుల మధ్య ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌పై అంచనాలను వేస్తున్నారు. ఒక్కో జట్టు ఒక్కో మ్యాచ్ అడిన నేపథ్యంలో అవి ఆడిన తీరు, గెలిచిన విధానం, బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని రంగాల్లోనూ ఆయా జట్ల ప్లేయర్లు చూపిన ప్రతిభ ఆధారంగా ప్లే ఆఫ్స్ చేరే జట్ల గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయని అంచనాలు కడుతున్నారు. కాగా ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ పూర్తయిన మ్యాచ్‌ల్లో లీగ్స్ దశ ముగిసే సరికి పాయింట్ల పట్టికల్లో జట్లు పరిస్థితి ఎలా ఉందనేది వెల్లడవుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌పై పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కోల్‌కత్తా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్‌పై రాజస్థాన్ రాయల్స్, మ ఉంబై ఇండియన్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం సాధించాయి. వీటిని ఆధారంగా చేసుకుని పాంట్ల పట్టిక ఎలా ఉందనే విషయానికి వస్తే రాజస్థాన్, చెన్నై, పంజాబ్, గుజరాత్, కోల్‌కతా జట్లు ఒక్కో మ్యాచ్ గెలిచినప్పటికీ మెరుగైన రన్ రేటు కారణంగా రాజస్థాన్ రాయల్స్ జట్టు పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో ఉంది. ప్రస్తుతానికి +1 నెట్ రన్ రేటు ఒక్క రాజస్థాన్‌కు మాత్రమే ఉంది. +0.77 రన్ రేటు ఉన్న చెన్నై రెండో స్థానంలో, +0.45 రన్ రేటు ఉన్న పంజాబ్ మూడో స్థానంలో, +0.30 రన్ రేటు ఉన్న గుజరాత్ నాలుగో స్థానంలో, +0.20 రన్‌రేటు ఉన్న కోల్‌కత్తా ఐదో స్థానంలో ఉన్నాయి. ఈ ఐదు జట్ల ఖాతాలో రెండేసి పాయింట్ల చొప్పున ఉన్నాయి. ఇక ఆ తర్వాత ఆరో స్థానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఏడో స్థానంలో ముంబై ఇండియన్స్, 8వ స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్, 9వ స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, చివరిదైన 10వ స్థానంలో లక్నో సూపర్ జెయింట్స్ ఉన్నాయి. ఈ ఐదు జట్లు తమ తొలి మ్యాచ్‌లో ఓటమి పాలయ్యాయి. కాగా రానున్న మ్యాచ్‌ల ఫలితాలను బట్టి పాయింట్ల పట్టికలో మార్పులు జరగనున్నాయి.



## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో దీప్తికి పసిడి పతకం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** భారత ఓపెన్ పారా అథ్లెటిక్స్ ఇండర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు అథ్లెట్ జి వాంజీ దీప్తి పసిడి పతకంతో మెరిసింది. బెంగుళూరు వేదికగా జరుగుతున్న 6వ పారా అథ్లెటిక్స్ ఇండర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణలోని ఖమ్మంకు చెందిన యువ అథ్లెటిక్ దీప్తి 400 మీటర్ల పరుగును 1 నిముషం 2 సెకన్లలో పూర్తి చేసి ప్రధమ స్థానంలో నిలిచింది. దీప్తికి ఇది వ్యక్తగత అత్యుత్తమ ప్రదర్శన. ఇదే రేసులో పోటీపడ్డ ఒడిశాకు చెందిన జయంతి బెహెర్ రజతం, హరియాణా అథ్లెటిక్ భువీ అగర్వాల్ కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. కాగా పురుషుల డిస్కస్‌త్రో ఎఫ్ 37 విభాగంలో రవికిరణ్ కాంస్య పతకం దక్కించుకున్నాడు.

# వాణిజ్యం

## 'వృద్ధి'లో పొరబాట్లు చేస్తున్న భారత్: రఘురామ్ రాజన్

**ముంబై, మార్చి 26:** భారత్ తన ఆర్థిక వ్యవస్థకు సంబంధించి అతిగా ప్రచారం చేస్తూ, దాని హైప్‌ను నమ్మి చాలా పొరపాటు చేస్తుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బలమైన ఆర్థిక వ్యవస్థగా మారడానికి ముందు భారత్ గణనీయమైన నిర్మాణసమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఎదుర్కోవాల్సిన అతిపెద్ద సవాలు, శ్రామికశక్తి, నైపుణ్యాలను మెరుగుపరచడం అని రాజన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. 1.4 బిలియన్ జనాభాలో సగానికి పైగా 30 యేళ్లలోపు ఉన్న దేశంలో యువత ఉపాధి కోసం ఎక్కువగా కష్టపడుతున్నారు. భారత్ చేసే పెద్ద తప్పు ఏమిటంటే హైప్‌ను నమ్మడం. చాలా సంవత్సరాలు కష్టపడితేనే భారత్ బలమైన అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా మారుతుందని ఆయన అన్నారు. అలాగే 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యాన్ని కొట్టిపారేశారు. దేశంలో యువ జనాభా పెరుగుతుంది. ముందుగా వారు ఉపాధి పొందడానికి కావాల్సిన సదుపాయాలు అందించాలి. ఆ తర్వాత శ్రామికశక్తికి ఉద్యోగాలు కల్పించాలని ఆయన అన్నారు. కరోనా కారణంగా భారతీయ పాఠశాల పిల్లలచదువు సామర్థ్యం 2012 కంటే ముందు స్థాయికి పడిపోయింది. మూడో తరగతి విద్యార్థులలో 20.5 శాతం మంది మాత్రమే రెండో తరగతి పాఠాన్ని చదవగలరని ఆయన అన్నారు. భారత దేశంలో అక్షరాస్యత రేట్లు వియత్నాం వంటి ఇతర ఆసియా దేశాల కంటే తక్కువగా ఉన్నాయి. దీనిని పెంచడానికి తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. అలాగే భారత్ స్థిరమైన ప్రాతిపదికన 8శాతం వృద్ధిని సాధించడానికి చాలా ఎక్కువ కష్టపడాల్సి ఉందని రాజన్ అన్నారు. బడ్జెట్‌లో ఉన్నత విద్య కోసం కంటే చిప్‌ల తయారీకి రాయితీలపై ఎక్కువ ఖర్చు చేయాలని మోడీ ప్రభుత్వం చేసిన విధానాలు తప్పు అని రాజన్ అన్నారు. భారత్‌ను సెమీ-కండక్టర్‌ను గమ్యస్థానంగా మార్చడానికి వ్యాపారాలకు 760 బిలియన్ రూపాయలు రాయితీలు ఇవ్వగా, అదే ఉన్నత విద్య కోసం మాత్రం 476 బిలియన్ రూపాయలను కేటాయించారు. విద్యా వ్యవస్థను చక్కదిద్దే పని చేయకుండా చిప్‌ల తయారీ వంటి ఉన్నతమైన ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఉన్నత విద్య ద్వారా ఆ పరిశ్రమలకు అవసరమైన మంచి ఇంజినీర్లను తయారు చేయవచ్చని ఆయన అన్నారు. విద్యను మెరుగుపరచడంతో పాటు, అసమానతను తగ్గించడం, శ్రమతో కూడిన ఉత్పత్తిని పెంచడం వంటి అనేక విధాన ప్రాధాన్యతల ద్వారా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా రాజన్ అన్నారు.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 361పాయింట్లు నష్టపోయి 72,470 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 92 పాయింట్లు కోల్పోయి 22,004 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, టాటామోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, ఎస్‌బిఐఎన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, భారతీఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో బ్యాంకు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5శాతం తగ్గగా, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్ 0.5-1శాతం పెరిగాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7శాతం పెరిగి స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ బోర్డు నిర్మాణాత్మక మంత్లీ మేనేజ్‌మెంట్ మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌నుసంస్థాగతీకరించింది. 3ఎం ప్రోగ్రామ్ యొక్క లక్ష్యం ఎండి అండ్ సిఇఒ ప్రతిపాదించిన 20శాతం ఎబిటా మార్జిన్‌తో సహా కీలక పనితీరు కొలమానాలను సాధించడానికి నిర్వహణ బృందానికి మార్గనిర్దేశం చేస్తున్నట్లు తెలిసింది. యూకే డాలరుతో రికవరీ, ముడి చమురు ధరల పెరుగుదల అంచనాలతో రూపాయి ప్రతికూల వాతావరణం నెలకొంది.



## అదానీ చేతికి గోపాల్‌పూర్ పోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 26:** గోపాల్‌పూర్ పోర్టును అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్‌కు విక్రయించినట్లు షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ మంగళవారం ప్రకటించింది. తమ ఆస్తుల నగదీకరణ ప్రణాళికలో భాగంగా రూ.3,350 కోట్ల విలువ వద్ద దీన్ని అమ్మినట్లు చెప్పింది. ఒడిశాలో నిర్మాణ దశలో ఉన్న ఈ నౌకాశ్రయాన్ని ఎస్‌పి గ్రూప్ 2017లో కొనుగోలు చేసింది. గోపాల్‌పూర్ పోర్టు వార్షిక సామర్థ్యం 20 మిలియన్ మెట్రిక్ టన్నులు. గ్రీన్‌ఫీల్డ్ ఎల్‌ఎన్‌జి రీగ్యాసిఫికేషన్ టెర్మినల్ ఏర్పాటుకు ఇటీవలే పెట్రోనెట్ ఎల్‌ఎన్‌జితో ఈ రేవు ఒప్పందం కుదుర్చుకుంది. దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో నగదు ప్రవాహాన్ని సమకూరుస్తుందనే అంచనాలున్నాయి. గత కొన్ని నెలల్లో నౌకాశ్రయాల నుంచి ఎస్‌పి గ్రూప్ పెట్టు బడులను ఉపసంహరించుకోవడం ఇది రెండోసారి. గతంలో మహారాష్ట్రలోని ధరమ్‌తర పోర్టును రూ.710 కోట్లకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా లిమిటెడ్‌కు విక్రయించింది. దీన్ని 2015లో కొనుగోలు చేసి వార్షిక సామర్థ్యాన్ని ఒక మిలియన్ టన్నుల నుంచి 5 మిలియన్ టన్నులకు పెంచింది. రుణాలను తగ్గించుకొని కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడంలో ఈ పెట్టుబడుల ఉపసంహరణలు కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నామని ఎస్‌పి గ్రూప్ అధికార ప్రతినిధి తెలిపారు. తద్వారా భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా తమ కీలక వ్యాపారాలపై దృష్టిసారించే అవకాశం లభిస్తుందని చెప్పారు. ఈ గ్రూప్‌పై దాదాపు 20వేల కోట్ల రూపాయల రుణభారం ఉందని అంచనా.



## గెయిల్ తొలి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ షురూ!

**ముంబై, మార్చి 26:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని సహజ వాయువు కంపెనీ గెయిల్ ఇండియా లిమిటెడ్ తన మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. సంబంధిత వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం, ఇది ఏప్రిల్ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికే మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విజయపూర్ కాంప్లెక్స్‌లోని గ్రీన్-హైడ్రోజన్ ఉత్పత్తి యూనిట్ కోసం 10 మెగావాట్ల ప్రోటాన్ ఎక్ఛేంజ్ మెమ్బ్రేన్ ఎలక్ట్రోలైజర్‌ను కెనడా నుంచి దిగుమతి చేసుకున్నట్లు వారు తెలిపారు. ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్న తరుణంలో వాటిని కూడా పూర్తి చేసిన తర్వాత వచ్చే నెలలో ఉత్పత్తి ప్రారంభిస్తామని వారు అన్నారు. ఈ ప్లాంట్ నుంచి రోజుకు సుమారు 4.3 మిట్రిక్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని అంచనా. ఇది విలువలో 99.999 శాతం స్వచ్ఛత, పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తుంది. భారత్ 2030 నాటికి వార్షిక గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 5 మిలియన్ టన్నులకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.




## వేసవిలో దేశీయంగా వారానికి 24,257 విమాన సర్వీసులు

**ముంబై, మార్చి 26:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని విమానయాన సంస్థలు భారీ స్థాయిలో సర్వీసులు అందించడానికి సిద్ధమయ్యాయి. మార్చి 31 నుంచి అక్టోబరు 26 వరకు 2024 యేడాదికిగాను సమ్మర్ షెడ్యూల్‌ను ప్రకటించాయి. దేశీయంగా ఈ నెల 31 నుంచి వారానికి 24,275 చొప్పున విమాన సర్వీసులు నడపనున్నట్లు ప్రకటించాయి. గతంతో పోలిస్తే ఇది 6శాతం అధికమని ఏవియేషన్ రెగ్యులేటర్ డిజిసిఎ వెల్లడించింది. ఇండిగో, ఎయిరిండియా, విస్తారాలు అత్యధికంగా విమానసర్వీసులు నడవనుండగా, స్పైస్‌జెట్ మాత్రం తన సర్వీసుల సంఖ్యను తగ్గించుకుంటుంది. ఈ సమ్మర్ సీజన్‌లో దేశీయ విమానయాన సంస్థలు అమెరికాతోపాటు బ్రిటన్, ఉజ్బెకిస్తాన్, మాల్దీవ్స్, జార్జియా వంటి ఇతర దేశాలకు విమాన సర్వీసులు నడపనున్నట్లు తెలిపాయి. దేశంలోని 27 విమానాశ్రయాల నుంచి అంతర్జాతీయ రూట్‌లో విమాన సేవలు అందుబాటులో ఉంటాయి. వారానికి 1,922 అంతర్జాతీయ సర్వీసులు ప్రయాణికులకు సేవలందిస్తాయి. అందులో భాగంగా ఈ నెల 28 నుంచే ఆకాశ ఎయిర్ అంతర్జాతీయ రూట్‌లో విమాన సేవలు ప్రారంభించనుంది. ఇండిగో ఈ సీజన్‌లో 13,050 విమాన సర్వీసులను నడపబోతున్నట్లు తెలిపింది. ఎయిరిండియా 2,278, విస్తారా 2,324, ఆకాశ ఎయిర్ 903 సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. అంతర్జాతీయ రూట్‌లో ఎయిరిండియా 455 విమానాలు నడపనుండగా, ఇండిగో 731, విస్తారా 184కి పెంచుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, స్పైస్‌జెట్ మాత్రం తన సర్వీసులను 1,657కి కుదించింది. ఈ సీజన్ నుంచి కొత్తగా అజామ్‌గఢ్, అలిగఢ్, చిత్రకూట్, గోండియా, జలగాన్, మొరదాబాద్, పిథోర్‌గర్ విమానాశ్రయాలు అందుబాటులోకి రానున్నట్లు తెలిసింది.



## భారతీ హెగ్జాకామ్ రూ.4,275 కోట్ల సమీకరణ

**న్యూఢిల్లీ, మార్చి 26:** భారతీఎయిర్‌టెల్ అనుబంధ సంస్థ 'భారతీ హెగ్జాకామ్' ఐపిఒ ధరల శ్రేణిని రూ.542-570గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.4,275 కోట్లు సమీకరించనుంది. ఈ పబ్లిక్ ఆఫర్ ఏప్రిల్ 3న ప్రారంభమై 5న ముగియనున్న విషయం విదితమే. యాంకర్ ఇన్వెస్టర్లు ఏప్రిల్ 2న బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతీ హెగ్జాకామ్ ఐపిఒనే మొదటిది. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కింద జరగనుంది. దీంతో ఐపిఒ ద్వారా సమీకరించే నిధులేమీ కంపెనీకి చెందబోవు. ఒఎఫ్ఎస్‌లో భాగంగా 7.5 కోట్ల షేర్లను వాటాదారు 'టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా' (టిసిఐఎల్) విక్రయించనుంది. ఈ సంస్థలో 70 శాతం వాటా భారతీ ఎయిర్‌టెల్‌కు, 30శాతం టిసిఐఎల్‌కు ఉన్నాయి. ఐపిఒలో 75శాతం షేర్లను అర్హతగలసంస్థాగత కొనుగోలుదారులకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు, 10శాతం రిటైల్‌లో కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,820తో 26 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. 2023 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలోకంపెనీ ఆదాయం రూ.6,719.20 కోట్లుగా, పన్నేతర లాభం రూ.549 కోట్లుగా నమోదైంది. రాజస్థాన్, ఈశాన్యరాష్ట్రాల టెలికం సర్కిళ్లలో భారతీ హెగ్జాకామ్ మొబైల్, ఫిక్స్‌డ్ లైన్ టెలిఫోన్, బ్రాడ్ బ్యాండ్ సేవలు అందిస్తోంది. ఐపిఒ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, యాక్సిస్‌కేపిటల్, బిఒబి కేపిటల్ మార్కెట్స్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ వ్యవహరిస్తున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.